# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
## LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

★★★

గురువారం, 16 ఫిబ్రవరి, 2001

వాల్యూం -- I నంబరు -- 2

శకసంవత్సరము - 1922, మాఘం - 27

THURSDAY, THE 16TH FEBRUARY,2001
VOL-- I -- NO. 2
27 - Magh , 1922 - S.E.

#


శాసనసభ సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు - 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.


ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | ః | శ్రీ కె. చంద్రశేఖరరావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ పి. రాములు |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | | శ్రీ ఆర్. భాస్కరన్ |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీమతి ఇందిరాగాంధి |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

## ( నాల్గవ సమావేశము ః రెండవ రోజు )

గురువారము, 16 ఫిబ్రవరి, 2001

సభ ఉ. 8 గం.30 ని. లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము

   వాయిదా తీర్మానముల అనుమతి గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు వాగ్రూప సమాధానములు
3. ప్రకటనలు
   1. ప్యానెల్ ఛైర్మన్ నియామకం గురించి
   2. గవర్నరుగారి ప్రసంగపు ప్రతిని సభాసమక్షంలో ఉంచుట గురించి
4. జీరో అవర్
5. సంతాప ప్రతిపాదనలు

   కొంతమంది మాజీ సభ్యుల మృతిపట్ల

6. సభాసమక్షంలో ఉంచిన పత్రములు

7. సభాసమక్షంలో పెట్టిన పత్రములు
8. అంచనాల కమిటీ నివేదిక సమర్పణ
9. ప్రభుత్వ దృష్టికి తెచ్చిన అత్యవసర ప్రజాప్రాముఖ్యం గల విషయములు
    1. రాష్ట్రంలోని ఆక్వా కల్చర్ రైతుల ప్రయోజనాల పరిరక్షణకు ప్రభుత్వం చేపట్టిన చర్యల గురించి
    2. మెదక్‌జిల్లాలో విద్యా వాలంటీర్ల నియామకం గురించి
10. అనధికార తీర్మానం

    తెలుగుగంగ ప్రాజెక్టులో భాగమైన సోమశిల ప్రాజెక్టు క్రింది అన్ని పథకాలను, కాలువలను తక్షణం పూర్తి చేయుట గురించి.
11. గవర్నర్‌గారి ప్రసంగం పట్ల ధన్యవాదాలు తెలిపే ప్రతిపాదన
12. ప్రకటనలు
    3. గవర్నర్‌గారి ప్రసంగం పట్ల ధన్యవాదాలు తెలిపే ప్రతిపాదనకు సవరణలు ప్రతిపాదించుట గురించి
13. గవర్నర్‌గారి ప్రసంగానిరి ధన్యవాదాలు తెలిపే ప్రతిపాదనపై చర్చ
14. సభాపతి రూలింగ్

    ఉప ఎన్నికల విషయమై వాయిదా తీర్మానము అనుమతి గురించి

## సభాకార్యక్రమము

## వాయిదా తీర్మానముల అనుమతి గురించి

(కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు తమ స్థానాలలో నిలబడి అడ్జర్న్‌మెంట్ మోషన్ పైన మాట్లాడ ప్రయత్నించసాగారు)

శ్రీ డి. నాగేందర్(ఆసిఫ్‌నగర్):- బడుగు, బలహీన వర్గాల వారిని ఎన్నికలలో పాల్గొననీయకుండా చేస్తున్నారు.

డా. పి. శంకరరావు(షాద్‌నగర్):- స్వాతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలైనా కూడా బడుగు, బలహీన వర్గాల పరిస్థితి చాలా అధ్వాన్నంగా వున్నది.

శ్రీ డి. నాగేందర్:- ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో జరుగుతాయో లేదో అనేది మాకు అనుమానంగా వున్నది. తమరు మా రెస్క్యూకు రావాలి మేడమ్.

డా. పి. శంకరరావు:- దళితులకు వోటు వేసే హక్కు కల్పించినప్పుడే దివంగతనేత వీరారెడ్డిగారి ఆత్మకు శాంతి చేకూరుతుంది. ఎన్నికల ప్రజాస్వామ్య పద్ధతిలో జరగాలని మేము ఎన్నికల కమీషన్‌కు కూడా వ్రాయడం జరిగింది.

(సభలో నవ్వులు)

శ్రీ డి. నాగేందర్:- ఉప ఎన్నికలు జరిగే బద్వేల్‌లో ఇప్పుడు ఎన్నికలను దృష్టిలో వుంచుకుని ట్రాన్స్‌ఫార్మర్స్ మారుస్తున్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు మద్యాన్ని , డబ్బును విచ్చల విడిగా ఖర్చు పెడుతున్న విషయం పేపర్ల ద్వారా మనం చూస్తున్నాము. ఇలాంటి పరిస్థితులలో డెమాక్రసీ ఎక్కడ వున్నది? ఇంతకంటే నిదర్శనం ఏమి కావాలి? స్వాతంత్రం వచ్చి 50 సంవత్సరాలు గడచినా దళితులకు వోటు హక్కు లేకుండా చేస్తున్నారు. ఇదెక్కడి న్యాయం? ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరగాలనేదే మా ఆకాంక్ష.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:(మలక్‌పేట)- కాంగ్రెస్ శాసన సభ్యులు ఇప్పుడు ఏ ఇష్యూ మీద మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదు.

డా. పి. శంకరరావు:- 10 వేల మంది దళితులు వున్నారు. వాళ్లకు ప్రొటెక్షన్ లేకుండా వున్నది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:- పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. ఇప్పుడు వాళ్లు సభలో లేచి నిలబడి అడుగుతున్నది ఏమిటి? ఎందుకు, దేని గురించి అడుగుతున్నారో మాకు అర్థం కావడం లేదు. దివంగత నేత వీరారెడ్డిగారికి నిన్న నివాళులు అర్పించాము. ఇప్పుడేమో ఈ రకంగా మాట్లాడుతున్నాము. వాళ్లు ఏ ఇష్యూ మీద రెయిజ్ చేస్తున్నారో చెప్పమనండి. వాళ్లు ఎందుకు నిలబడ్డారనేది మాకు తెలియకపోతే ఎలా?

మేడమ్ స్పీకర్:- దయచేసి అందరు కూర్చోండి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి(మడకసిర):- మేడమ్, 38 గ్రామాలలోని దళితులను వోటు వేయనియ్యకుండా తరిమి వేస్తున్నారు.

మేడమ్ స్పీకర్:- నేను ఎలౌ చేయడం లేదు. దయచేసి కూర్చోండి.

1. 1. Adjournment Motion given notice of by Sri D.Srinivas and others regarding attrocities on congress workers in Badvel and Giddalur Assembly Bye-Elections and misuse of official machinery has been disallowed. Come in another form.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:- వాళ్లు ఏ అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చినది ముందు చెప్పకుండా లేచి నిలబడి మాట్లాడుతూ వుంటే మాకు ఏమి అర్థం అవుతుంది.

మేడమ్ స్పీకర్:- దయచేసి కూర్చోండి.

2. Adjournment Motion given notice of by Sri Nomula Narsimaiah and Sri Sunnam Rajaiah regarding statement of facts made by TRANSCO officials on the use of electricity by agriculture sector at the rate of 4,751 Million Units per year instead of 10,000 Million Units as stated by Government and thereby misleading the House and the public besides supply of five hours of electricity only instead of nine hours per day for farmers has been disallowed.

శ్రీ నోముల నరసింహయ్య(నక్రెకల్):- రైతులకు 9 గంటలకు బదులు 5 గంటలే కరెంట్ ఇస్తున్నారు.

(అంతరాయం)

SRI K.R.SURESH REDDY (Balakonda) : The issue is of utmost importance. Please allow us.

మేడమ్ స్పీకర్:- వినండి. సురేష్‌రెడ్డిగారు దయచేసి వినండి. వేరే ఫారమ్‌లో వస్తే ఎలా చేస్తాను.

శ్రీ డి. నాగేందర్:- ఆ లోపల ఎన్నికలు అయిపోతాయి.

డా. పి . శంకరరావు:- డెమాక్రసీ ఎక్కడ వున్నది?

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి:- హౌస్‌ను మిస్‌లీడ్ చేస్తున్నారు.

మేడమ్ స్పీకర్:- వేరే ఫారమ్‌లో వస్తే నేను ఎలా చేస్తాను.

SRI D.SRINIVAS (Nizamabad): Let me present our point of view. The matter is of utmost public importance.

మేడమ్ స్పీకర్:- దయచేసి కూర్చోండి. మనం ఈ హౌస్‌లో ఒక సిస్టం అడాప్ట్ చేసుకున్నాము. ఎవరి టర్న్ వచ్చినప్పుడు వారికి అవకాశం ఇస్తాను. అప్పుడు మాట్లాడండి.

శ్రీ డి. శ్రీనివాస్:- సిస్టం అడాప్ట్ చేసుకున్న దానిని మేము గౌరవిస్తాము. But the matter is of utmost public importance. If you give us an assurance that the matter will taken up tomorrow, we will sit.

మేడమ్ స్పీకర్:- ఎన్నికల కమీషన్‌కు కంప్లయింట్ ఇవ్వండి.

శ్రీ డి. శ్రీనివాస్:- మాకు వోటు వేసే అధికారం ఇంతవరకు లేకపోయింది, కనీసం ఈసారైనా వోటు వేసే అర్హత కలిగించండని వారు కోరుతున్నారు.

మేడమ్ స్పీకర్:- శ్రీనివాస్‌గారు దయచేసి కూర్చోండి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:- రేపు ఖచ్చితంగా ఎలా చేస్తామని అంటే మేము కూర్చుంటాము.

శ్రీ డి. శ్రీనివాస్:- కూర్చోవడం కాదు మేడమ్. Weaker Sections are not being allowed to cast their vote.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్):-( వార్తా పత్రికను చూపిస్తూ ) మాకు వోటు హక్కు లేదని చెబుతున్నారు. ఆ హక్కును ఇప్పుడు కల్పించండి.

మేడమ్ స్పీకర్:- దయచేసి కూర్చోండి.

శ్రీ డి. శ్రీనివాస్:- నన్ను పూర్తి చేయనియ్యండి మేడమ్. I am requesting you on behalf of my party. Madam Speaker, the issue is of utmost public importance and urgency. Weaker sections are not being allowed. We leave it to your discretion. Kindly allow it for discussion tomorrow.
ఉ.8.40

ఎందుకంటే ఎలక్షన్ అయిపోయిన తరువాత లాభం లేదు . మీరు రేపు అలౌ చేస్తానని చెప్పండి కూర్చోంటాం.

మేడమ్ స్పీకర్ : మీరు కూర్చోండి చెపుతాను.ఈ సభలో ఒక ఆనవాయితీని మనం పెట్టుకున్నాం. ఒక్కొక్క రోజు ఒక్కొక్క పార్టీకి 304 క్రింద గాని, రూల్ 74 క్రింద గాని అవకాశం ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. ఆ విధంగా మీరు ఇంకొక ఫార్మ్‌లో వచ్చినట్లయితే ఐ విల్ అలౌ . ఏ రోజు మీకు అవకాశం వస్తే, ఆ రోజు అలౌ చేస్తాను. క్వశన్ నంబర్ 1578 is postponed at the request of the Member.

డా.పి.శంకర్‌రావు : ఇది చాల ఇంపార్టెంట్ ఇష్యూ అధ్య క్షా.

SRI D.SRINIVAS: This pertains to bye elections. ఇది ప్రజల హక్కులకు సంబంధించినటువంటిది రేపు అలౌ చేయండి.

( కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌ.శాసనసభ్యులు నిలబడి ఉన్నారు)

మేడమ్ స్పీకర్ : దయచేసి కూర్చోండి

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : రేపు హౌసెనవర్ డిస్కషన్‌కు అలౌ చేయండి.

MADAM SPEAKER: Please come in another form. I will look into it.

SRI K.R.SURESH REDDY: We go by your word. But you give assurance.

MADAM SPEAKER: Please resume your seats. Let us take up question hour.

శ్రీ డి.శ్రీనివాస్ : అధ్యక్షా, మేము ఇంత సహకరించడానికి ప్రయత్నం చేస్తున్నా, మా మీద దయ లేకపోతే ఎట్లా అధ్యక్షా?

డా.పి.శంకర్‌రావు : దళితుల హక్కుల్ని పరిరక్షించండి. రేపు ఇస్తానని చెప్పండి.

MADAM SPEAKER: Come in another form. I will look into it. క్వశన్ నంబర్ 1361 Minister for Medical & Health.

శ్రీ డి.శ్రీనివాస్ : అధ్యక్షా, ఇది చాల ఇంపార్టెంట్ ఇష్యూ.

డా. జి.చిన్నారెడ్డి (వనపర్తి): ప్రజాస్వామ్యం ఖూనీ అవుతున్నది.

శ్రీ డి.శ్రీనివాస్ : అసెంబ్లీ సెషన్‌లో లేకపోతే వేరే మాట.  కాని అసెంబ్లీ సెషన్ జరుగుతుండగా ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తున్నా  ప్రభుత్వం స్పందించడం లేదు.

డా.పి.శంకర్‌రావు : 37 గ్రామాల ప్రజలు నడిరోడ్డు మీదకు వచ్చి మా ఓటు మేము వేసుకొంటామని ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చారు.

డా. జి.చిన్నారెడ్డి : రేపు అలౌ చేస్తానని అస్యూరెన్స్ ఇవ్వండి.  మీరు అలౌ చేయవలసిందే. ప్రజాస్వామ్యం ఖూనీఅవుతున్నది.  మీరు కాపాడాలి.  సోమశిల ప్రాజెక్టు క్రింద ముంపుకు గురి అయిన భూములకు ఇప్పుడు నష్టపరిహారం ఇస్తున్నారు.

మేడమ్ స్పీకర్ : క్వశ్చ న్ నంబర్ 1361 .....

డా. జి.చిన్నారెడ్డి : మీరు మా రెస్క్యూ కి రావాలి.

డా.ఎస్.అరుణ : ఏ ప్రశ్నకు సమాధానం అవునండి.  బి ప్రశ్నకు సమాధానం

( కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం)

శ్రీ డి. శ్రీనివాస్ : మీరు గతంలో అనేకసార్లు అడ్జర్న్‌మెంట్ మోషన్ మూవ్ చేసినపుడు నెక్స్ట్ డే అలౌ  చేశారు. కాబట్టి మీరు అస్యూరెన్స్ ఇవ్వండి. We will cooperate.

MADAM SPEAKER: Please come in another form.  I will definitely allow.

శ్రీ డి.శ్రీనివాస్ : రేపు అలౌ చేస్తానని చెప్పండి కూర్చొంటాం .

మేడమ్ స్పీకర్ :  అది కాదండీ.  You please come in another form.  I will look into it. మనం ఒక సిస్టమ్‌ను అడాప్ట్ చేసుకున్నాం .

డా.పి.శంకర్‌రావు : అది నార్మల్ కండిషన్స్‌లో.

SRI K.R.SURESH REDDY: I am on a point of order.  Can I state the rule position?

MADAM SPEAKER: What is your point of order?

SRI K.R.SURESH REDDY:  I am referring to Rule 320 which deals with the residuary powers of the Hon'ble Speaker. It says, "If any difficulty arises in giving effect to the provisions of these rule, the Speaker may, by order make such provision not inconsistent with the spirit of the rules as appear to him/her necessary."  Madam Speaker, under this provision, you can definitely make a small amendment and give us an opportunity to move forward our demands tomorrow. We have come under the Rules.  As the matter is of utmost public importance, we have brought it to your notice.  You can give us a ruling and we will definitely cooperate with the Chair.

MADAM SPEAKER: You please come in another form. I will definitely allow. Now let us go to question hour.

శ్రీ డి.శ్రీనివాస్ : ఇది న్యాయం కాదు అధ్యక్షా .

డా.పి.శంకర్‌రావు : అప్పటివరకు ఎలక్షన్స్ అయిపోతాయి, రిజల్ట్సు వచ్చేస్తాయి.

మేడమ్ స్పీకర్ : ఎలక్షన్ కమీషన్‌కు కంప్లయింట్ ఇవ్వండి.

శ్రీ డి.శ్రీనివాస్ : అసెంబ్లీ సెషన్స్‌లో ఉంది కదా మేడమ్.

శ్రీ వై.రామకృష్ణుడు : అధ్యక్షా, రూల్ 63 క్రింద నోటీసు........

SRI K.R.SURESH REDDY: Madam Speaker, you have not responded to my question.

SRI Y.RAMAKRISHNUDU: I am also referring to the Rule in the Constitution. ఎలక్షన్స్‌కు సంబంధించినంతవరకు రూల్ 63 క్రింద నోటీసు ఇవ్వడం జరిగింది. తమరు దానిని డిస్‌అలౌ చేశారు డిస్‌అలౌ చేసిన తరువాత దానిని క్వశ్చన్ చేయడానికి ఎవరికీ అధికారం లేదు. డిస్‌అలౌ చేస్తూ తమరు చెప్పారు, వేరే రూల్ క్రింద వచ్చినట్లయితే దానిని ఎగ్జామిన్ చేస్తామని చెప్పారు. కాబట్టి సభ్యులు తమరి యొక్క ఆలోచన ను గౌరవించి, ఈ శాసనసభను నడిపించుకొంటే బాగుంటుంది. ఇప్పటికే 15 నిమిషాలయిపోయింది. రెసిడ్యురీ పవర్స్ గురించి చెప్పారు. For that I have no objection. ఎలక్షన్స్‌కు సంబంధించినంతవరకు Article 324 of the Constitution is very clear. ఎలక్షన్స్ సంబంధించినంతవరకు ఎలక్షన్ కమీషన్‌కే ఫుల్ పవర్స్ ఉంటాయి. వారికి భేదాభిప్రాయాలున్నా, మాకు భేదాభిప్రాయాలున్నా ఎలక్షన్ కమీషన్‌కే చెప్పుకోవాలి. I will read out Article 324 of the Constitution. Article 324 says, "Superintendence, direction and control of election to be vested in the Election Commission." అంచేత, ఎలక్షన్ నోటిఫికేషన్ జారీ చేసిన దగ్గర నుండి రిజల్ట్సు డిక్లేర్ చేసే వరకు ఇష్యూ అంతా ఎలక్షన్ కమీషన్ పరిధిలో ఉంటుంది. అంచేత దాని పరిధిలో ఉన్న విషయంతో ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం ఉండదు. That will be under the control of the Election Commission.అంచేత మీరు రూల్ 66 చూసినట్లయితే, no Motion which seeks to raise discussion on a matter pending before any statutory tribunal or statutory authority performing any judicial or quasi-judicial functions or any Commission or Court of Enquiry or a competent authority appointed to enquire into or investigate any matter shall ordinarily be permitted to be moved:

Provided that the Speaker may in his discretion allow such matter being raised.దాని ప్రకారం, ఈ మ్యాటర్ ఎలక్షన్ కమీషన్‌కు సంబంధించినది. Neither the Government nor this House is responsible or concerned with that issue.అది ఒకటి. అంతేకాకుండా in Kaul and Shakdhar, it is very clear.ఇటువంటి మ్యాటర్స్ చాల సెన్సిటివ్ మ్యాటర్స్ . It is between two political parties. This election is noway concerned with the Government. This election is noway concerned with the House.
ఉ.8.50

If any other matter is there or some other thing relating to law and order is there let them bring it before the House. If it is not connected with elections that can be raised on the floor of the House. But, whatever incident that is connected with election process is there it has to be dealt with by the Election Commission and not by the House or by the Government. అందుచేత ఎలక్షన్సుకి సంబంధించిన వైలేషన్సుగాని,

అటువంటివి ఇంకా ఏవైనా గాని ఈ హౌసులో తీసుకువచ్చి గొడవ చేయకూడదు. లా అండ్ ఆర్డర్‌కు సంబంధించినవి ఏవైనా వుంటే That can be raised here.

SRI K.R. SURESH REDDY: We appreciate the Hon'ble Finance Minister for enlightening the House about the rules. మమ్మల్ని ఎన్‌లైటెన్ చేశారు గానీ, వారు కూడా పాటిస్తే బాగుంటుంది. Now, the adjournment motion relates to an issue which is something happening in Giddalur and Badvel areas. We are aware of the functioning o□If the Election Commission. We know to what extent the Election Commission is connected and the constitutional obligations. Our reason in giving the adjournment motion is not only to confine to those areas but also the surrounding areas which are not in Badvel or Giddalur. There is a lot of Government interference and attrocities on the Congress workers. Attrocities on the weaker sections are taking place. A lot of people are not allowed to go to those areas. They are migrating from those areas. The voters of those areas are not allowed to go there from Hyderabad. That is why, we moved the adjournment motion under Rule 321.

మేడమ్ స్పీకర్ ః– మీరు అడ్జర్న్‌మెంట్ మోషనిచ్చారు గిద్దలూరు గురిం చి.

.

SRI K.R. SURESH REDDY: We moved the adjournment motion and as I said they are the voters connected with Gidddalur and Badvel areas and they are not allowed to to there. That is why, we have given the adjournment motion under Rule 321. Madam, you have ample powers to decide on the adjournment motion and other matters which are not written in the rules. You can invoke the residuary powers. We request you to allow it to be discussed tomorrow. You have quoted rules. There are certain rules which you can amend. I request you to change the rules. There are precedents. You have powers. We await your ruling. మేడమ్ స్పీకర్ ః– అందుకనే వేరే ఫాంలో రమ్మని చెప్పాను. I will examine it. Please reusme your seats. Please resume your seats. Please come in another form. I will allow it.

మేడమ్ స్పీకర్ ః– అందుకనే వేరే ఫాంలో రమ్మని చెప్పాను. I will examine it. Please reusme your seats. Please resume your seats. Please come in another form. I will allow it.

మేడమ్ స్పీకర్ ః– అందుకనే వేరే ఫాంలో రమ్మని చెప్పాను. I will examine it. Please reusme your seats. Please resume your seats. Please come in another form. I will allow it.

SRI D. SRINIVAS: Madam, you tell that you allow it tomorrow.

MADAM SPEAKER: No.

(Interruptions)

మేడమ్ స్పీకర్ ః– సురేష్‌రెడ్డి గారూ, ఆల్‌రెడీ చెప్పడం జరిగింది. ఇంకొక ఫాంలో వస్తేI will allow it. Now, let us go to the Question-Hour.

డా. ఎస్. అరుణ ః– అధ్యక్షా .. మొదటి ప్రశ్నకు సమాధానం ...

( కాంగ్రెసు పక్ష సభ్యుల నుంచి అంతరాయం)

మేడమ్ స్పీకర్ ః– ( ప్రతిపక్ష సభ్యుల నుద్దేశించి) మీరు కూర్చోండి. ప్లీజ్.

డా. పి. శంకరరావుః– హౌసుని ఆర్డలో పెట్టండి అధ్యక్షా.

మేడమ్ స్పీకర్ ః– మీరు కూర్చుంటే ఆర్డర్‌లో ఉంటుంది. Please come in another form and I will allow it.

SRI D. SRINIVAS: I want a simple assurance from you, Madam. రేపు అవకాశం ఇస్తారా?

మేడమ్ స్పీకర్ ః– మీరు కూర్చోండి.

శ్రీ డి. శ్రీనివాస్ ః– మేము ఇంత కోఆపరేట్ చేస్తూ వున్నాం. రేపిస్తామని చెప్పండి.

మేడమ్ స్పీకర్ ః– దయచేసి కూర్చోండి.

SRI D. SRINIVAS: It is absolutely important madam.

మేడమ్ స్పీకర్ ః– దయచేసి కూర్చోండి. ఆల్‌రెడీ 25 మినిట్స్ అయిపోయింది. ఇంకా క్వశ్చనవరులోకి వెళ్లలేదు. మనం ఒక సిస్టమ్‌ను ఎడాప్ట్ చేసుకున్నాం. మీకు అవకాశం వచ్చినపుడు మీకు ఇవ్వడం జరుగుతుంది. మీరు కూర్చోండి దయచేసి. శ్రీనివాస్‌గారూ మీరు నిన్న యిచ్చి వుంటే మీకు ఈవేళ అవకాశం వచ్చివుండేది కదా?

SRI K.R. SURESH REDDY: You have certain powers under some provisions. There are certain rules.

MADAM SPEKER: That is what I told. I told you to come in another form.

శ్రీ డి. శ్రీనివాస్ ః– మీరు ప్రతిపక్షంలో ఉన్నపుడు విజయభాస్కరరెడ్డి గారు ఎలక్షనుకి కంటెస్టు చేస్తూవుంటే, ఆనాడు డిస్కషన్‌కి స్పీకరు అనుమతించారు. తెలుగుదేశం వారు పోడియం వద్దకు వెళ్లారు. మేము ఇప్పుడు పోడియంలోకి రాలేదు. రేపు అవకాశం ఇస్తామని చెప్పండి, కూర్చుంటాము.

మేడమ్ స్పీకర్ ః– దయచేసి కూర్చోండి.

శ్రీ డి. శ్రీనివాస్ ః– మీరు రికార్డ్స్ చూడండి.

MADAM SPEAKER: You please resume your seats. I will examine the records.

డా. పి. శంకరరావు ః– ఎలక్షను అయినాక ఎలవ్ చేస్తారా?

శ్రీ డి. శ్రీనివాస్ ః– ఇంత మర్యాదపూర్వకంగా అడుగుతూ వుంటే కూడా అవకాశం ఇవ్వకపోతే ఎలాగ? రేపు ఇవ్వండి.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ ః– ప్రజాస్వామ్యం ఖూనీ అయిపోతోంది.

మేడమ్ స్పీకర్ :- ఎజెండాలోకి వెడదాము. 25 నిముషాలైపోయింది. శ్రీనివాస్‌గారూ మీరు సీనియర్ శాసనసభ్యులు. కూర్చోండి.

(Interruptions)

నేను చెప్పాను కదా, ఇంకొక ఫాంలో రండి. ఎప్పుడు అవకాశం వస్తే అప్పుడు ఇవ్వడం జరుగుతుంది. మీరు కూర్చోండి. You come in another form. I will examine and allow it.

శ్రీ డి. శ్రీనివాస్ :- ప్రజల దృష్టికి, మీ దృష్టికి తేవడానికి ప్రయత్నం చేస్తున్నాము.

డా. పి. శంకరరావు :- మీరు ఎలవ్ చేయాలి.

శ్రీ డి. శ్రీనివాస్ :- రేపు ఇస్తామని చెప్పండి కూర్చుంటాము. మేము గట్టిగా అరవడం మాకూ, మీకూ కూడా ఇబ్బంది.

మేడమ్ స్పీకర్ :- కూర్చోండి. ప్లీజ్.

శ్రీ డి. శ్రీనివాస్ :- ఇది ముఖ్యమైన విషయం.

MADAM SPEAKER: Please resume your seats.

శ్రీ డి. శ్రీనివాస్ :- రేపు డిస్కషన్‌కి టైమిస్తామని చెప్పండి. కూర్చుంటాము.

మేడమ్ స్పీకర్ :- కూర్చోండి. రెగ్యులర్ అజెండాలోకి వెళ్లే ఉద్దేశం మీకు లేనట్లుంది. దయచేసి కూర్చోండి. నేను చెప్పాల్సింది చెప్పాను.

SRI K.R. SURESH REDDY: You have residuary powers and you can invoke them.

మేడమ్ స్పీకర్ :- అందుకే చెప్పడం జరిగింది. అవకాశం వచ్చినపుడు మీకు ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ :- ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోంది.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- 35 గ్రామాలలో దళితులను వెళ్లగొట్టారు.

డా. పి. శంకరరావు :- ఓటు హక్కు ఇప్పించమని అడుగుతున్నారు. ఇంతకన్న అన్యాయం ఉంటుందా? 20 ఏళ్లనుండి ఓటు వెయ్యలేదని వాళ్లంటున్నారు.

మేడమ్ స్పీకర్ :- ఎలక్షన్ కమిషన్‌కు అప్లయి చేయండి.

ఉ. 9.00

డా . పి . శంకరరావు ః ఇంత దౌర్జన్యం జరుగుతుంటే మీరు తప్పకుండా మా రెస్క్యూకు రావాలి మేడం . అసెంబ్లీ జరుగుతోందని మీదృష్టికి తెస్తున్నాము . న్యాయం చేయండి అధ్యక్షా .

మేడమ్ స్పీకర్ ః ఎజెండాలోకి వెళ్లే ఉద్దేశ్యం మీకు లేదు .

డా . పి . శంకర రావు ః మనం దళితులకు న్యాయం చేయలేకపోతే, అసెంబ్లీ ఎందుకు ఉన్నట్లు ?

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి ః 38 గ్రామాల దళితులకు వోటుహక్కు లేదని తెలిసి కూడా మీరు అవకాశం ఇవ్వకపోతే ఇది చాలా అన్యాయం అధ్యక్షా .

డా . పి . శంకర రావు ః గత 20 సంవత్సరాల నుండి తమకు వోటుహక్కు లేదని దళితులు వచ్చి అడుగుతుంటే మనం న్యాయం చేయకపోతే ఎట్లా ?

డా . ఎం . తిప్పేస్వామి (పలమనేర్)ః 39 గ్రామాల దళితులకు 20 సంవత్సరాల నుండి వోటుహక్కు లేదు . ఇది ఎంత అన్యాయం అధ్యక్షా .

డా . పి . శంకర రావు ః అసెంబ్లీ జరుగుతోందని మీదృష్టికి తెస్తున్నాము . మొదటిసారిగా 20 సంవత్సరాల తరువాత వోటుహక్కు ఇవ్వండని 39 గ్రామాల వారంతా మొర పెట్టుకుంటుంటే మీరు ఇక్కడ అవకాశం ఇవ్వననే పరిస్థితి వుంటే ఎట్లా ?

మేడమ్ స్పీకర్ ః మీకు ఎజెండాకు వెళ్లే ఉద్దేశ్యం లేదు . కూర్చోండి . దయచేసి కూర్చోండి . మిమ్ములను ఇంకొక ఫాంలో రమ్మని చెప్పడం జరిగింది . అప్పుడు మీకు అవకాశం కలుగుతుంది .

శ్రీ డి . శ్రీనివాస్ ః అప్పటికి ఎలక్షన్ ఐపోతుంది మేడమ్ . ఈ విధమయిన పరిస్థితి ఉన్నప్పుడు ఇష్యూను చర్చకు తీసుకున్న సందర్భాలు ఇంతకుముందు చాలా వున్నాయి . మీరు రేపు అవకాశం కలుగజేస్తామని అంటే తప్పకుండా కూర్చుంటాము . ఒకవైపు అసెంబ్లీ జరుగుతుండగా ప్రభుత్వపక్షం వారు ఇలా చేస్తే ఎలా ?

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి ః మేడమ్ ఈ పత్రిక చూడండి , ఇసి కి దొరికిన యనమల అని వచ్చింది చూడండి .

(వార్తాపత్రికను శాసనసభాపతిగారికి చూపించడం జరిగింది )

మేడమ్ స్పీకర్ ః మీకు అవకాశం ఇచ్చాను . మీరు చెప్పింది చెప్పారు . నేను చెప్పింది వినాలి కదా .

శ్రీ డి ఎస్ రెడ్యానాయక్ ః దయచేసి ఈ పత్రిక చూడండి . 38 గ్రామాల వారు తమకు వోటుహక్కు కావాలని ధర్నా చేస్తున్నారు . దయచేసి చూడండి . ప్రజాస్వామ్యాన్ని కాపాడండి . బలహీనవర్గాల వారికి మీద్వారా వోటుహక్కు కలిగినట్లవుతుంది . వారు వోటు హక్కు కావాలని రిక్వెస్ట్ చేస్తున్నారు .

డా . పి . శంకర రావు ః 20 ఏండ్ల తరువాత వోటుహక్కు అడుగుతున్నారు .

శ్రీ డి ఎస్ రెడ్యానాయక్ ః 38 గ్రామాల వారు తరలివెళ్లి ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్ గారి దగ్గర ధర్నాచేసి వోటుహక్కు కావాలని అడగడం జరిగింది . అక్కడ ప్రజాస్వామ్యం ఖూనీ చేస్తున్నారు . ఎంత దారుణం జరుగుతుందో దయచేసి చూడండి . కనీసం వారు స్వేచ్ఛగా వోటు చేసుకునే హక్కు కల్పించండి . 20 ఏండ్ల నుండి వారికి వోటు వేసుకునే హక్కు లేదు . వోటు వేసే పరిస్థితి ఎలక్షన్ కమీషన్ కల్పించాలని వారు కోరుతున్నారు . ఈనాడు పేపర్లో నిన్న వచ్చింది చూడండి మేడమ్ . గౌరవనీయులైన మంత్రివర్యులే ఎలక్షన్ రూల్స్ పాటించడంలేదంటే ఇంకెవరు పాటిస్తారు అధ్యక్షా, దయచేసి మీరయినా ప్రజాస్వామ్యాన్ని కాపాడండి .

డా . పి . శంకర రావు ః దయచేసి మీరు మా రెస్క్యూకు రావాలి అధ్యక్షా .

మేడమ్ స్పీకర్ ః దయచేసి కూర్చోండి .

శ్రీ డి ఎస్ రెడ్యానాయక్ ః దయచేసి ఈ పేపర్ మీకు ఇస్తున్నాము, చూడండి .

( సర్వశ్రీ డి ఎస్ రెడ్యానాయక్, డా . పి . శంకర రావు, డా ఎం తిప్పెస్వామి, డా . జి . కుతూహలమ్మ, ఎం . శిఖామణి పోడియం వద్దకు వెళ్లి వార్తాపత్రిక చూపించుతూ తమకు మాట్లడేందుకు అవకాశం ఇవ్వాలిందిగా కోరసాగారు )

శ్రీ డి ఎస్ రెడ్యానాయక్ ః మేము కూడా గిరిజనులం అడుగుతున్నాం . కనీసం వారు వోటు చేసుకునే హక్కు ఇవ్వండి .

( వార్తాపత్రికను అధికార పక్షం వైపు చూపించుతూ )

గౌరవ మంత్రివర్యులు మీరు కూడా చూడండి, చీఫ్ విప్‌గారూ, దయచేసి మీరు కూడా చూడండి, వీరు ఎంత అన్యాయం చేస్తున్నారో చూడండి . మేడమ్, తమరు దయచేసి ఈ విషయం కనీసం రేపయినా చర్చించేందుకు అనుమతించండి . మీద్వారా ప్రజాస్వామ్యం కాపాడబడాలి .

మేడమ్ స్పీకర్ ః దయచేసి మీరు మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి .

శ్రీ డి . ఎస్ రెడ్యానాయక్ ః దయచేసి బద్వేలు, గిద్దలూరు నియోజకవర్గాలలో దళితులు వోటు వేసుకునే ప్రాథమిక హక్కు కల్పించండి . దయతో మీరు అంగీకరించాలి .

మేడమ్ స్పీకర్ ః మీరు కోపరేట్ చేయాలండీ, ఎన్నిసార్లు చెబుతారు ?

శ్రీ డి ఎస్ రెడ్యానాయక్ ః ఏమిటండి ఈ అన్యాయం . ఇంత అధికార దుర్వినియోగం జరుగుతుంటే, అవకాశం ఇవ్వండి మేడమ్ .

ఉ.9.10

(అంతరాయం)

**మేడమ్ స్పీకర్ :** దయచేసి మీరు కూర్చోండి

**శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ :** ప్రజాస్వామ్యం ఖూనీ చేయబడుతోంది, భారత దేశ చరిత్రలోనే ఎక్కడా ఇటువంటి సంఘటన లేదు. ప్రజాస్వామ్యాన్ని మీరు కాపాడండి.

**శ్రీ ఎస్.ఇంద్రసేనా రెడ్డి :** మేడమ్ స్పీకర్, పాయింట్ ఆఫ్ ఆర్డర్......

MADAM SPEAKER: What is your point of order?

(స్పీకర్ పోడియం వద్ద **'**బద్వేలులో దళితులకు ఓటు హక్కు కల్పించాలి', 'రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించాలి', 'రాష్ట్రాన్ని మరో బీహార్ కాకుండా రక్షించండి' అని కాంగ్రెస్ సభ్యులు నినాదాలు)

(తిరిగి అంతరాయం)

మేడమ్ స్పీకర్ : ఈ విషయంపై మీరు ఎలక్షన్ కమిషన్‌ను అడగండి.

**డా. పి.శంకర రావు :** రాష్ట్రంలో పరిస్థితులను ఇలాగే ఒదిలేస్తే, మన రాష్ట్రం బీహార్ కావడానికి ఎంతో కాలం పట్టదు.

**శ్రీ ఎస్.ఇంద్రసేనా రెడ్డి :** ఈ రోజు బిజినెస్ ఫస్ట్ డే. ఇప్పటికే 45 నిమిషాలు అయిపోయింది. క్వశ్చన్ అవర్‌కు మనం ప్రయారిటీ ఇవ్వాలని ప్రతిసారీ అనుకుంటూనే వున్నాము. అందుకని టైమ్ వేస్ట్ కాకుండా మీరు ఒక డెసిషన్ తీసుకోండి.........

MADAM SPEAKER: I have already taken a decision.

**శ్రీ ఎస్.ఇంద్రసేనారెడ్డి :** మీరు సభ్యులను కన్విన్స్ చేసి కూర్చోబెట్టండి, లేకపోతే హౌజ్‌ను ఎడ్జర్న్ చేసి, మీ ఛాంబర్‌లో డిస్కస్ చేసి ఒక డెసిషన్ తీసుకుని, ఇక్కడ ఈ ఇష్యూ రాకుండా చూడండి.

మేడమ్ స్పీకర్ : సభ్యులందరూ కోపరేట్ చేస్తే, స్పీకర్‌కు ఎటువంటి ఇబ్బందీ వుండదు. ప్రాబ్లమ్ అంతా అదే. మీరు ఏది చెబితే అదే వినాలి అంటేనే సమస్య వస్తోంది. నేను అందుకే చెప్పాను. మీరు ఇంకొక ఫార్మ్‌లో రండి, మనకు ఒక ప్రిసిడెంట్ వుంది, మీకు అవకాశం ఏ రోజున వస్తుందో ఆ రోజున నేను అడ్మిట్ చేస్తాను, ఆ రకంగా డిస్కస్ చేయవచ్చునని చెప్పాను.

**శ్రీ ఎస్.ఇంద్రసేనా రెడ్డి :** ఆ విషయంలో, you have to be firm in taking a decision. ఒకవేళ అది కాకపోతే మీరు ఆల్టర్‌నేటివ్ డెసిషన్ తీసుకోవాలి. ఎడ్జర్న్ చేయడమా, లేకపోతే కూర్చోబెట్టడమా అనేది ఆలోచించాలి. 45 నిమిషాల సమయం వృధా అయింది.

మేడమ్ స్పీకర్ : మీరంతా సహకరించాలి.

**శ్రీ వై.రామకృష్ణుడు :** 50 నిమిషాల సేపు శాసన సభా సమయం వృధా అయిపోయింది. సభ్యులందరూ గుర్తుంచుకోవాలి, చాలా ప్రధానమైన ప్రజల ఇష్యూస్ ఇక్కడ డిస్కస్ చేయాలి. ఇంతకు ముందే నేను చెప్పడం జరిగింది. వారు

లేవనెత్తిన ఎలక్షన్ ఇస్యూ ఎలక్షన్ కమిషన్ పరిధిలోకి వస్తుంది, గవర్నమెంట్ పరిధిలో లేదు. అదే విధంగా మన హౌజ్‌కు కూడా సంబంధం లేదు. The Government is not concerned to give its reply. ఆ ఎలక్షన్ పాటర్న్‌లో మాకు కూడా గ్రీవెన్సెస్ వున్నాయి, వారి మీద. అదే విధంగా వారికి కూడా గ్రీవెన్సెస్ వుండవచ్చు. ఇవన్నీ కూడా ఎలక్షన్ కమిషన్‌కు చెప్పుకోవాలి తప్ప, శాసన సభా సమయం వృధా చేయడం మంచి సాంప్రదాయం కాదు. వారు నోటీసు ఇచ్చారు, మీరు దానిని డిజ్‌అలౌ చేసారు. I would like to refer to the Kaul and Shakdhar, if you permit me to read, I will quote the same.

"Page 1067, under the rules of Loksabha, any matter which is under adjudication by the court of law having jurisdiction in any part of India cannot be raised in the House in any form such as questions, adjournment motions, motions, resolutions, cut motions. And adjournment motion, though admitted cannot be proceeded at the appointed hour by that time the subject matter thereof has become sub judice. The rule has been extended to matters pending before a parliamentary committee, any statutory tribunal, statutory authority performing any judicial or quasi judicial functions, commission, court of enquiry appointed to inquire into/investigate any matter such matters are not ordinarily raised by way of question, adjournment motion, resolution, motion or cut motion."

This is very clear. అందుచేత ఎట్టి పరిస్థితులలో కూడా మన శాసన సభ దానిని అడ్మిట్ చేయడానికి అవకాశం లేదు, డిస్కస్ చేయడానికి అవకాశం లేదు. వారికి ఏమైనా గ్రీవెన్సెస్ వుంటే ఎలక్షన్ కమిషన్ ముందు చెప్పుకోవచ్చు. మా గ్రీవెన్సెస్‌ను కూడా మేము ఎలక్షన్ కమిషన్‌కు చెబుతాము. It is the election authority which can take action but not the House. Therefore, any form of discussion is not supposed to be held on the Floor of the House.
ఉ.9.20

శ్రీ డి. శ్రీనివాస్: లెజిస్లేటివ్ అఫేర్స్ మినిస్టర్‌గారు రూల్స్ కోట్ చేస్తున్నారు. మేము ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ కేవలం ఆ ప్రాంతానికి పరిమితం కాకుండా చుట్టుప్రక్కల ప్రాంతాలకు పరిమితం అయ్యింది. రెండవది వారు చదివిన రూల్ స్పెసిఫిక్ ఇష్యూస్ మీద ఆధారపడిఉంది. In the instant case, byelections are being conducted for two constituencies having jurisdiction to this House. లెజిస్లేటివ్ అఫేర్స్ మినిస్టర్‌గారిని ఎలక్షన్ కమీషనే తప్పు పట్టింది. అది తమకూ తెలిసిన విషయమే. మీరు రేపు సమాధానం ఇస్తాము అంటే ......

( అంతరాయం )

మా హక్కు ఎక్కడ పోయింది.

SRI K.R.SURESH REDDY: You have just now assured us. We are asking other than those rules.

( Interruptions)

MADAM SPEAKER: I will go to question hour. Question No.1361, Minister for Medical and Health.

శ్రీ డి. శ్రీనివాస్: ఇంత దౌర్జన్యం ఈ ఆగస్ట్ హౌస్ జరుగుతున్నప్పుడే అవుతున్నా, ఈ ప్రభుత్వం చూస్తూ ఉంటే.... అసెంబ్లీ సెషన్‌లా లేదు.....

( అంతరాయం )

( కాంగ్రేస్ పార్టీ శాసనసభ్యులు తమ తమ స్థానాలలో నిలబడి మాట్లాడసాగారు )

మేడమ్ స్పీకర్: క్వశ్చన్ నెం:1361.... మినిస్టర్ ఫర్ మెడికల్ ఎండ్ హెల్త్

డా. ఎస్. అరుణ: మొదటి ప్రశ్నకు.....

( అంతరాయం )

SRI K.R.SURESH REDDY: Point of order, madam.

MADAM SPEAKER: What is your point of order?

SRI K.R.SURESH REDDY: I am trying to reiterate rule 320 once again only to bring it your kind notice. లెజిస్లేటివ్ అఫేర్స్ మినిస్టర్‌గారు పార్లమెంటరీ ప్రాక్టీసెస్‌కి సంబంధించిన ఇష్యూస్ చెప్పారు. We are trying to bring it to this august House notice that byelections are going to be held in two constituencies and that does not stop this House from discussing issues which are not connected with that order. There are people who are living outside Badvel are not permitted to enter Badvel and Giddalur.

మేడమ్ స్పీకర్: మీరు ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ ఉంది. అది చూడండి, that is why I have disallowed.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి: కార్యకర్తలపై అత్యాచారాలు జరుగుతున్నాయి. ఏ చర్చలయినా కూడా ఇది ఆపడానికి వీలు లేదు. We are not trying to interfere with the Election Commission, we do not want to go beyond the rules. మీరు చెప్పారు. అష్యూరెన్స్ ఇచ్చారు. చర్చించడానికి అవకాశం ఇస్తామన్నారు.

మేడమ్ స్పీకర్: క్వశ్చన్ నం: 1361.....

( అంతరాయం )

డా. ఎస్. అరుణ: నేను సమాధానం చెప్పాను. .......

( అంతరాయం )

( కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు డా. పి. శంకరరావు, డా. ఎం. తిప్పేస్వామి, డా. జి. చిన్నారెడ్డి, శ్రీ ఎం.మారప్ప, శ్రీ కె. సూర్య ప్రతాప్ రెడ్డి, శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్, డా. జి.కుతూహలమ్మ, శ్రీ ఎం. శిఖామణి పోడియం వద్దకు చేరుకున్నారు. )

SRI K.R.SURESH REDDY: We need a ruling.

మేడమ్ స్పీకర్: ఎలక్షన్ కమీషన్ రూల్స్ క్లియర్‌గా ఉన్నాయి. కాన్స్టిట్యూషన్‌ని చదవండి. ఈ విధంగా ఇక్కడకి వస్తే ఎలా? కాన్స్టిట్యూషన్‌ని చదవండి. ఏ విధంగా ఉందో చూడండి ఏదయినా అయితే.....

( అంతరాయం )

ఎలక్షన్ కమీషన్‌కే చెప్పండి. కంప్లయింట్ ఇవ్వండి..... ఇక్కడ దీనికి ఏమి సంబంధం?

( కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులందరూ తమ తమ స్థానాలలో నిలబడి మాట్లాడసాగారు )

( పోడియం వద్దనున్న సభ్యులు ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి, కాపాడాలిఅనీ, దళితులకు ఓటు హక్కు కల్పించాలి, ఓటు హక్కు కల్పించాలిఅని నినాదాలుచేయసాగారు )

( తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులందరూ తమ తమ స్థానాలవద్ద నిలబడి మాట్లాడసాగారు )

మేడమ్ స్పీకర్ః మీకు ఎజెండా ఏమీ అక్కరలేదు, ఇది ఏమిటి..... Please come in another form.

( అంతరాయం )

(addressing Dr.P.Shakar Rao, who was standing at the podium) I did not say like that.

( పోడియం వద్దనున్న సభ్యులు దళితులకు ఓటు వేసే అవకాశం కల్పించాలి, కల్పించాలిఅనీ, ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలు నశించాలి, నశించాలిఅని నినదించసాగారు )

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః హౌజ్ ఆర్డర్‌లో లేదు. అడ్జర్న్ చేయండి......

( అంతరాయం )

MADAM SPEAKER: The House is adjourned for five minutes.

(Then the House is adjourned at 9.26 A.M. for five minutes)

.. .

(ఉదయం 10.02ని.లకు సభ తిరిగి సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్షస్థానములో ఉన్నారు.)

మేడమ్ స్పీకర్ :- డి. శ్రీనివాస్.

శ్రీ డి. శ్రీనివాస్ :- అధ్యక్షా, మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. మీరు డిజ్ అలౌ చేశారు. దయచేసి రేపు మాకు 304 నిబంధన క్రింద మాట్లాడడానికి అనుమతించండి. ప్రభుత్వానికి సంబంధించిన అంశాలనే ప్రస్తావిస్తాము. అవి

ఎలక్షన్ కమీషన్ పరిధిలో లేని సబ్జక్ట్స్ అని తెలియజేస్తున్నాను. జిల్లాలలో ప్రభుత్వానికి సంబంధించిన ముఖ్యమైన అంశాలు ఉన్నాయి. వాటిని మీ అందరి దృష్టికి తీసుకురావడానికి గాను రేపు మాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను.

MADAM SPEAKER: I reserve my ruling.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు వాగ్రూప సమాధానములు

MADAM SPEAKER: Now it is 10.00 a.m. All the questions are deemed to have been answered.

(అనుబంధం 1)

## ప్రకటనలు

### 1. ప్యానెల్ ఛైర్మన్ నియామకం గురించి

MADAM SPEAKER:I have to announce to the House that I have nominated the following members to be on the panel of Chairmen for the Fourth Session:

Sri M.V.Krishna Rao,
Smt.B.Shobha Nagi Reddy,
Sri P.Ramulu,
Sri C.Muthyam Reddy,
Sri D.S.Redya Naik and
Dr.R.Ravindranath Reddy

### 2. గవర్నరుగారి ప్రసంగపు ప్రతిని సభాసమక్షంలో ఉంచుట గురించి

MADAM SPEAKER : I have to acquaint the House that on 14th February,2001, the Governor was pleased to address the Members of this House and a true copy of the Address has been laid on the Table of the House.

(అనుబంధం 2)

## <u>జీరో అవర్</u>

**శ్రీ పి.జగన్‌మోహనరావు :-** అధ్యక్షా, నేను ప్రస్తావించబోయే అంశం సివిల్ సప్లైస్ మంత్రి గారికి సంబంధించింది. రైతులకు మద్దతు ధర గురించి రైతులు పండించే మిర్చి, పసుపు, చింతపండు ఇతర పంటల మద్దతు ధరల విషయంలో

ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంలో అవకతవకలు ఉన్నాయి. రైతాంగం నష్టపోతోందని చెప్పడానికి నా జిల్లా విషయం మీ దృష్టికి తెస్తున్నాను. రైతులు పండించిన ధాన్యానికి ధర లేని సమయంలో ఎఫ్.సి.ఐ. ప్రొక్యూర్‌మెంట్ కొంత ఊరట కలిగించింది. ఎఫ్.సి.ఐ. ప్రొక్యూర్‌మెంట్ 57,500 మెట్రిక్‌టన్నులు లేవీ సేకరణ క్రింద ఇవ్వడం జరిగింది. దీని వల్ల రైతులకు కొంతవరకు గిట్టుబాటుధర వచ్చింది. నాలుగు వందల రూపాయల చొప్పున ధాన్యం బస్తా ధర పలికింది. కానీ మా జిల్లా నుంచి 18 వేల మెట్రిక్ టన్నులు డ్రౌట్ కండిషన్స్ ఉన్నాయని తీసివేయడం జరిగింది. ఈ అవకతవకల విధానముతో నష్టము జరిగింది. ఇతర జిల్లాలలోని మిల్లర్స్ మా జిల్లాకి వచ్చి రూ. 350 లకు ధాన్యం కొనే పరిస్థితి ఈ అవకతవక విధానం వల్ల వచ్చిందని తెలియజేస్తున్నాను. మొదటగా ప్రభుత్వం ప్రతి జిల్లాకి కేటాయించిన కేటాయింపు ఎందుకు తగ్గించారో అర్థం కావడం లేదు. మా జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి గారు ఈ విషయంలో చొరవ తీసుకోవాలని కోరుతున్నాను. 18 వేల టన్నులకు తీసుకొనే అవకాశం ఎఫ్.సి.ఐ. ద్వారా సివిల్ సప్లైస్ శాఖ కల్పిస్తే, రూ.350ల ధర నుండి 4 వందల రూపాయల ధర వస్తుంది. ఇదే విధమైన పరిస్థితులు గుంటూరు తదితర జిల్లాలో ఉన్నాయని ప్రెస్‌లో రావడం జరిగింది. ఈస్ట్ గోదావరి జిల్లాలో మూడు లక్షల టన్నులు ఇచ్చారు. వారి వద్ద ధాన్యము లేదు. వారు పై జిల్లాలకు వెళ్లి కొంటున్నారు. గ్రౌన్డ్ నట్, మిర్చి, ట్యామరిండ్, పసుపు తదితర పంటల విషయంలో మద్దతు ధర ఇస్తే బాగుంటుంది. లేకపోతే రైతులు ఆత్మహత్యలు చేసుకొనే అవకాశాలు ఏర్పడతాయని తెలియజేస్తున్నాను. ప్రభత్వం సంబంధిత విషయంలో తగిన చర్యలు తీసుకొని కొనుగోలు చేయాలని కోరుతున్నాను.

**డా.ఎస్. జనార్ధనరెడ్డి:-** గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకొన్నాను. చర్యలు తీసుకొంటాను.

ఉ.10.10

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, ఈరోజు మనం క్వాలిటీ ఎడ్యుకేషన్ యివ్వాలని కోరుతున్నాము. అందుకు సరియైన సిస్టం కూడా కావాలని చాలా అనుకున్నాము. అయితే రంగా రెడ్డి జిల్లాలో వనస్థలిపురంలో లయోలా పేరిట ఒక స్కూలు వుంది. ఆ స్కూలు యజమాని అతని కుమార్తెను నాలుగు ఇనిస్టిట్యూషన్సు ద్వారా పదవ తరగతి పరీక్ష రాయించడానికి ఫారమ్సు ఫిలప్ చేయించి, ఒకే విద్యార్థిని పేరిట పరీక్షలు డిఫరెంట్ వ్యక్తులతో రాయించారు. 4 స్కూల్సులో సబ్మిట్ చేశారు. ఇది ప్రభుత్వ దృష్టికి తెచ్చాము. దాని మీద ప్రభుత్వం రికార్డులు ఇవ్వమని అడిగింది. అయినప్పటికీ వారు రికార్డులు ఇవ్వడం లేదు. యాక్షను తీసుకోమంటే ఇంతవరకూ తీసుకోలేదు. ఇది చాలా సీరియస్ విషయం. దీని మీద వెంటనే పోలీసు కేసు పెట్టి, మొత్తం ఇష్యూను ఎ.సి.బి.కి అప్పగించాలని, వెంటనే చర్యలు తీసుకోవాలని మేము కోరుతున్నాము. దీని మీద 304 కు కూడా మేము ఇచ్చాము. దానిని అడ్మిట్ చేయాలని కోరుతున్నాము. ఈ స్కూలు వారే ఈ రోజు ఇంజనీరింగు కాలేజీలకు, మిగతా కాలేజీలకు అప్లయి చేసుకున్నారు. ఈ రాష్ట్రంలో ఎడ్యుకేషను ఎక్కడికి పోతున్నదో అర్థం కావడం లేదు. ఇటువంటి పలు స్కూల్సు, క్యాండిడేట్సు, వారి పెద్దలు, యజమానుల మీద కేసు బుక్ చేసి, వారికున్న రికగ్నిషనును కాన్సిల్ చేయాలని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ కడియం శ్రీహరి :- నోట్ చేసుకున్నాను. తప్పకుండా యాక్షను తీసుకుంటాను.

جناب ممتاز احمد خاں- وزیر تعلیم کی توجہ مبذول کروانا چاھتاہوں کہ شہر حیدر آباد میں روسٹر سسٹم کی بنیاد پر 115 اردو ٹیچرس کی خالی جائیدادیں ہیں جس کو پر نہیں کیا گیا- ضلع نظام آباد میں 50 اردو ٹیچرس کی خالی جائیدادیں ہیں اس کے علاوہ پورے آندھرا پردیش کے دوسرے اضلاع میں بھی اردو کی جائیداد خالی پڑی ہوئی ھیں- حال ہی میں گورنمنٹ نے ایک جی او جاری کی جسمیں یہ وضاحت کی گئی کہ تمام محفوظ زمرہ کے اردو اساتذہ کی جائیدادوں کو عام زمرے کے امیدواروں سے پر کیا جائے - متعلقہ کلکٹرس اس جی او پر عمل نہیں کر رہے ھیں - یہ تمام جائیدادیں ابھی بھی خالی پڑی ھوئی ھیں- حکومت کو چاہیے فوری ان خالی جائیدادوں کو پر کریں کیونکہ آئندہ مہینہ میں ایس ایس سی کے امتحانات ہونے والے ہیں- شہر حیدر آباد میں physical handicapped کی دو جائیدادوں پر تقرر کیا گیا بعد میں جالی صداقتنامے داخل کرنے کی بنیاد پر ان کے تقرر کو کالعدم قرار دیا گیا -میں حکومت سے مطالبہ کرتاہوں کہ ان جائیدادوں پر بھی فوری تقرر کیا جائے- حال ہی میں کونسلنگ ہوئی تھی جسمیں 20 اساتذہ کی مزید جائیدادیں مخلوعہ نکلیں ان جائیدادوں پر بھی فوری تقرر کیا جائے - ایس ایس سی کے امتحانات آئندہ مہینہ ہونے والے ہیں اگر جلد سے جلد اردو اساتذہ کا تقرر نہ کرنے پر طلباء کے تعلیم پر کافی اثر پڑیگا - اس لئے میں حکومت سے پھر ایک بار مطالبہ کرتا ھوں کہ فوری ان خالی جائیدادوں پر تقرر کیا جائے -

శ్రీ కడియం శ్రీహరి :- నోట్ చేసుకున్నాను. We will take further necessary action.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, ఈ రోజు మన ప్రభుత్వం ప్రజాస్వామ్యం పేరుతో అధికారంలోకి వచ్చింది. మనం ప్రజాస్వామ్యమని జపం చేస్తున్నాము తప్ప, ప్రత్యేకించి దళితుల మీద జరుగుతున్నటువంటి అవమానాలను అరికట్టడంలో మాత్రం ప్రభుత్వం విఫలమయింది. ప్రత్యేకించి కడప, ప్రకాశం జిల్లాలకు సంబంధించి కొన్ని గ్రామాలలో , గ్రామాలకు గ్రామాల దళితులనే బయటకు వెళ్లగొడుతున్న పరిస్థితి వుంది. ఈ విషయం మనం పత్రికలలో వార్తల ద్వారా చూస్తున్నాము. ఒకసారి దీనిని ఆలోచించినట్లయితే మన ప్రజాస్వామ్యం ఎటువైపు పోతున్నదో అర్థం కావడంలేదు. ప్రజలు తాము యిచ్చిన తీర్పు ద్వారా మీకు ప్రజాస్వామ్యాన్ని కట్టబెట్టారు. ఆ విషయాన్ని మీరు ఆలోచించాలి. దాదాపు 30 గ్రామాలలో దళితులు వెళ్లగొట్టబడ్డారు. వాళ్లను రక్షించవలసిన బాధ్యత మనకు వుంది. ఆ విషయమై ఈ సభ ఆలోచించాలి . ప్రభుత్వం అందుకు తగు చర్యలు తీసుకోవాలి. పైకి కబుర్లు చెపుతారు తప్ప అది ఎలా వుందంటే ' ఇంటి పేరు కస్తూరి వారు, ఇల్లంతా గబ్బిలాల కంపు' లా వుంది పరిస్థితి. అన్ని విధాలా మాటలు చెపుతున్నారు తప్ప చేతలు మాత్రం వేరుగా వుంటాయి. దళితులను రక్షించవలసిందిగాను, దానిని చేతలలో చూపవలసిందిగాను మీ ద్వారా కోరుతున్నాను.

డా. ఎన్. జనార్దనరెడ్డి :- మేడమ్ స్పీకర్, నోట్ చేసుకున్నాను. హోం మంత్రి గారికి తెలియజేస్తాను.

శ్రీ బి. రాజశేఖర రెడ్డి(నందికొట్కూరు) :- మేడమ్ స్పీకర్, కర్నూలు జిల్లాలో చాలా గ్రామాలలో ఇంతకు ముందు మాదిరిగా ఈ 'అన్‌టచబిలిటీ' ఇంకా చాలా తీవ్రంగా కొనసాగుతున్నది. ఇందులో కొన్ని గ్రామాలలో జరుగుతున్న విషయాలను మీ దృష్టికి తెస్తున్నాను. ముఖ్యంగా హోటల్స్‌లో కూడా సెగ్రిగేషన్, అన్‌టచబిలిటీ వుంది. ప్రత్యేకంగా వారికి గ్లాసులు పెట్టి, టీ లాంటివి యిచ్చి అవి త్రాగిన తరువాత వారే వాటిని కడిగి పెట్టవలసిన పరిస్థితులు వున్నాయి. కనుక ఈ విషయాన్ని తమ దృష్టికి తేవడం జరిగింది. జాతీయ స్థాయిలో ఈ విషయమై చట్టాలు తెచ్చాము. అయినప్పటికీ యింకా చాలా మార్పులు తేవలసి వుంది.

జాతీయ స్థాయిలోనూ, రాష్ట్ర స్థాయిల్లోనూ ముందుకు పోవాలన్న ఉద్దేశ్యంతో మనం చట్టాలు చేసినప్పటికీ, ఆ చట్టాలు జిల్లా అడ్మినిస్ట్రేషను పరిధిలో వున్నటువంటి ఒక చిన్న విషయంలో పర్మిషను యివ్వడం ద్వారా వయలేట్ చేయబడుతున్నాయి. రెస్ట్రిక్టెడ్ ఎంట్రీ పేరిట రిజిస్టర్ చేయబడిన రిక్రియేషన్ క్లబ్స్ యొక్క నిబంధనలను చట్టం ఒప్పుకోదు. ఆ క్లబ్ సభ్యులు మాత్రమే అందులోకి ఎంటర్ అవడానికి పర్మిషను యివ్వబడుతోంది. కనుక ఆ విధంగా అన్‌టచబిలిటీని ఎలవ్ చేస్తూ దళితులను ఈ క్లబ్ వంకకు రానీయకుండా చేస్తున్నారు. ఈ విషయమై ఛాలెంజ్ చేయబడినప్పటికీ దళితులను రిస్ట్రిక్ట్ చేయడం జరుగుతోంది. దేశ వ్యాప్తంగా వున్న పెద్దపెద్ద చట్టాలు యిందుమూలంగా పనికి రాకుండా పోతున్నాయి. కనుక ఈ విషయమై డిబేట్ ఖచ్చితంగా జరగాలి. అందుకోసం కొన్ని కొత్త నిర్ణయాలు తీసుకోవలసి వుందని తమ ద్వారా మన ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

శ్రీ పి. చంద్రశేఖర్ ః- నోట్ చేసుకున్నాను. హోం మంత్రి గారికి తెలియజేస్తాను.

శ్రీ కె. మోహనరావు (పాతపట్నం)ః- అధ్యక్షా, శ్రీకాకుళానికి సంబంధించిన విషయమండీ . సంబంధిత మంత్రి గారికి మనవి చేస్తున్నాను. శ్రీకాకుళం జిల్లాలో నా నియోజక వర్గంలో ఆర్ అండ్ బి కి సంబంధించిన రోడ్ల పరిస్థితులు చాలా అధ్వాన్నంగా వున్నాయి. 10, 15 సంవత్సరాలుగా ఈ రోడ్లు మరమ్మత్తులు లేకుండా వున్నాయి. ప్రజలు చాలా యిబ్బందులు పడుతున్నారు. చాలా ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. ముఖ్యంగా నవతుల ముఖలింగం రోడ్డు, పాతపట్నం నుంచి మిలియా కుట్టి రోడ్లు చాలా అధ్వాన్నంగా వున్నాయి.
ఉ.10.20

కిమిడి- వారణాసి, కిమిడి-రుగడ, అంగూరు -కలిగాము మొదలైనచోట్ల ఈ ఆర్ అండి బి. రోడ్సు 10,15 సంవత్సరాలగా రిపేరు జరగలేదు. వెంటనే వీటికి రిపేరు చేయించవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.విజయరామారావు: ఇవి అన్నీ నోట్ చేసుకున్నాను . వీటి మీద చర్య తీసుకోబడుతుందని మనవిచేస్తున్నాను.

## సంతాప ప్రతిపాదనలు
## కొంతమంది మాజీ సభ్యుల మృతిపట్ల

మేడమ్ స్పీకర్: ''ఆంధ్ర ప్రదేశ్ మాజీ శాసన సభా సభ్యులు శ్రీ పార్శి గంగయ్యగారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సాను భూతిని తెలియజేస్తున్నది.''

శ్రీ పార్శి గంగయ్యగారు 1983-85 సంవత్సరములలో నిజామాబాద్ జిల్లా కామారెడ్డి నియోజక వర్గమునకు శాసన సభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు క్యాసంపల్లి సర్పంచ్‌గా, మున్సిపల్ చైర్మన్‌గా పని చేశారు. వీరు అట్టడుగు వర్గాల ప్రజల అభ్యున్నతికి మరియు నియోజక వర్గ అభివృద్ధికై ఎంతో కృషి చేశారు. వీరు 2000, నవంబరు 8వ తేదీన మరణించారు. వీరి వయస్సు 61 సంవత్సరములు.

2.'' ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభా సభ్యులు శ్రీ కతారి సత్యనారాయణరావుగారి

మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.''

శ్రీ కఠారి సత్యనారాయణరావుగారు 1972-78 మరియు 1978-83 సంవత్సరములలో కృష్ణాజిల్లా గుడివాడ నియోజక వర్గమునకు శాసన సభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు గుడివాడ మునిసిపల్ కౌన్సిల్‌కు ఛైర్మన్‌గా శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ సెనేట్ మెంబర్‌గా పనిచేశారు. కృష్ణా జిల్లాలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికై ఎంతో కృషి చేశారు.

వీరు కొంతకాలంగా అస్వస్థతగా ఉంటూ 2000 నవంబరు 20వ తేదీన మరణించారు. వీరి వయస్సు 76 సంవత్సరములు.

3. ''ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభా సభ్యులు డాక్టర్.కొడాలి వీరయ్యగారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తంచేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.''

డాక్టర్.కొడాలి వీరయ్యగారు 1985-89 సంవత్సరములలో గుంటూరు జిల్లా వేమూరు నియోజక వర్గమునకు శాసన సభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు ఆంధ్రా యూనివర్శిటీ సెనేట్ మెంబరుగాను, నాగార్జున యూనివర్శిటీ సెనేట్ మరియు సిండికేట్ మెంబరుగాను, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్‌గాను, రెడ్‌క్రాస్ సొసైటీ వైస్-ప్రెసిడెంట్‌గాను పని చేశారు. వీరు 2000, డిసెంబర్ 9వ తేదీన మరణించారు. వీరి వయస్సు 72 సంవత్సరములు.

4.'' ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభా సభ్యులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తంచేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది''

శ్రీ పిల్లల మర్రి వెంకటేశ్వర్లు గారు 1952-55 సంవత్సరములలో జగ్గయ్యపేట నియోజక వర్గ మునకు, 1957-62 మరియు 1962-67 సంవత్సరములలో నందిగామ నియోజక వర్గమునకు శాసన సభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. శ్రీ పిల్లల మర్రి వెంకటేశ్వర్లు గారు ఉమ్మడి మద్రాసు రాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్షనాయకుడిగా వ్యవహరించారు. శాసన సభలో ప్రజల మరియు కార్మిక వర్గాల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చేవారు. నిరాడంబరంగా, నిస్వార్ధంగా జీవించిన వెంకటేశ్వర్లుగారు పేద ప్రజల కోసం, కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడారు. వీరు స్వల్ప అస్వస్థతతో 2000, డిసెంబర్ 27వ తేదీన మరణించారు. వీరి వయస్సు 88 సంవత్సరములు.

5. ''ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభా సభ్యులు శ్రీ అక్కిరాజు వాసుదేవరావుగారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తంచేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియిజేస్తు న్నది.''

శ్రీ అక్కిరాజు వాసుదేవరావుగారు 1962-67, 1967-72 సంవత్సరములలో నల్గొండ జిల్లా హుజూర్‌నగర్ నియోజక వర్గమునకు మరియు 1978-83 సంవత్సరములలో కోదాడ నియోజక వర్గమునకు శాసన సభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మరియు శ్రీ పి.వి.నరసింహారావు మంత్రి వర్గాల్లో క్యాబినెట్ మంత్రిగా పనిచేశారు. వీరు ఆప్కాబ్ ఛైర్మ న్‌గా కూడా పనిచేశారు. వీరు స్వాతంత్ర్య సమర యోధులకు ప్రధానం చేసే తామ్రపత్ర అవార్డు పొందారు.

వీరు  కొంతకాలంగా అస్వస్థతగా ఉంటూ 2000,డిసెంబరు 30వ తేదీన మరణించారు.  వీరి వయస్సు 75 సంవత్సరములు.

6. ''ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభా సభ్యులు శ్రీ ధనెంకుల నరసింహంగారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తంచేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.''

శ్రీ ధనెంకుల నరసింహంగారు 1967-72 సంవత్సరములలో నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గమునకు శాసన సభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు.  శ్రీ నరసింహంగారు కీ.శే. ఆచార్య రంగా, గౌతు లచ్చన్న వంటి ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుల సాన్నిహిత్యం కలిగిన వారు.  వీరు తమ నియోజక వర్గంతోపాటు జిల్లా అభివృద్ధికి ఎంతో పాటు పడ్డారు.
వీరు గుండె జబ్బుతో అస్వస్థులుగా ఉంటూ 2000, డిసెంబరు 30వ తేదీన మరణించారు. వీరి వయస్సు 79 సంవత్సరములు.

7. '' ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభా సభ్యురాలు శ్రీమతి ఆరుట్ల కమలాదేవిగారి  మృతిపట్ల  ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.''

శ్రీమతి ఆరుట్ల కమలాదేవిగారు 1952-57, 1957-62 మరియు 1962-67 సంవత్సరాలలో  నల్గొండ జిల్లా ఆలేరు నియోజక వర్గమునకు శాసన సభా సభ్యురాలిగా ప్రాతినిధ్యం వహించారు.  వీరు  శాసన సభా సమావేశాలలో చురుకుగా పాల్గొనేవారు.  వీరిని కాకతీయ విశ్వవిద్యాలయం వారు గౌరవ డాక్టరేట్‌తో సత్కరించారు.  వీరు రాష్ట్ర మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. వీరు నియోజక వర్గ అబివృద్ధికై ఎంతో కృషి చేశారు.  వీరు 2001, జనవరి 1వ తేదీన మరణించారు.  వీరి వయస్సు 80 సంవత్సరములు.

8. ''ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభా సభ్యులు శ్రీ సోమేపల్లి సాంబయ్యగారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ  సానుభూతిని తెలియజేస్తున్నది.''

శ్రీ సోమేపల్లి సాంబయ్యగారు  1978-83, 1985-89 మరియు 1994-99 సంవత్సరములలో  గుంటూరు జిల్లా చిలకలూరిపేట నియోజక వర్గమునకు శాసన సభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు.  వీరు 1964-70 సంవత్సరములలో తాటపూడి గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా, కోస్టల్ ప్లానింగ్ డెవలప్‌మెంటు కమిటీలో ఎక్స్‌పర్ట్ మెంబర్‌గా, డిస్ట్రిక్ సెలక్షన్ కమిటీ మెంబర్‌గా , నాగార్జునసాగర్ టైలెండ్  ఆయకట్ కమిటీ మెంబరుగా పనిచేశారు.  వీరు బలహీన వర్గాల మరియు రైతు సమస్యలను పరిష్కరిచడానికి ఎంతో కృషి చేశారు.  వీరు శాసన సభ కమిటీ సమావేశాలలో చాలా చురుకుగా పాల్గొనేవారు.
వీరు కొంత కాలంగా అస్వస్థతగా ఉంటూ, 2001, జనవరి 31వ తేదీన మరణించారు. వీరి వయస్సు 66 సంవత్సరములు.

వీరి ఆత్మలకు శాంతి చేకూరాలని రెండు నిముషముల పాటు గౌరవ సభ్యులకు మౌనం పాటిద్దాము.

The motion was adopted *nem con* all Members standing

MADAM SPEAKER: All the papers are deemed to have been laid or placed on the Table as the case may be.

## సభాసమక్షంలో ఉంచిన పత్రములు

1. A copy of the Code of Criminal Procedure (Andhra Pradesh Amendment) Ordinance, 2000 (A.P. Ordinance No.14 of 2000) as required under clause 2(a) of Article 213 of the Constitution of India.

2. A copy of the Andhra Pradesh Water Land and Trees Ordinance, 2000 (A.P Ordinance No.15 of 2000) as required under clause 2(a) of Article 213 of the Constitution of India.

3. A copy of each of the following Ordinances as required under clause 2(a) of Article 213 of the Constitution of India:

i) The Hyderabad Municipal Corporations (Second Amendment) Ordinance, 2000 (A.P.Ordinance No.10 of 2000)

ii) The Andhra Pradesh Municipal Laws (Third Amendment) Ordinance, 2000 (A.P.Ordinate, 2000 (A.P.Ordinance No.11 of 2000)

iii) The Andhra Pradesh Urban Areas (Development) (Amendment) Ordinance, 2000 (A.P. Ordinance No.12 of 2000)

4. A copy of the Andhra Pradesh Co-operative Societies (Amendment) Ordinance, 2000 (A.P.Ordinance No.13 of 2000) as required under clause 2(a) of Article 213 of the Constitution of India.

## సభాసమక్షంలో పెట్టిన పత్రములు

1) A copy of the Report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on the 14th February,2001.

2) Copies of Strategy Papers on the following:

i) Irrigation
ii) Fiscal Reforms
iii) Women Empowerment
iv) Public Sector Reforms
v) Education for all
- Higher Education
- School Education
vi) Employment Generation
vii) Neeru-Meeru
viii) Agriculture
ix) Infrastructure
x) Govenance & Public Management
xi) Health & Family Welfare
xii) Social Welfare
- SCs & STs
- Backward Classes
- Disabled
- Minorities
xiii) Power
xiv) Poverty Eradication

## అంచనాల కమిటీ నివేదిక సమర్పణ

MADAM SPEAKER: A copy of the Report of the Committee on Estimates is deemed to have been presented.

SRI SUDDALA DEVAIAH: Madam, I beg to present:

"Second Report of the Committee on Estimates (2000-2001) on Re-organisation of Demands for Grants in conformity with the Departments of Secretariat and Heads of Departments."

MADAM SPEAKER: Report presented.

మేడమ్ స్పీకర్: 304

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, నోటు ఇంకా రాలేదు. నోటు ప్రభుత్వం దగ్గర నుంచి రాలేదా? మన దగ్గరకు వచ్చి సర్క్యులేట్ కాలేదా? ఎక్కడ ఉంది ఈ ప్రాబ్లమ్? నోటు ఎందుకు ముందుగా పంపలేదు.

మేడమ్ స్పీకర్ : మినిస్టర్ ఫర్ మెడికల్ అండ్ హెల్త్, ప్రభుత్వం దగ్గర నుంచే నోటు రాలేదు.

ఉ. 10.30

**శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి:** మేడమ్ స్పీకర్, మేము ఇక్కడ ఏమి మాట్లాడుతున్నామో, మేము ఏమి అడుగుతున్నామో మేముఅడిగినవాటికి గవర్నమెంటు నుండి సక్రమంగా రిప్లైస్ రావడం లేదు. క్వశ్చన్స్ వేస్తున్నాము, వాటికి 21 డేస్ లోపల రిప్లయ్స్ రావడం లేదు. అదేవిధంగా త్రీనాట్ ఫోర్ కాని, మిగతా వాటికి కానీ రిప్లయ్స్ అసలు రావడం లేదు. హౌస్‌కే రిప్లై ఇవ్వకపోతే ఎలా? మీరు చెప్పండి మేడమ్. I want a clear ruling from the Chair. Let them follow the Rules. You please give a direction to the Government.

**మేడమ్ స్పీకర్:** ఇప్పుడు ఇస్తున్నాను కదండీ. అందరూ ఇన్‌స్ట్రక్షన్స్ ఫాలో అవండి.

## ప్రభుత్వ దృష్టికి తెచ్చిన అత్యవసర ప్రజాప్రాముఖ్యం గల విషయములు

### 1. రాష్ట్రంలోని ఆక్వా కల్చర్ రైతుల ప్రయోజనాల పరిరక్షణకు ప్రభుత్వం చేపట్టిన చర్యల గురించి

**శ్రీ ఎన్.నరసింహా రావు:**1980 దశాబ్దపు చివర మరియు 1990 దశాబ్దపు తొలి సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉప్పునీటి రొయ్యల ఆక్వాకల్చర్ త్వరితగతిన అభివృద్ధి చెందింది. ఆగ్నేయాషియా దేశాలైనథాయ్‌ల్యాండ్, ఫిలప్పైన్స్ మరియు

తైవాన్ మొదలగు దేశాల నుండి సాంకేతికపరిజ్ఞానాన్ని దిగుమతి పొంది ప్రయివేట్ సెక్టర్ వారి భాగస్వామ్యంతో ఉప్పునీటి రొయ్యల ఆక్వా కల్చర్ చాలా అభి వృద్ధి చెందింది.ప్రస్తుతం సుమారు 73,340 ఆక్వారైతులు 78,701.94 హెక్టారుల చెరువులలో ఉప్పునీటి రొయ్యల పెంపకం సాగుచేయుచున్నారు.వీరిలో ఎక్కువ శాతం 5 హెక్టారుల పొలం కన్న తక్కువ పొలం కలిగివున్న సన్నకారు, సన్నకారు రైతులే. ఆ రొయ్యల పెంపకంలో సరియైన డ్రయినేజి వ్యవస్థ లేకపోవడం వల్ల నియంత్రణ లేక అస్థవ్యస్థంగా అభివృద్ధి జరగడంవలన వైరల్ వ్యాధులు వ్యాపించడం జరిగింది.దీనిని 1994వ సంవత్సరాంతంలోవైట్‌స్పాట్ వ్యాధిగా గుర్తించినారు. రొయ్యల చెరువులలో ఎక్కువ సంఖ్యలో రొయ్య పిల్లలు వదలడం, పెంపకం పద్ధతులందు సక్రమమైన పారిశుధ్యం పాటించకపోవడం మరియు వ్యాధి సోకిన తల్లి రొయ్యలను హెచరీలలో ఉపయోగించడం వలన వాతావరణ పరిస్థితులకు ప్రత్యనుకూలముగా మారి వ్యాధుల సోకడానికి కారణమయ్యింది. దీనిని గమనించి మత్స్య శాఖ వెంటనే రైతులను క్రాప్ హాలిడే పాటించవలసినదిగానూ, మరియు రొయ్యల కుంటలను ఎండగట్టి తరువాత పంటకు సిద్ధముగా ఉంచుకోవలసినదిగా కోరడమయినది. ఇంతేకాక రైతులను తక్కువ సంఖ్యలో రొయ్య పిల్లలను వదలవలసినదిగా కోరడమయినది. వీటన్నిటి వలన వె ట్ స్పాట్ వ్యాధిని కొంతవరకు అదుపు చేయుటకు తోడ్పడినది. ఈ వ్యాది వైరల్ వ్యాది కావడం వలన దీనికి పూర్తి చిక్కిత్స లేనందువలన అక్వా రైతులందరిని కొన్ని ప్రత్యేక చర్యలను తీసుకొని ఈ వ్యాధి నివారించుటకు ప్రభుత్వము సలహాలను ఇస్తున్నది.

ఈ క్రింద తెలిపిన చర్యలను రొయ్యల సాగు రైతుల సంక్షేమాన్ని కాపాడుటకై ప్రభుత్వము చేపట్టనైనది.

(1) క్రాప్ హాలిడేను పాటించి, వేసవి పంటను మాత్రమే సాగుచేయాలని సలహానివ్వనైనది.
(2) రొయ్య పిల్లలను తక్కువ సంఖ్యలో హెక్టారునకు 60 వేలకు మించకుండ, హేతుబద్ధమైన మీతను మరియు ఎరువులను వేయుచు, అంటిబయోటిక్స్‌ను వాడకుండా సాంప్రదాయ మరియు మెరుగైన సాంప్రదాయ పద్ధతులను అవలంభించుట.
(3) టై గర్ రొయ్యలకు బదులుగా ఇతర సాగు రకాలైన పండుగప్ప, పాలబొంత, మొదలగు చేపను మరియు మడ్‌క్రాబ్‌లను సాగుచేయుట.
(4) పర్యావరణ పరిరక్షణ మరియు ఆరోగ్యవంతమైన రొయ్య పిల్లలయొక్క ఆవశ్యకతను గురించి రైతులకు అవగాహన సదస్సులను నిర్వహించుట. 2000 సంవత్సరములో 345 ఇలాంటి సదస్సులను నిర్వహించడమెనది.
(5) వాతావరణ పరిస్థితులు, వ్యాధి చికిత్సవంటి సమస్యలను పరిష్కరించుతూ ఉప్పునీటి రొయ్యల ఆక్వాకల్చర్ పద్ధతులను కలసికట్టుగా ఆచరించడానకి ఆక్వాక్లబ్బులను ఏర్పరచుట. ఇప్పటి వరకు 94 అక్వా క్లబ్‌లను ఏర్పరచడమైనది.
(6) పర్యావరణ పరిరక్షణ ఆరోగ్యవంతమైన మరియు స్థిరమైన ఆదాయం ఇచ్చే ఉప్పునీటి రొయ్యల పెంపకంని అవలంభించడాన్ని తెలియపరచడానికి పోస్టర్లు కరపత్రాలు ముద్రించి బస్‌స్టాండు వివిధ కార్యాలయాల నోటిసు బోర్డులు, జిల్లా కలెక్టర్ కార్యాలయాలవద్ద వాటిని ప్రదర్శించడమైనది.
(7) ప్రయివేటు హ్యాచరీల నుండి ఖచ్చితముగా ఆరోగ్యవంతమైన రొయ్య పిల్లలనే సరఫరా చేయుటకు సంబంధించిన అక్వా కల్చర్ సీడ యాక్ట్‌ని చట్టముగా చేయుటకు ప్రతిపాదించడమైనది.
(8) కాకినాడ, వైజాగ్ మరియు నెల్లూరు పట్టణాల్లో ఉప్పునీటి రొయ్యల పెంపకం స్థిరమైన ఆదాయాన్ని సమకూర్చేటందుకు రొయ్యల ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించడానికి రోగనిర్ధారణ కేంద్రాలను నెలకొల్పబడుతున్నవి. వీటిలో వైట్‌స్పాట్ వ్యాధి కారణమైన వైరస్‌ని గుర్తించుటకు పాలమెరేజ్ చైన్ రియాక్షన్ (పి.సి.ఆర్.) పరికరాలు ఉంటాయి.
(9) గౌ. సుప్రీమ్ కోర్టు ఆదేశాల మేరకు ఇప్పటికే నెలకొల్పబడిన ఉప్పునీటి రొయ్యల పెంపకపు పొలాలను అక్వాలక్చర్ అథారిటి ఆఫ్ ఇండియా వారి అనుమతితో క్రమబద్దీకరించుట జరుగుతున్నది.

**(డా. ఎం .వి.కృష్ణా రావు గారు అధ్యక్ష స్థానంలో ఉన్నారు )**

శ్రీ కాగిత వెంకట రావుః అధ్యక్షా, మంత్రి గారు చాలా విషయాలను సభ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఐనప్పటికీ తడ నుండి ఇచ్ఛాపురం వరకు ఉన్న ఆక్వా కల్చర్ రైతులు సుమారుగా రెండు లక్షలన్నర హెక్టార్లలో ఎంపెడ గుర్తించిన విధంగా కల్చర్ చేస్తున్నారు. అదేవిధంగా అనాథరైజ్డ్‌గా, ఇంకా షార్ప్ ఏరియాస్‌లో క్రీక్స్‌లో వున్నటువంటి సముద్రతీర ప్రాంతాలలో కూడా రెండున్నర లక్షల ఎకరాలపైగా ఈనాడు సాగు చేస్తున్నారు.గత పది, పన్నెండు సంవత్సరాల నుండి చాలామంది రైతులు ఆక్వా కల్చర్‌చేస్తున్న పరిస్థితుల్లో ఎకరానికి 500 రూపాయల శిస్తు కట్టాలని ప్రభుత్వం నిర్ణయించిన పరిస్థితి మీ అందరికీ తెలిసిందే.గతంలో అనేక ఇబ్బందులను ఎదుర్కొన్న ఆక్వా రైతులు ఇప్పుడు ఎకరానికి ఐదు వందల చొప్పున శిస్తు కట్టాలంటే కూడా చాలా ఇబ్బందులు పడవలసివస్తుంది. కాబట్టి వారికి కావలసిన ఫెసిలిటీస్ కల్పించడానికి, డ్రయినేజ్ సిస్టం, ఇరిగేషన్ సిస్టం కల్పించే విషయంలో కాని, నిధులు సమకూర్చే విషయంలో కానీ తగిన ఏర్పాట్లు చేయవలసిన అవసరముంది. అదేవిధంగా ఈనాడు సీడ్ తయారు చేసే హేచరీస్ తల్లి రొయ్య నుండి గుడ్డును సుమారుగా 20 రోజులతరువాత కాని తీసి తయారు చేయవలసిన పరిస్థితికిభిన్నంగా హరీబరీగా పది, పదిహేను రోజులకే తీసి ఆ సీడ్‌ను పెంపకానికి రైతులకు ఇవ్వడం వల్ల రైతులు నష్టపోతున్నారు. సరియైన సమయంలో శిశువును తయారు చేయకుండా కృత్రిమంగా తయారు చేయడం వల్ల రైతులు లక్షలాది రూపాయలు నష్టపోతున్నారు.ఆవిధంగా జరక్కుండా వుండడానికి హేచరీస్ మీద నిఘావేసి వుంచడానికి, సీడ్ సరిగా వుందా లేదా అని నిర్ణయించడానికి ఒక కమిటీని వేయవలసిన అవసరముందని నేను మీ ద్వారా మంత్రి గారికి మనవిచేస్తున్నాను.

ఉ. 10.40

అదేవిధంగా అక్వాకల్చర్ రైతులందరికీ ఇన్సూరెన్స్ ఫెసిలిటీని కల్పిస్తే బాగుంటుంది. రొయ్యలు సర్టెన్ స్టేజీకి, సర్టెన్ కౌంట్‌కు వచ్చిన తర్వాత ఒక్కసారిగా తెల్లమచ్చ వంటి డిసీజ్ వచ్చినట్లయితే రైతులు పూర్తిగా నష్టపోయే పరిస్థితి వుంది. అలాంటి పరిస్థితుల్లో పూర్తిగా నష్టపోయి చాలామంది రైతులు తిండికి కూడా లేని పరిస్థితుల్లో వున్నారు. ఈ అక్వాకల్చర్‌నే పూర్తిగా నమ్ముకుని, వివిధ రకాలుగా పెట్టుబడులు పెట్టి నష్టపోయిన రైతులను ఏ రకంగా ఆదుకోవాలో ఆలోచించాలి . ఈవిధంగా నష్టపోయిన రైతులకు ఇన్సూరెన్స్ సదుపాయాన్ని కల్పించి, అది అమలు చేయడానికి అవకాశం వుండే విధంగా ఏర్పాట్లు చేయాలని మంత్రివర్యులను కోరుతున్నాను.

అదేవిధంగా శిస్తు విషయానికి వస్తే అక్వాకల్చర్ రైతులు ఎకరానికి రూ.500లు చెల్లిస్తున్నారు. షోర్ డెవలప్‌మెంట్ క్రింద గుర్తించబడిన భూమిలో రైతులు అక్వాకల్చర్‌ను సాగుచేస్తున్నారు. వారికి ఆ భూమికి సంబంధించి పట్టాలు ఇచ్చి , ప్రభుత్వపరంగా కాని, కోఆపరేటివ్ సొసైటీల ద్వారా కాని లోనింగ్ ఫెసిలిటీని కల్పించి వారిని ఆదుకోవడానికి ప్రభుత్వం ముందుకు వచ్చి వారికి గుర్తింపు రైట్స్‌ను కల్పించవలసిందిగా కోరుతున్నాను. గత పది సంవత్సరాలుగా రైతులు ఈ అక్వాకల్చర్‌ను సాగు చేస్తున్నప్పటికీ వారు పూర్తిగా కోలుకోలేని పరిస్థితుల్లో వున్నారు. దీనిమీద మనకు ప్రతి సంవత్సరం రూ.1500కోట్ల వరకు ఫారెన్ ఎక్స్ఛేంజ్ వస్తోంది. ఈ అక్వాకల్చర్‌ను ప్రోత్సహించి, రైతులు పండించిన పంటకు సరైన ధరలు లభించే విధంగా ఏవిధమైన నిర్ణయాలు తీసుకోవాలో ఆలోచించవలసిన అవసరం వుంది. ఇంతకుముందు కేంద్రంలో వేణుగోపాలాచారి మంత్రిగా వున్నపుడు ఈవిషయంపై ఒక కమిటీని వేయడం జరిగింది. అంబటి బ్రాహ్మణయ్య గారిని ఆ కమిటీకి ఛైర్మన్‌గా చేసి ఒక రిపోర్టును కూడా తయారుచేయడం జరిగింది. ఈవిషయంపై కూలంకషంగా చర్చించి అక్వాకల్చర్ రైతులకు ఏ రకమైన విధానాన్ని కల్పించాలో ఆలోచన చేసి, రూపకల్పన చేస్తే బాగుంటుందని నేను గౌరవ మంత్రివర్యులకు విన్నవిస్తున్నాను.

అక్వాకల్చర్ రైతులు ఈనాడు పూర్తిగా నష్టపోయారు. ఈ పరిశ్రమను ప్రోత్సహించి రైతులను ఆదుకోవాలసిన అవసరం వుంది. ఈ పరిశ్రమను ప్రోత్సహించడానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల గురించి గౌరవ మంత్రివర్యులు ఇంతకుముందు చెప్పారు. ఈ అక్వాకల్చర్ పరిస్థితిని ఇంకా మెరుగుపరచేందుకు అవసరమైతే ఒక కమిటీని వేసి, అందులో అనుభవజ్ఞులైన

రైతులను మెంబర్స్‌గా వేసి, వారు సమగ్రంగా అధ్యయనం చేసిన తర్వాత ఒక రిపోర్టు తెప్పించుకుని, దానికి అనుగుణంగా చర్యలు తీసుకుంటే బాగుంటుంది. అక్వాకల్చర్ రైతులను ఆదుకోవడానికి ఆర్థికంగా వారికి అవసరమైన నిధులను సమకూర్చేందుకు, ఇన్సూరెన్స్ సదుపాయాన్ని కల్పించేందుకు ఏవిధంగా నిర్ణయాలు తీసుకుంటే బాగుంటుందో ఆలోచించవలసిందిగా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ ఎన్.నరసింహారావు(బందరు)ః అధ్యక్షా, ఈ అక్వాకల్చర్ తడా నుంచి ఎచ్చర్ల వరకు ఉన్న మాట వాస్తవం . దీని సాగులో కొంతమంది రైతులు నష్టపోయిన విషయం కూడా వాస్తవమే. అక్వాకల్చర్‌కు ఇన్సూరెన్స్ సదుపాయాన్ని వర్తింపజేసేందుకు నాబార్డు వారితో చర్చించి తగు చర్యలు తీసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాము. అదేవిధంగా సభ్యులు సీడ్ గురించి చెప్పడం జరిగింది. ఈ సీడ్‌కు సంబంధించి ప్రైవేట్ హేచరీస్ వాళ్లు తమకు ఇష్టం వచ్చినట్లుగా టైగర్ రొయ్యల పిల్లలు కాకుండా ఏదో ఒక విధంగా సీడ్ ఇస్తున్నారు. ఈవిషయానికి సంబంధించి ఇప్పుడు జరుగుతున్నటువంటి శాసనసభ సమావేశాల సమయంలోనే ఒక సీడ్ యాక్ట్‌ను తయారుచేసి ప్రవేశపెట్టడం జరుగుతుంది. సీడ్ సప్లై చేసిన తర్వాత ఆ సీడ్ వల్ల ఎక్కడైతే అక్వాకల్చర్ దెబ్బతింటుందో, నష్టపోయిన రైతులకు ఆ సీడ్ సప్లై చేసిన వారి నుంచే నష్టాన్ని రికవరీ చేసి ఇచ్చే విధంగా ఒక యాక్ట్‌ను తీసుకరావడం జరుగుతుంది. ఈ అక్వాకల్చర్ రైతులను అభివృద్ధి చేసేందుకు అక్వా క్లబ్స్‌ను ఏర్పాటు చేసి, వాటి ద్వారా పరిస్థితులను ఎప్పటికపుడు అవగాహన చేసుకుని, ఏదైనా ఒక ఫీల్డ్‌లో రొయ్యలు డిసీజ్ వల్ల దెబ్బతింటే దాన్ని ఏరకంగా అడ్డుకోవాలనే విధానం గురించి మిగిలిన రైతులను మోటివేట్ చేయడం జరుగుతుంది. ఎకరానికి రూ.500లు శిస్తు కడుతున్న రైతులకు పట్టాలు ఇవ్వాలని సభ్యులు అడిగారు. పట్టాలు రెవెన్యూ డిపార్టుమెంట్ ఇవ్వవలసి వుంటుంది. అదేవిధంగా డ్రెయినేజి సిస్టంను ఇంప్రూవ్ చేయాలని సభ్యులు కోరడం జరిగింది. రొయ్యల ఎగుమతి ద్వారా మన రాష్ట్రానికి సుమారుగా రూ.2 వేల కోట్ల ఫారెన్ ఎక్స్ఛేంజ్ వస్తోందని తెలియజేసుకుంటూ, ఇంకా ఏవైనా సూచనలుంటే ఇవ్వాలని సభ్యులను కోరుతున్నాను. సభ్యులు ఇచ్చిన సూచనలను అమలుచేసేందుకు ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ కాగిత వెంకట్రావుః అక్వాకల్చర్‌ను సాగుచేసే రైతులకు లోనింగ్ ఫెసిలిటీస్ కల్పించవలసిందిగా మంత్రివర్యులను కోరుతున్నాను. ఎందుకుంటే అక్వాకల్చర్ సాగుచేసే రైతులకు ప్రైవేట్‌వాళ్లు అప్పులు ఇచ్చే పరిస్థితులు లేవు. ప్రభుత్వపరంగా ఎటువంటి రుణ సదుపాయం లేకపోవడం వల్ల రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కావున ఈ రైతులకు లోనింగ్ ఫెసిలిటీస్ కల్పించి, షోర్ ఏరియాలో సాగుచేస్తున్న రైతులకు పట్టాలు ఇచ్చే విషయాన్ని రెవెన్యూ డిపార్టుమెంటుకు రెఫర్ చేసి, ఆ రైతులకు పట్టా రైట్స్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. గతంలో అక్వాకల్చర్‌కు సంబంధించి రిపోర్ట్సు వున్నాయి. అదేవిధంగా కలెక్టర్స్ రిపోర్టులు కూడా వున్నాయి. కావున వీటన్నింటినీ పరిశీలించి, అక్వాకల్చర్ రైతులను ఆదుకోవడానికి తగు చర్యలు తీసుకోవాలని మంత్రి వర్యులను కోరుతున్నాను.

శ్రీ ఎం .అనంతవర్మ(బాపట్ల)ః అధ్యక్షా, మన రాష్ట్రంలో కోస్తా ప్రాంతంలోగాని, ఇతర ప్రాంతాల్లోగాని సముద్రపు నీరు, ఉప్పునీరు ఎక్కడైతే లభ్యమవుతున్నాయో అక్కడ అత్యధిక స్థాయిలో ఈ అక్వాకల్చర్ అభివృద్ధి అవుతోంది. ఈ రొయ్యల పెంపకం వల్ల మన రాష్ట్రానికి గాని, మన దేశానికి గాని ఎన్నో వేల కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యం లభిస్తోంది. కొన్ని వేల మందికి డైరెక్ట్‌గానో, ఇన్‌డైరెక్ట్‌గానో ఈ అక్వాకల్చర్ మూలంగా ఉపాధి అవకాశాలు లభిస్తున్న విషయం మనకందరికీ తెలుసు. అక్వాకల్చర్ సంక్షోభంలో పడినపుడు ప్రతి దశలో మన ప్రభుత్వం ఈ పరిశ్రమను ఎన్ని రకాలుగా ప్రోత్సహించిందో కూడా మనకు తెలుసు. అయినప్పటికీ అక్వా రైతులు ఎన్ని ఇబ్బందులు పడుతున్నారో మనకందరికీ తెలుసు. ఈసందర్భంగా నేను సూచిస్తున్నది, సభా దృష్టికి తీసుకున్న విషయం ఏమంటే గతంలో ఈ అక్వాకల్చర్ రంగాన్ని వ్యవసాయరంగముగా పరిగణించడానికి ప్రతిపాదనలు పంపడం జరిగింది. ఆ విషయం ఎంతవరకు వచ్చిందో తెలియదు. దీన్ని వ్యవసాయరంగముగా గుర్తించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రివర్యులను కోరుతున్నాను. ఏరకంగా అయితే వ్యవసాయోత్పత్తులను రైతులు

మార్కెట్‌యార్డులో స్టాక్ చేసుకుని, సరైన ధర వచ్చినపుడు అమ్ముకోవడానికి అవకాశం వుందో, అదేవిధంగా ఈ అక్వాకల్చర్ రైతులు తమ ఉత్పత్తిని కోల్డ్‌స్టోరేజ్ ప్లాంటులో స్టాక్ చేసుకుని మంచి ధర వచ్చినపుడు అమ్ముకోవడానికి అవకాశం వుండే విధంగా చర్యలు తీసుకుంటారా? ఏవిధంగా నైతే వ్యవసాయం చేసుకునే రైతులకు క్రాప్ లోన్లు ప్రభుత్వపరంగా ఇస్తున్నారో, అదేవిధంగా అక్వాకల్చర్ రైతులకు కూడా ప్రైవేట్‌పరంగాగాని, ప్రభుత్వ పరంగా గాని క్రాప్ లోన్స్ ఫెసిలిటీని ప్రత్యేకంగా నాలుగైదు మాసాలకు క్రియేట్ చేస్తే బాగుంటుందని నేను సూచిస్తున్నాను. అక్వాకల్చర్ రైతులకు ఇన్సూరెన్స్ పథకాన్ని వర్తింపజేసే విషయం గురించి ఆలోచించాలి. ఈ అక్వాకల్చర్‌ను సాగుచేసే రైతులందరికీ అవసరమైన సదుపాయాలను కల్పించి వారిని ఆదుకోవలసిందిగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను .

శ్రీ కె.ఆర్.సురేశ్‌రెడ్డిః అధ్యక్షా, ఈ అక్వాకల్చర్‌ను ప్రోత్సహించడానికి ఏవిధంగానైతే వ్యవసాయ రంగానికి సబ్సిడీ క్రింద పవర్ కనెక్షన్స్ ఇస్తున్నారో అదేవిధంగా ఈ అక్వాకల్చర్‌ను సాగుచేసే రైతులందరికీ కూడా సబ్సిడీతో కరెంట్ కనెక్షన్స్ ఇచ్చే ప్రతిపాదన ఏదైనా వుందా? వుంటే ఎంతవరకు ఆ పనిని పూర్తి చేశారు?

రెండవదేమంటే, కోల్డ్‌స్టోరేజ్ ఫెసిలిటీస్‌ను మార్కెట్ ప్రాంతాల్లోగాని, అవసరమైన ప్రాంతాల్లో ప్రొవైడ్ చేయడానికి ఎవరైనా ముందుకువస్తే, వారికి సబ్సిడీ ఇచ్చి ప్రోత్సహించడానికి మీరేమైనా చర్యలు తీసుకుంటున్నారా? మరొక విషయమేమంటే, ఈ అక్వాకల్చర్‌ను సాగు చేసే వారంతా చాలా వరకు చిన్నరైతులు. *వీరికి కోఆపరేటివ్ సొసైటీల నుంచి*, జాతీయ బ్యాంకుల నుంచి గాని రుణ సదుపాయం కల్పించడానికి ప్రత్యేకమైన యాక్షన్ ప్లాన్‌ను ప్రభుత్వం తరపున రెడీ చేశారా? దయచేసి తెలియజేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ.10.50

శ్రీ కె.హరిబాబు(విశాఖపట్నం): ఈ రోజు రొయ్యల సాగులో ప్రధానంగా ఉన్న సమస్య ఏమిటంటె, చెరువులలో రొయ్యల పిల్లలను వేయడం. సహజసిద్ధంగా ఉన్న సముద్రంలోని సీడ్స్‌ను చెరువులలో వేయడం వలన ఈ విత్తనాల కొరత ఏర్పడుతుంది. అందువల్ల సముద్రంలో సహజసిద్ధంగా పడవలలో వెళ్లి మత్స్య సంపదను వేటాడే మత్స్యకారులకు మత్స్యసంపద దొరకడం లేదు . ఆ విధంగా మత్స్యకారులు నష్టపోతున్నారు. దానిని దృష్టిలో పెట్టుకొని హ్యాచరీస్ ద్వారా ఉత్పత్తి అయ్యే విత్తనాలను ఆక్వాకల్చర్ రొయ్యల సాగులో ఉపయోగించే విధంగా చర్యలు తీసుకోవడానికి పభుత్వం ఏమి ప్రయత్నం చేస్తుంది?

శ్రీ వనమాడి వెంకటేశ్వరరావు(కాకినాడ): అధ్యక్షా, ఈ రోజు ఆక్వాకల్చర్‌ను అగ్రికల్చర్ టారిఫ్‌లోకి తీసుకువచ్చి పవర్ టారిఫ్‌లాగే ఇన్‌కమ్‌టాక్స్ కట్టించుకుంటున్నారు. రొయ్యలకు, చేపలకు సంబంధించి టాక్స్ రిబేట్ ఏమైనా ఉందా? ఇన్స్యూరెన్సు గురించి చర్య తీసుకుంటామని చెప్పారు. కాని దానిని పక్కాగా ఇంప్లిమెంట్ చేస్తామని చెప్పడం లేదు. ఇన్స్యూరెన్సు కంపెనీ నుంచి రిబేటు ఇప్పించే విధంగా మంత్రిగారు హామీ ఇవ్వాలని కోరుతున్నానను. వీటికి సంబంధించిన అన్ని రిబేట్లు ఇవ్వాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్.నరసింహరావుః గౌరవ సభ్యులు మాట్లాడుతూ లోన్ ఫెసిలిటీ క్రియేట్ చేయమని చెప్పడం జరిగింది. యాక్చువల్‌గా కావాలనే అక్కడ ఉన్న పిఏసిఎస్ ద్వారా కాని, జిల్లా సొసైటీల ద్వారా , ఎంపెడా ద్వారా కాని కమర్షియల్ బ్యాంక్స్

ద్వారా కాని చాలా వరకు వారికి కావలసిన గైడ్‌లైన్సులో ఉన్న పొలాలకు, లోన్సు తీసుకోవడం జరుగుతుంది. అలాగే ఎంపెడా వారు కొంత సబ్సిడీ ఇవ్వడం జరిగింది. అలాగే కోల్డ్ స్టోరేజ్‌లో స్టోర్ చేసుకోవాలంటే , ఏర్పాటు చేసుకోవచ్చు. ఇండివిడ్యువల్‌గా పండించుకునే పంటను దాచుకొని, మరల దానిని దాచుకొని రేటు వచ్చిన తరువాత అమ్ముకోవడానికి రైతులెవరు ముందుకు రావడం లేదు. కోల్డ్ స్టోరేజ్ కట్టుకోవాలంటే సబ్సిడీతో ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది. ఇన్స్యూరెన్సు విషయం నాబార్డు వారితో మాట్లాడి ఇన్స్యూరెన్సు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. సెంట్రల్ గవర్నమెంట్ కూడా దీనికి చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. కరెంట్ సబ్సిడీ విధానం రొయ్యల చెరువులకు ఇవ్వడం లేదు. అది ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ వారితో మాట్లాడి అవకాశం ఉంటే ఇవ్వడానికి ప్రయత్నం చేస్తాము. సముద్రంలో సీడ్ పట్టడం వల్ల సముద్ర ఉత్పత్తులు తగ్గేమాట నిజం . గ్రామాలలో ఉన్న ఫిషర్‌మెన్ సముద్రంలో సీడ్ పట్టవద్దని, మత్స్య సంపద తగ్గిపోతుందని చెప్పడం జరుగుతుంది. ప్రయివేటు హాచరీలలో ఉన్నవారు మంచి సీడ్ ఇవ్వాలని, వారి మీద ప్రెజర్ తీసుకురావడం జరుగుతుంది. రైతులు నష్టపోయినట్లయితే , సీడ్ వల్ల వచ్చిన నష్టాన్ని హాచరీస్ వారు భరించాలనే పరిస్థితిలో చెప్పడం జరుగుతుంది. ఆ విధంగా ఒక యాక్టు కూడా తీసుకురావడం జరుగుతుంది. ఇన్‌కంటాక్స్ విషయం సెంట్రల్ గవర్నమెంట్ పరిధి క్రిందకు వస్తుంది. కాబట్టి వారితో మాట్లాడి రిబేటు ఇప్పించడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ కాగిత వెంకట్రావ్: మంత్రివర్యులు సబ్సిడీ ఇస్తామన్నారు. కాని సబ్సిడీ మాత్రం చిన్నసన్నకారు రైతులకు లభ్యం కావడం లేదు. వారికి ఎంపెడా నుంచి సబ్సిడీ ఇవ్వడానికి తగు సూచనలు ఇవ్వాలని మంత్రిగారిని కోరుతున్నాను.

Chairman: Appointment of Vidya Volenteers in Medak District.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, రాష్ట్రంలోని పాఠశాలలో జరుగుతున్న ఎన్‌రోల్‌మెంట్, రిటెన్షన్‌ను దృష్టిలో పెట్టుకొని విద్యా వాలంటీర్ల వ్యవస్థను గత సంవత్సరం నుంచి ఏర్పాడు చేయడం జరిగింది. 1998-99లో దాదాపు 34,170మంది విద్యా వాలంటీర్లను విద్యా కమిటీల ద్వారా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంవత్సరం కూడా ఆ స్కీమ్ ను కొనిసాగిస్తూ యాభై వేల విద్యా వాలంటీర్ల నియామకం చేయటానికి విద్యా కమిటీలకు అవకాశం కల్పించడం జరిగింది. అందులో ఇప్పటివరకు 36,997మంది విద్యా వాలంటీర్ల నియామకం చేసినట్లుగా 21 జిల్లాల నుంచి సమాచారం అందింది. ప్రత్యేకంగా మెదక్, శ్రీకాకుళం, ప్రకాశం జిల్లాలలో ఈ విద్యా వాలంటీర్ల నియామకం సేరియస్ స్టేజిలలో ఉంది. మెదక్‌లో 1647మంది విద్యా వాలంటీర్లను ఐడెంటిఫై చేయడం జరిగింది. విద్యాకమిటీలు ఎంపిక చేసుకున్న విద్యా వాలంటీర్లకు కలెక్టరుగారు అనుమతి కూడా ఇచ్చారు. వారు వచ్చే రెండు, మూడు రోజులలో విద్యా కమిటీల ద్వారా పాఠశాలలో పనిచేయడానికి అనుమతి ఇవ్వడం జరుగుతుందని మీ ద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీ పి.కిష్టారెడ్డి(కల్వకుర్తి): అధ్యక్షా, ప్రభుత్వానికి ఎడ్యుకేషన్ పైన చాలా చిత్తశుద్ధి ఉంది. మారుమూల ప్రాంతాలకు విద్యను వ్యాపింప చేసే ఉద్దేశ్యంతో ముందుకు పోతుంది. రాష్ట్రంలోనే మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాలు లిట్రసీలో వెనుకబడి ఉన్నాయి. ఎడ్యుకేషన్ మినిస్టరుగారు నారాయణఖేడ్ వచ్చినప్పుడు వారి దృష్టికి కూడా తేవడం జరిగింది. నూటికి తొంబై శాతం వేకెన్సీలు మా ప్రాంతంలో ఉన్నాయని డిసెంబర్ 12 న వారి దృష్టికి తేవడం జరిగింది. ఈ ప్రాంతంలో విద్యా వాలంటీర్ల అవసరం ఎంతైనా ఉందని, ఆ విధంగా టాప్ ప్రియారిటీ ఇచ్చి విద్యా వాలంటీర్లను నియమించాలని చెప్పడం జరిగింది.కాని ఈ రోజు ఫిబ్రవరి 16వ తేది అయినప్పటికి కూడా విద్యా వాలంటీర్ల నియామకం జరగలేదు. 19 జిల్లాలలో విద్యా వాలంటీర్లు పనిచేస్తున్నప్పటికీ మెదక్ జిల్లాలో మాత్రం అపాయింట్‌మెంట్ జరుగలేదు. ఈ రోజు విద్యార్థులు విద్య నేర్చుకోవడానికి టీచర్స్ లేక చాలా ఇబ్బంది పడుతు న్నారు. విద్యా వాలంటీర్లకు జనవరి 18నాడు ఇంటర్వ్యూ చేసి, సెలెక్ట్ చేసి, విద్యా కమిటీ ఛైర్మన్లకు పంపినప్పటికీ, ఈ రోజు వరకు వారిని అపాయింట్‌మెంట్ చేయడం జరగలేదు. అంటే ఎంత చిత్తశుద్ధి ఉందో మంత్రిగారు

చెబితే బాగుంటుంది. మెదక్ జిల్లా చాలా వెనుకబడ్డ ప్రాంతం . మాజిల్లాకు హయ్యర్ ఎడ్యుకేషన్ మంత్రిగారున్నారు. వారికి కూడా బాగా తెలుసు, మాది చాలా వెనుకబడ్డ ప్రాంతమని. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని విద్యా వాలంటీర్లను త్వరగా అపాయింట్ చేయాలి. ఎన్ని రోజులలో ఈ వాలంటీర్లను అపాయింట్ చేసి ఆర్డర్సు ఇచ్చి, వారి ద్వారా విద్య చెప్పిస్తారు? విద్యలో వెనుకబడ్డ జిల్లాలైన మెదక్, మహబూబ్‌నగర్‌లలో శ్రద్ధ తీసుకోకపోతే వందశాతం విద్య ఎక్కడ పూర్తి అవుతుంది? అందువల్ల వాలంటీర్లను అపాయింట్ చేస్తే బాగుంటుంది. ఎగ్జామ్స్ దగ్గరపడుతున్నాయని, పోర్షన్ కంప్లీట్ కావలసిన అవసరం ఉందని, విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. వారు స్ట్రైక్ కూడా చేస్తున్నారు. ప్రభుత్వం, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. సెలక్ట్ అయిన వాలంటీర్లకు వెంటనే ఆర్డర్సు ఇప్పించాలని కోరుతున్నాను. చాలామంది విద్యార్థులు చదువు లేక రోడ్డుపైన తిరుగుతున్నారు. కాబట్టి ఎన్ని రోజులలో వాలంటీర్లను అపాయింట్ చేసుకొనే కార్యక్రమం ప్రారంభిస్తారు?

## 2. మెదక్‌జిల్లాలో విద్యా వాలంటీర్ల నియామకం గురించి

డా. ఎమ్.తిప్పేస్వామిః అధ్యక్షా, ఒక ముఖ్యమైన విషయాన్ని ఈ సభ దృష్టికి తేవాలని కోరుతున్నాను. విద్యావాలంటీర్ల అపాయింట్ చేయమని ప్రభుత్వం జి.ఒ.. ఇచ్చింది. వాలంటీర్లను అపాయింట్ చేస్తున్నారు. దానిలో ఎస్‌సిలకు, ఎస్‌టిలకు, బిసిలకు రిజర్వేషన్ ఇంప్లిమెంట్ చేయాలనే నిబంధన లేకపోవడం వల్ల వేలాదిమంది నిరుద్యోగ యువతీ యువకులు ఉద్యోగావకాశాలు కోల్పోతున్నారు. మహిళలకు మాత్రమే రిజర్వేషన్ ఉంది. అందువల్ల మా వర్గాలకు చాలా అన్యాయం జరుగుతుంది.

ఉ.11.00

విద్యా వాలంటీర్లు నియామకంలో వెంటనే – తప్పకుండా రూలు ఆఫ్ రిజర్వేషన్స్‌ను అమలు చేయాలని కోరుచున్నాను .

శ్రీ కడియం శ్రీహరి :– 2000 – 2001 సంవత్సరానికి గాను రాష్ట్రవ్యాప్తంగా 50 వేల విద్యా వాలంటీర్లను నియామకం చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది . అందులో భాగంగా మిగతా జిల్లాలలో అక్షరాస్యతను దృష్టిలోపెట్టుకుని, అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఎలొకేషన్‌చేయడం జరిగింది . మెదక్ జిల్లాలో సుమారు 2,250 విద్యా వాలంటీర్లను నియామకం చేయడానికి అవకాశం కల్పించడం జరిగింది . స్కూలు ఎడ్యుకేషన్ కమిటీల్లో కూడా ఎం .ఇ .వొ . గారు ఎంపిక చేసి ఎప్రూవల్‌కు పంపించారు . నిన్న కలక్టరుగారు అన్ని స్కూల్ ఎడ్యుకేషన్ వాలంటీర్సుకు సంబంధించిన నియామకాలను ఎప్రూవ్ చేసి, తిరిగి పంపించారు . ఖచ్చితంగా 24 వ తేదీలోపల మొత్తం జిల్లాలలో అందరికి అందే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియచేసుకుంటున్నాను . 50 వేల విద్యా వాలంటర్సు నియామకంలో రూలు ఆఫ్ రిజర్వేషన్ పాటించడం లేదని శ్రీ తిప్పేస్వామిగారు అడిగారు . ఏది అయితే స్కూలు ఎడ్యుకేషన్ కమి టి ఎంపిక చేసిందో ఆ ఎంపికను కలక్టరుగారు ఎప్రూవ్ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నాము . కలక్టరుగారు జిల్లాను ఒక యూనిట్‌గా తీసుకుని, విద్యా వాలంటీర్లను ఎప్రూవ్ చేసేటప్పుడు, ఓవర్‌ఆల్ రూలు ఆఫ్ రిజర్వేషన్ చూసి ఎప్రూవ్ చేయాలని మాత్రం గైడ్‌లైన్స్ ఇచ్చాము . డీటేన్స్ కావాలంటె, జిల్లాలవారీగా బ్రేకప్‌తో సహా గౌరవసభ్యులకు తెలియచేస్తాను .

శ్రీ ఎన్ . రఘువీరారెడ్డి :– అధ్యక్షా, మంత్రిగారిని శ్రీ తిప్పేస్వామిగారు చాలా స్పష్టంగా రూలు ఆఫ్ రిజర్వేషన్ నిబంధన వుందాయని అడిగారు . ఖచ్చితంగా ఎస్‌సి . ఎస్‌టి . బిసి . ఫిజికల్లి హాండిక్యాప్డ్, మహిళలకు అందులో

రూలు ఆఫ్ రిజర్వేషన్ వుండాలి . ఆ విధంగా లేదు . సభను తప్పుదోవ పట్టిస్తున్నారు . చేయాలని నిర్దుష్టంగా చెప్పాలి కదా? ఈరోజు విద్యావాలంటీర్లను అలాగే లెక్చరర్సును ప్రభుత్వం కాంట్రాక్టుపై నియమిస్తున్నారు . లక్షల ఉద్యోగాలను అనగారినిన వర్గాలకు లేకుండా చేస్తున్నారు . అందుకు ప్రభుత్వం బాధ్యత వహించవలసి వుంటుంది . జరిగిన తప్పు జరిగింది – నెక్స్టు అయినా సరిదిద్దుకుంటాము అని చెప్పాలి . విద్యావాలంటీర్సులలో ఎన్నో అవకతవకలు జరుగుతున్నాయి . సంతకం రాని వారు కూడా ఛైర్మన్లు అవుతున్నారు . నేను వారిని ఇన్‌సల్టు చేయడం కాదు . అలాంటివారిని సెలక్టు చేశారు . బి.ఏ, బిఎస్‌సి, ఇంటర్, 10 తరగతి చదివిన వారు వున్నారు . డిగ్రీ చదివినవారికి ఇవ్వడం లేదు . ఊరిలో వున్నవారికి ఇవ్వకుండా, ప్రక్కన వున్న ఊరిలో వున్న 10వ తరగతి ఫెయిల్ అయిన వారికి ఇచ్చారు ఇలా చాలా జరిగాయి . ఈవిధంగా చేసుకుంటూ పోతే, విద్యా ప్రమాణాలు ఏమవుతాయి? విద్యా వాలంటీర్ల విధానం నిరుద్యోగులలో నిరాశను కల్పించింది . విద్యా ప్రమాణాలు సర్వనాశనం చేసే విధంగా వుంది .అందువల్ల సోషల్ సెక్యూరిటి లేకుండా పోతున్నది . ఇందులో దళితులకు, బిసిలకు, ఎస్‌సిలకు,
ఎస్‌టిలకు మహిళలకు చాలా అన్యాయం జరిగింది . మంత్రిగారిని (స్టేట్‌గా అడుగుచున్నాను . దయచేసి, అది రెక్టిఫైచేస్తారా? ఖచ్చితంగా రూలు ఆఫ్ రిజర్వేషన్ పాటించాలని మీద్వారా అడుగుతున్నాను .

శ్రీ డి .ఎస్ . రెడ్యానాయక్ :- ఈ విద్యా వాలంటరీర్సు సెలెక్షన్స్‌లో రిజర్వేషన్ ఏమాత్రం పాటించడం లేదు . గౌరవ మంత్రిగారు ఏమన్నారంటె, జిల్లాను యూనిట్‌గా తీసుకుని, కలక్టరుగారిని స్క్రుటిని చేయాలని చెప్పామన్నారు . దాని వల్ల రిజర్వేషన్ అమలు జరగడం లేదు . విద్యాకమిటిలు రెకమండ్ చేసిన తరువాత ఎంఇవొ ద్వారా కలక్టరుకు పోయిన తరువాత, ఒక వేళ అప్రూవ్ అయిన తరువాత మళ్లి రిజర్వేషన్ అమలు చేయడానికి మళ్లీ నియామకాలు చేస్తారా? అట్లాచేయడానికి వీలు లేదు . కాబట్టి అటువంటప్పుడు రిజర్వేషన్ అమలు జరుగదు . ప్రభుత్వం తరపున ఏ నియామకం జరిగినా తప్పకుండా రిజర్వేషన్‌ను పాటించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది . 50 వేల మందిని విద్యావాలంటీర్లుగా నియమిస్తామని అంది . అందులో రిజర్వేషన్ అమలు చేయడం లేదు . అది అన్యాయం . వేలాది ఖాళీలు రాష్ట్రంలో వున్నాయి . 50 వేల వాలంటీర్సులో రిజర్వేషన్ అమలు చేయకపోతే ఎట్లా? అందుకోసం మండలాన్ని యూనిట్‌గా తీసుకుని ప్రతి స్కూలులో అమలు చేయాలి . అందుకు ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలి . ఏదైనా వుంటె, పున: వ్యవస్థీకరించి మళ్లీ ఆర్డర్ తీసుకుని, ఎస్‌సి, ఎస్‌టి, బిసి , మహిళలు రిజర్వేషన్ ఇచ్చి న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది . ఖచ్చితంగా అమలు చేయవలసిన అవసరం వుందని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను .

శ్రీ ఎ. విఠల్ రెడ్డి (రామాయంపేట్):- మెదక్ జిల్లాలో సుమారు 2,250 విద్యావాలంటీర్లను సెలెక్టు చేసే అవకాశం కల్పించారని అన్నారు . దీంట్లో 1647 మందిని సెలెక్టు చేసినట్లు చెప్పారు . ఇంకా 600 మందిని చేయాల్సిన అవసరం వుంది . డిఎస్‌సిలో కూడా ఎస్‌సి . ఎస్‌టి ల గురించి సెలెక్షన్ అయినప్పుడు367 మందిని సెలెక్టు చేయలేదు . ఈ విధంగా సుమారు వేయి టీచర్లు తక్కువగా వున్నారు మెదక్‌లో . వెంటనే ఇంకా 600 మంది విద్యావాలంటీర్లను సెలెక్టు చేసుకోవడానికి చర్యలు తీసుకోవాలి . మెదక్ జిల్లాలో అందరిని నియమించే విధంగా చర్యలు తీసుకోవలని మీద్వారా మంత్రిగారిని కోరుచున్నాను .

శ్రీ కడియం శ్రీహరి :- విద్యా వాలంటీర్ల నియామకం ప్రభుత్వ పరంగా చేయడం లేదు . విద్యా కమిటిలు మాత్రమే విద్యా వాలంటీర్లను నియామకం చేసుకుంటున్నాయి . ఆ విద్యా కమిటిలకు మాత్రం ప్రభుత్వ పరంగా కొంత ఆర్థిక సహాయం చేస్తున్నాము . దాని నుంచి వారికి కొంత ఆనరోరియం పే చేస్తున్నారు . ప్రభుత్వ పరంగా నియామకం చేయనప్పుడు రూలు ఆఫ్ రిజర్వేషన్ ఇంప్లిమెంటు చేయడాటనికి ఇన్‌సిస్టు చేయడానికి అవకాశం లేదు .

అయితే, 50 వేల మంది విద్యా వాలంటీర్ల నియామకం జరిగినప్పుడు వారికి కూడా సరైన – ప్రపోర్షనేట్‌గా రిప్రజెంటేషన్ రావాలని ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం విద్యా కమిటిలకు కొన్ని గైడ్‌లైన్సు ఇవ్వడం జరిగింది . వాటిలో ఎడ్యుకేషన్ క్వాలిఫికేషన్ ఈక్వల్‌గా లేనప్పుడు అక్కడ ఎస్‌సి, ఎస్‌టి, బిసి , మహిళలకు ప్రిఫరెన్సు ఇవ్వాలని చెప్పాము . అంతేకాకుండా, కలక్టరుగారు ఎప్రూవ్ చేసేటప్పుడు టోటల్‌గా, టెంటేటివ్‌గా రిజర్వేషన్‌కు సంబంధించి అమలు జరిగిందా లేదాయని చూడాలని చెప్పారు . శ్రీ రెడ్యానాయక్‌గారు చెప్పినట్లుగా జిల్లా యూనిట్‌గా కాకుండా మండలాన్ని యూనిట్‌గా తీసుకోవాలని అన్నారు . ఇది చాలా మంచి సలహా . తప్పకుండా పాటిస్తాము .

శ్రీ మతి కె . సురేఖ (శాయంపేట):- మంత్రిగారు మాట్లాడుతూ, విద్యా కమిటి ఛైర్మన్‌గా బాధ్యతలు అప్పచెపుతున్నారు . ఇప్పుడు శ్రీ రఘువీరారెడ్డిగారు చెప్పినట్లు క్వాలిఫికేషన్‌కు సంబంధించి తక్కువ క్వాలిఫికేషన్ వారిని ఎంపిక చేస్తున్నారు . ఎక్కువ క్వాలిఫికేషన్ వారికి ఇవ్వడం లేదు . అటువంటి ఇన్‌సిడెంట్సు చాలా వున్నాయి . అటువంటి వాటికి ఒకవేళ పిటిషన్ ఇస్తే ఎంక్వయిరీ చేస్తే చర్య తీసుకుంటె, ఎవరి మీద చర్య తీసుకుంటారు? సంబంధిత ఎంఇవోలను బాధ్యత చేస్తారా? కొన్ని చోట్ల అధికార పార్టీకి చెందిన ఛైర్మన్లు వున్నారు . ఎంఇవోలు పై ఒత్తిడి తెచ్చి క్వాలిఫికేషన్స్ లేనివారికి కూడా అప్పాయింటుమెంటు ఆర్డర్స్ ఇప్పిస్తున్నారు . అధికారులను బాధ్యులుగా చేస్తే ఇటువంటి అవకతవకు జరుగకుండా వుంటుంది . కాబట్టి ఎవరిమీద చర్య తీసుకుంటారో సభాముఖంగా చెపితే బాగుంటుంది .

శ్రీ కడియం శ్రీ హరి :- స్పెసిఫిక్‌గా ఏమైనా వుంటె మా దృష్టికి తెస్తే ఎంక్వయిరి చేసి బాధ్యులపై తప్పకుండా చర్య తీసుకుంటాము .

ఉ.11.10

శ్రీ కడియం శ్రీహరిః బాధ్యులు అంటే ఎవరు? ఎంక్వయిరీలో తేలాలి కదా? నేనెట్లా డిసైడ్ చేస్తాను?

డా. పి. శంకర రావుః ఎవరు రెస్పాన్సిబుల్ అవుతారు? ఎవరి మీద చర్య తీసుకుంటారు?

శ్రీ కడియం శ్రీహరిః దయచేసి వినండి.

డా. పి. శంకర రావుః అధికారులకు బాధ్యత అప్పగించాలి. అవకతవకలు జరగకుండా పూర్తి బాధ్యత వారికి ఇవ్వాలి. నాన్ అఫిషియల్స్ మీద ఎవరు చర్యలు తీసుకుంటారు? ఎవరిమీదయినా బాధ్యత ఫిక్స్‌అప్ చెయ్యాలి. ఛైర్మన్ కల్పించుకోరాదు.

శ్రీ కడియం శ్రీహరిః స్పెసిఫిక్‌గా విద్యావాలంటీర్స్ నియామకాలకు సంబంధించిన ఆదేశాలను ఎవరయినా ఉల్లంఘిస్తే, ఆ విషయం కంప్లయింట్ చేస్తే చర్య తీసుకుంటాము.

డా. పి. శంకర రావుః అధికారుల మీద రెస్పాన్సిబిలిటీ ఫిక్స్‌అప్ చెయ్యండి.

శ్రీమతి కె. సురేఖః అధికారులను సస్పెండ్ చేస్తారా? ఛైర్మన్‌ని సస్పెండ్ చేస్తారా? ఎవరి మీద చర్య తీసుకుంటారు?

శ్రీ కడియం శ్రీహరిః ఏ ఇన్‌స్టిన్స్ లేకుండానే చర్యలు తీసుకోవాలా? అధ్యక్షా, వారి ప్రశ్న ఏమిటో చెప్పమనండి. సమాధానం చెబుతాను.

డా. పి. శంకర రావుః ఎంక్వయిరీ ఆఫీసర్ ఎవరు? రెస్పాన్సిబిలిటీ ఎవరి మీద ఫిక్స్‌అప్ చేస్తారు?

శ్రీమతి కె. సురేఖః అధికారులు బలి అవుతున్నారు. ఛైర్మన్ చేసే చర్యలకు అధికారులు బలి అవుతున్నారు.

శ్రీ పి. వేణుగోపాల రెడ్డి(రాయదుర్గ్)ః ఒకసారి ఛైర్మన్‌గా ఎన్నికయిన తరువాత అవకతవకలు జరిగితే అతని మీద చర్యలు తీసుకోడానికి మనకు పవర్స్ ఉన్నాయా?

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ః స్పెసిఫిక్ కేసు చెబుతున్నాను. మంత్రిగారు స్పెసిఫిక్ కేసు చెప్పమని అన్నారు. నా నియోజక వర్గంలో కొరివి– కొత్తూరు చింతపల్లిలొ విద్యా కమిటీ రికమెండ్ చేసిన వ్యక్తిని విద్యావాలంటీర్‌గా తీసుకోకుండా అక్కడి ఎం.ఇ.వొ వేరే వ్యక్తిని తీసుకున్నారు. విచారణ చేసి విద్యాకమిటీ రికమెండ్ చేసిన వ్యక్తిని తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ టి. జీవన్ రెడ్డి(జగిత్యాల)ః రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు గురించి చెబుతూ డిస్ట్రిక్ యూనిట్‌గా పెట్టుకుని జిల్లా కలెక్టర్ పర్స్యూ చేస్తున్నట్లు చెప్పారు. నాకు తెలిసినంత వరకూ, దళితులకు ఏ మేరకు రిజర్వేషన్ విధానం అమలు చేస్తున్నారు, బలహీన వర్గాలకు ఏ విధంగా అమలు చేస్తున్నారు అనేది చూస్తే, జిల్లా స్థాయిలో యూనిట్ చేసుకుంటే రిజర్వేషన్ విధానం అమలు చేసే అవకాశం లేదు. మండలాన్ని యూనిట్‌గా తీసుకుంటేనే రిజర్వేషన్ అమలు చేసే అవకాశం ఉంటుంది. మండలాన్ని యూనిట్‌గా పెట్టుకుని వెంటనే అమలు చేస్తే బాగుంటుంది.

శ్రీ ఎ. రామనారాయణ రెడ్డి(రాపూర్)ః మంత్రిగారు రూల్ ఆఫ్ రిజర్వేషన్ గురించి విద్యా కమిటీలకు కొన్ని గైడ్‌లైన్స్ ఇచ్చామని అన్నారు. విద్యా కమిటీ ఛైర్మన్ పదవిలో ఉండడం వల్ల రిజర్వేషన్ విధానం సక్రమంగా అమలు కావడం లేదనేది సభ దృష్టికి తేవలసిన అవసరం ఉంది. విద్యా వాలంటీర్స్ నియామకాలు ప్రతి జిల్లాలో కూడా దాదాపుగా పూర్తి కావచ్చింది. మండలాన్ని యూనిట్‌గా తీసుకుని లెక్క వేస్తే, ఎంత మంది దళితులకు, గిరిజనులకు, వికలాంగులకు, మైనారిటీలకు ప్రభుత్వం ఇచ్చిన గైడ్‌లైన్స్ ప్రకారం 80 వేల విద్యా వాలంటీర్స్‌లో ఇవ్వగలిగాము? స్పెసిఫిక్‌గా చెప్పవలసిన అవసరం ఉంది. మరొక స్పెసిఫిక్ కేసు మీ దృష్టికి తెస్తున్నాను. నెల్లూరు జిల్లాలో, రాపూరు నియోజక వర్గంలో, మనుగోలు హెడ్‌క్వార్టర్స్ ఉంది. జడ్.పి హైస్కూల్‌లో విద్యా వాలంటీర్స్ సెలెక్షన్‌లో విద్యా కమిటీ ఛైర్మన్ సరిత అనే బి.ఎస్‌సి గ్రాడ్యుయేట్‌ను సెలెక్ట్ చేస్తే, ఆమెను ప్రక్కకు పెట్టి డి.ఇ . వొ, ఎం.ఇ.వొ వేరే క్యాండిడేట్‌కు ఇవ్వడానికి ఆదేశాలు ఇచ్చారు. ఇది స్పెసిఫిక్ కేసు. ఇటువంటి తప్పులు జరిగితే వెంటనే సరిచేసి, డి.ఇ.వొలకు ఆదేశాలు ఇచ్చి, విద్యా కమిటీ సెలెక్ట్ చేసిన వారికే విద్యా వాలంటీర్ పోస్టు ఇప్పించే ప్రయత్నం చెయ్యాలి.

శ్రీ కడియం శ్రీహరిః గౌరవ సభ్యులు వేణుగోపాల రెడ్డిగారు మాట్లాడుతూ విద్యా కమిటీ అధ్యక్షులు పొరపాటు చేస్తే యాక్ట్‌లో రీకాల్ చేసే అవకాశం ఉందా అని అడిగారు. 1998 ఎడ్యుకేషన్ యాక్ట్‌లో రీకాల్‌కు ప్రొవిజన్ పెట్టాము. విద్యాకమిటీ అధ్యక్షులు పొరపాటు చేస్తే రీకాల్ చెయ్యవచ్చు. గవర్నమెంట్‌కు పవర్ ఉంది. రెడ్యానాయక్‌గారు, రామనారాయణ రెడ్డి గారు స్పెసిఫిక్ కేసెస్ గురించి చెప్పారు. ఆ వివరాలు తీసుకుని తగిన విచారణ చేయించి, గైడ్‌లైన్ ప్రకారం లేకపోతే రద్దు చేసి తప్పకుండా ఫర్దర్ యాక్షన్ తీసుకుంటాము. ఏ జిల్లాలో కానీ గైడ్‌లైన్స్‌కు భిన్నంగా ఎవరయినా నియామకాలు చేసి ఉంటే, స్పెసిఫిక్‌గా మా దృష్టికి తెస్తే, వాటి మీద చర్య తీసుకుంటాము. జీవన్ రెడ్డిగారు, రెడ్యానాయక్‌గారు జిల్లా యూనిట్‌గా కాకుండా మండలాన్ని యూనిట్‌గా తీసుకోవాలని అన్నారు. తప్పకుండా తదుపరి గైడ్‌లైన్స్‌లో వారి సజెషన్‌ను స్వీకరిస్తాము.

ఛైర్మన్‌: సభ టీ విరామానికి గాను సభను 15 నిమిషాల పాటు వాయిదా వేస్తున్నాను.

( సభ టీ విరామానికై గాను గం. 11.18 ని.లకు వాయిదా పడినది.)

...

THE HOUSE REASSEMBLED AT 11.38 A.M.
(SRI M.V.KRISHNA RAO IN THE CHAIR)

CHAIRMAN: The notices given under rule 304 have been postponed. Now, I request Sri B.Krishnaiah to move the Non Official Resolution.

## అనధికార తీర్మానం

## తెలుగుగంగ ప్రాజెక్టులో భాగమైన సోమశిల ప్రాజెక్టు క్రింది అన్ని పథకాలను, కాలువలను తక్షణం పూర్తి చేయుట గురించి.

SRI B.KRISHNAIAH: Mr.Chairman, I beg to move:

" That this House recommends to the Government to undertake urgent steps for the completion of all the schemes and canals under Teluguganga Project, particularly Somasila Project that would ensure adequate water supply to the drought affected areas of Nellore District. "

CHAIRMAN: Motion moved. The discussion on the subject will be taken up on the next Friday on which the non official business will be taken up.

Now, I request Sri J.R.Pushpa Raj to move the motion of thanks to the Governor's Address.

గవర్నర్‌గారి ప్రసంగం పట్ల ధన్యవాదాలు తెలిపే ప్రతిపాదన

SRI J.R.PUSHPA RAJ: Mr.Chairman, I beg to move:

" That an Address be presented to the Governor as follows:

That the Members of the XI Andhra Pradesh Legislative Assembly in its fourth session are deeply grateful for the Address which he has been pleased to deliver to the Legislative Assembly on 14-02-2001"

శ్రీ యస్. వెంకటేశ్వరరావు: అధ్యక్షా, గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై పుష్పరాజ్ గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను సెకండ్ చేస్తున్నాను.

CHAIRMAN: Motion moved.

## ప్రకటన
## గవర్నర్‌గారి ప్రసంగం పట్ల ధన్యవాదాలు తెలిపే ప్రతిపాదనకు సవరణలు ప్రతిపాదించుట గురించి

CHAIRMAN: I am to announce to the House that amendments to the Motion of Thanks to the Address by the Governor will be received by the Secretary to the State Legislature upto 2.00 P.M., on Saturday i.e., 17-02-2001.

ఉ.11.40

## గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ

శ్రీ జె. ఆర్. పుష్పరాజ్(తాడికొండ): అధ్యక్షా, రాష్ట్ర గవర్నర్ గౌరవనీయులు డాక్టర్ సి . రంగరాజన్ గారు శాసనసభనుద్దేశించి చేసిన ప్రసంగం సూటిగా, స్పష్టంగా వుండడమే కాకుండా పలుఅంశాలను స్పృశించిందని నేను భావిస్తున్నాను. ముఖ్యంగా రాష్ట్రప్రభుత్వం పయనిస్తున్న దిశ కానివ్వండి , అందుకుంటున్న లక్ష్యం కానివ్వండి, చేరవలసిన గమ్యం కానివ్వండి, ఈ కీలకాంశాలన్నింటిని గవర్నర్ గారి ప్రసంగం ప్రతిబింబించిందని నేను భావిస్తున్నాను. అందుకుగాను వారికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం గత ఐదారు సంవత్సరాలుగా రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం అవిరళ కృషి చేస్తున్నదని మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం డెవలప్‌మెంట్ కొరకు పూర్తిగా కమిట్‌మెంట్‌తో వున్న విషయం స్పష్టం చేస్తున్నాను. బ్యాలెన్స్డ్ డెవలప్‌మెంట్ కావాలంటే సెక్టోరల్ లెవెల్‌లో వివిధ సెక్టార్స్ మధ్య సమతుల్యత సాధించవలసి వుంటుంది. అగ్రికల్చర్, యిండస్ట్రీ తదితర రంగాల్లో సమతౌల్యత సాధించడమే కాకుండా సొసైటీలోని డిఫరెంట్ సెక్షన్స్ పీపుల్‌ను కలుపుకొని ముందుకు పోవలసి

వుంటుందనే విషయం మనవి చేస్తున్నాను. ఈ రాష్ట్రంలో ఎందరో అణగారిన వర్గాల ప్రజలు వున్నారు. గిరిజనులు, దళితులు, ముస్లిం మైనారిటీలు , వెనుకబడిన తరగతుల వారు మాత్రమే కాకుండా సమాజంలో సగ భాగంగా వున్న మహిళలు, వీరందరి మధ్య సమతుల్యత సాధించడం కోసం ఈ ప్రభుత్వం కృషి చేస్తోందని మనవి చేస్తున్నాను. ఈనాడు సెక్టార్ వైజ్, సెక్షన్‌వైజ్ మాత్రమే కాకుండా ఏరియావైజ్ కూడా సమతుల్యత సాధించి బ్యాలెన్స్డ్ డెవలప్‌మెంట్ కోసం ఈ ప్రభుత్వం కృషి చేస్తోందని మనవి చేస్తున్నాను. చారిత్రక కారణాలు ఏమైనప్పటికీ, సాంస్కృతిక కారణాలు ఏమయినప్పటికీ ఈ రాష్ట్రంలో గత ఐదు దశాబ్దాలుగా సాగుతున్న డెవలప్‌మెంట్‌ను గమనించినప్పుడు అసమతుల్యత అనేది కనబడుతోంది. ఆయా ప్రాంతాలలో వున్న పరిస్థితుల కారణంగా , అక్కడ లభించే సహజవనరులు, ప్రకృతి సంపద, మౌలిక వనరుల లభ్యత మూలంగా కొన్ని ప్రాంతాలు గణనీయంగా అభివృద్ధి సాధించడం, కొన్ని ప్రాంతాలు అభివృద్ధిపరంగా కుంటుపడడం అనేది వాస్తవం . దాన్ని మరచిపోకూడదని మనవి చేస్తున్నాను. ఈ రాష్ట్రప్రభుత్వం అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తూ , వెనుకబడిన ప్రాంతాలకు ఎక్కువ ప్రయారిటీ యిచ్చి అభివృద్ధి చేస్తోంది. ఈ ప్రభుత్వం ఏరియావైజ్ అభివృద్ధి సాధించడంకోసం కంకణం కట్టుకొని ముందుకు పోతున్న విషయం మనవిచేస్తున్నాను.

ప్రపంచంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో కూడా ముందుకు పోవలసిన అవసరం వున్న విషయం మనవిచేస్తున్నాను. ఎందుకంటే యిన్‌ఫర్మేషన్ టెక్నాలజీలో విప్లవాత్మకమైన మార్పులు ఈనాడు రావడం జరిగింది. ప్రపంచీకరణ (గ్లోబలైజేషన్) వల్ల వివిధ దేశాల మధ్య వున్న అడ్డుగోడలు తొలగిపోయి , ప్రపంచమంతా గ్లోబల్ విలేజ్‌గా మారిపోతున్న నేపధ్యంలో మనం కూడా వెనుకబడకుండా ముందుకుపోవలసిన అవసరం వుంది. అందుకోసం యిన్‌ఫర్మేషన్ టెక్నాలజీ అవసరమనే విషయం ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను. ప్రపంచీకరణ పట్ల స్పష్టమైన అవగాహన మనకు వుండవలసిన అవసరం వుందని నేను భావిస్తున్నాను. ఎందుకంటే ప్రపంచీకరణ వల్ల అనేక మేళ్లు మనకు చేకూరబోతున్నాయి. మనం యితర రాష్ట్రాలతో పోటీ పడి ప్రగతి సాధించలేకపోతే వెనకబడే ప్రమాదం వుంది కాబట్టి ఈ దిశగా ఎక్కువ ఆలోచన చేయవలసిన అవసరం వుందని నేను భావిస్తున్నాను. అధ్యక్షా, మనందరికీ తెలుసు. ప్రపంచంలో ఏ దేశాన్ని తీసుకున్నా అన్నిరంగాల్లో ఏ దేశం కూడా స్వయంసమృద్ధిగా లేదు. ఏదో ఒక రంగంలో ప్రతిదేశం వెనుకబడే వుంటోంది. ఒక దేశం పైన మరొక దేశం ఏదో ఒక దానికి ఆధారపడే పరిస్థితి ఈనాడు ప్రపంచంలో వుంది. ఈ లోటుపాట్లన్నింటినీ పూడ్చుకొని యిచ్చి పుచ్చుకునే ధోరణితో అన్ని దేశాలు ప్రయాణం చేయవలసిన అవసరం ఈ గ్లోబలైజేషన్ వల్ల ఉత్పన్నం అవుతోందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

ఈనాడు వివిధ సామాజికాంశాల విషయంలో సమాజంలో అనేక అపోహలు వున్నాయి. వాటిని తొలగించుకోవలసిన అవసరం వుందని నేను భావిస్తున్నాను. వాస్తవంగా ప్రపంచీకరణ అంటే అభివృద్ధి, సాంకేతిక ప్రగతిలో అన్ని దేశాలు ఉమ్మడి భాగస్వామ్యంలో వుండాలి. ఉమ్మడి భాగస్వామ్యంలో వున్నప్పుడే ప్రపంచవ్యాప్తంగా వున్న సమస్యలను పరిష్కరించే దిశలో మనం ప్రయాణం చేయడం, అదే మాదిరిగా వివిధ దేశాల ఆర్థిక వనరులను పెంపొందించుకోవడం, మౌలిక సదుపాయాలను కల్పించుకోవడం, సామాజిక అవసరాలను తీర్చుకోవడం జరుగుతుంది. ఇవన్నీ ప్రపంచీకరణ వల్ల మనం సాధించే మేళ్లుగా మనం భావించవచ్చు. ఈ సందర్భంగా మరొక విషయం మనవిచేయదలచుకున్నాను. ప్రపంచీకరణ వల్ల విదేశీ ఉత్పత్తులు ఎక్కువగా దిగుమతి అయి దేశీయ ఉత్పత్తులకు నష్టం కలుగుతుందనేది ఒకటి వుంది. దేశీయ ఉత్పత్తులకు నష్టం కలుగని రీతిలో ప్రభుత్వం ప్రపంచీకరణను అమలుచేయవలసిన అవసరం వుంది. వాస్తవ పరిస్థితులను ప్రజలకు తెలియజేయవలసిన అవసరం వుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈ నాడు గ్లోబలైజేషన్ కారణంగా ప్రపంచం అంతా గ్లోబల్ విలేజ్‌గా మారుతున్న తరుణంలో మనం పోటీ తత్వాన్ని అలవరుచుకోవలసిన అవసరం ఎంతయినా వుంది. గతంలో దేశీయ ఉత్పత్తుల్లో నాణ్యత లోపించినప్పటికీ విదేశాలకు ఎగుమతి చేసే అవకాశం వుండేది. ఈనాడు నాణ్యత లోపించిన వస్తువులను గతంలో మాదిరిగా యితర దేశాలకు ఎగుమతి చేసే అవకాశం లేదు. అందువల్ల నాణ్యత గల వస్తువుల ఉత్పత్తి కోసం కృషి చేయవలసిన అవసరం వుందని ఈసందర్భంగా మనవి చేస్తున్నాను. విదేశాల్లో మాదిరిగా మనం కూడా సాంకేతిక నైపుణ్యత సాధించాలనేది తక్షణ

ఆవశ్యకతగా వుంది. విదేశాలతో పోటీపడే సాంకేతిక పరిజ్ఞానం మనం పెంచుకోగలమా అనే విషయంలో కొన్ని సందేహాలు వున్నాయి. చిత్తశుద్ధి , కృషి, పట్టుదల వుంటే ఈ ప్రపంచంలో సాధించలేనిది ఏదీ లేదని మనవి చేస్తున్నాను. ఉదాహరణకు అమెరికాలోని సిలికాన్ వేలీలో ఐటి రంగంలో వున్న నిపుణులలో 23 శాతం భారతదేశానికి చెందిన వారు కాగా వారిలో 33 శాతం మంది ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారే అనే విషయం మనవి చేస్తున్నాను.

ఉ.11.50

కొన్ని సంవత్సరాల క్రితం మనకు ఐటి అనే పేరే తెలియదు. ఈనాడు యిన్ఫర్మేషన్ టెక్నాలజీలో గణనీయమైన అభివృద్ధిని సాధించి , ఇతర దేశాలకు, యితర రాష్ట్రాలకు మనం మార్గదర్శకంగా వున్నామనే విషయం మనవిచేస్తున్నాను. మన స్వదేశీ ఉత్పత్తుల్లో నాణ్యత పెంచడానికి, సాంకేతిక పరిజ్ఞానం సాధించడానికి మనమంతా కృషి చేయవలసిన అవసరం వుంది. ఈ సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం కానివ్వండి, కేంద్ర ప్రభుత్వం కానివ్వండి తక్షణమే ఆలోచన చేసి ఆ దిశగా ప్రయాణం చేయవలసిన అవసరం, అంతర్జాతీయ మార్కెట్టులో మన ఉత్పత్తుల నాణ్యతను పెంపొందించే విధంగా తయారు చేసే దిశగా కృషి చేయవలసిన అవసరం వుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అదే మాదిరిగా ఆర్థిక సంస్కరణలకు సంబంధించి అసంపూర్తిగా వున్న వాటిని మనం పరిపూర్తి చేయవలసిన అవసరం వుంది. ఈ రకంగా గవర్నర్ గారు చెప్పిన దానితో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మన దేశంలో అనేక ఆర్థిక విధానాలు వచ్చాయి. కొన్ని విధానాలు అమలయ్యాయి. అయితే వాటివల్ల ప్రయోజనం ఏమీ సమకూరలేదనే విషయం మనవి చేస్తున్నాను. చాలా కాలం తరువాత, సమీకృత ఆర్థిక విధానం మన దేశంలో అమలైన తరువాత కూడా రవాణా రంగం, టెలీ కమ్యూనికేషన్స్ రంగం, ఈ రెండు రంగాలలో తప్ప మిగతా రంగాలలో నాణ్యమైన ప్రగతిని మనం సాధించలేదనేది నేను మనవి చేస్తున్నాను. ఈ నేపధ్యంలో మన రాష్ట్ర ప్రభుత్వం కొన్ని రిఫార్మ్స్ తీసుకువచ్చింది. 1995 నుండి ఈ దిశలో ఆర్థిక సంస్కరణలను మన రాష్ట్రంలో అమలు జరుపుతున్న విషయం ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈ రిఫార్మ్స్ వెల్ఫేర్‌ను, డెవలప్‌మెంట్‌ను సమతుల్యం చేసి రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోతున్నాయని మనవి చేస్తున్నాను. ఈ ఎగ్జిస్టింగ్ రిఫార్మ్స్ వల్ల ఓవరాల్ యింప్రూవ్‌మెంట్ జరిగిందనే విషయం మనవిచేస్తున్నాను. ఇంతకుముందున్నటువంటి వ్యవస్థను మెరుగుపర్చడానికే ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం రిఫార్మ్స్ చేపట్టి ముందుకు పోతున్న నేపధ్యంలో గణనీయమైన మార్పులు అన్ని రంగాలలో ఈ ప్రభుత్వం తీసుకురావడం జరిగిందని మనవిచేస్తున్నాను. గతంలో ప్రభుత్వాలు సంరక్షణ పేరుతో గుప్పెటలో మూసిన ఆర్థిక విధానాలతో ముందుకు పోతూ వుంటే, ఈ రోజు ప్రభుత్వం అంటే 'It is a Controller of all activities and it is a Regulator of all activities.'
అనే రీతిలో అధికారం కేంద్రీకృతం అయిన నేపధ్యంలో అటువంటి పరిస్థితినుండి బయటపడి ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులేటరీ పార్ట్ నుండి, కంట్రోల్ పార్ట్ నుండి తప్పుకొని కేటలిస్ట్‌గా, ఫెసిలిటేటర్‌గా వ్యవహరిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రమోటర్స్‌గా మాత్రమే వుండాలనేది ప్రభుత్వ ధ్యేయం అని మనవి చేస్తున్నాను. ఈనాటికైనా కళ్లు తెరవకపోతే , ప్రైవేటు భాగస్వామ్యానికి మనం సహకరించకపోతే , నేటికీ మౌలికావసరాల కోసం, విద్య , ఆరోగ్యం వంటి సామాజిక రంగాల్లో కూడా మనం వెనుకబడే అవకాశం వుందని ఈ సందర్భంగా , తమ ద్వారా మనవి చేస్తున్నాను. ఈ నాడు ప్రభుత్వం రెగ్యులేటర్, ప్రమోటర్ బాధ్యతల నుండి తప్పుకొని కేటలిస్ట్‌గానో, ఫెసిలిటేటర్‌గానో వ్యవహరించాలనే నిర్ణయం తీసుకొని ముందుకు వెడుతోందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈనాడు పరిశ్రమల అవసరాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. వాటి అవసరాలకు అనుగుణంగా మరింత బాధ్యతాయుతమైన వ్యవస్థను రూపొందించేదిశగా ఈ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే చర్యలు, చేపట్టే సంస్కరణలు వుంటాయనే విషయం ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఈ దిశగానే ఈనాడు ప్రజలను విశ్వాసం లోకి తీసుకొని , వారి భాగస్వామ్యంతో ముందుకుపోవడం జరుగుతోంది. ప్రజల భాగస్వామ్యం వున్నప్పుడే అభివృద్ధి సుసాధ్యం

అవుతుందని , ఈ రాష్ట్రం ముందుకు పోతుందనే వుద్దేశంతో , అచంచల విశ్వాసంతో ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల మీద బాధ్యత వుంచడం జరిగిందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్, (స్వయం సహాయక సంఘాలు) ఈ రాష్ట్రంలో వున్నన్ని దేశంలో మరెక్కడా లేవు. ఈ రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాలుగా ఏర్పడిన వారు తమ జీవన పరిస్థితులను మెరుగుపర్చుకోవడమే కాకుండా రాష్ట్రాభివృద్ధి కోసం భాగస్వాములుగా పనిచేస్తున్నారని ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను. ఈనాడు రాష్ట్రంలోని మహిళలందరూ ఉద్యమ స్ఫూర్తితో సంఘటితమై సామాజిక, ఆర్థిక, సాంఘిక రంగాలలో ముందుకు పోవడమే కాకుండా తమ కాళ్ల మీద తాము నిలబడే విధంగా ఆర్థిక అంశాలకు ప్రాధాన్యత యివ్వడమే కాకుండా సామాజిక సమస్యల పరిష్కారంలో కానివ్వండి, పేదరిక నిర్మూలనలో కానివ్వండి కంకణం కట్టుకొని ముందుకు పోతున్న విషయం ప్రత్యేకంగా గుర్తు చేస్తున్నాను. ఈనాడు డ్వాక్రా గ్రూప్స్ గ్రామీణ మహిళల జీవితాల్లో వెలుగు తీసుకురావడమే కాకుండా వారి పురోగమనానికి ఎంతగానో తోడ్పడుతున్నాయి. మన రాష్ట్రంలో 3. 38 లక్షల పొదుపు సంఘాలు వుండగా దేశంలోని మిగతా రాష్ట్రాలన్నింటిలో కలిపి 2 లక్షల 10 వేలు మాత్రమే వున్నాయని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. దీన్ని బట్టి మన మహిళలు ఎంత ఉద్యమ స్ఫూర్తితో ముందుకు పోతున్నారో తెలుసుకోవలసిందిగా కోరుతున్నాను. ఈనాడు ప్రపంచ వ్యాప్తంగా కోటిమంది మహిళలు పొదుపు కార్యక్రమంలో పాల్గొంటూ వుండగా వారిలో 50 లక్షల మంది మహిళలు ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే వున్నారని పొదుపు మహోద్యమంలో వారు పాల్గొంటూ వున్నారని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. రు. 650 కోట్లు కార్పస్ ఫండ్ రెయిజ్ చేయడంలో రు. 400 కోట్లు మహిళలు సమకూర్చుకోవడంతోబాటు రు. 250 కోట్లు ప్రభుత్వం సమకూర్చడం జరిగింది. దీనివల్ల మొత్తం రు. 650 కోట్లు కార్పస్ ఫండ్ క్రియేట్ చేయడం జరిగింది. ఈనాడు ఫండింగ్ ఏజన్సీస్, జాతీయ బ్యాంకులు కానివ్వండి, యితర బ్యాంకులు కానివ్వండి వారంతా ముందుకు వచ్చి డ్వాక్రా గ్రూప్స్‌కు రుణ సహాయం కలుగజేస్తామని ముందుకు వచ్చారంటే దానికి కారణం ఈ ప్రభుత్వం , మన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్రంలోని మహిళలు సాధించిన తొలి విజయంగా నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అదే మాదిరిగా వారికి మార్కెట్ సౌకర్యాలు కలుగజేయడం మాత్రమే కాకుండా , సామాజిక కార్యక్రమాల్లో కూడా వారు ప్రముఖ పాత్ర వహించే విధంగా చేయడం జరుగుతోంది.

ఈనాడు వాటర్ షెడ్ కమిటీలను మనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రాష్ట్రంలోని అనేక జిల్లాలలో, అనేక మండలాల్లో భూగర్భ జలమట్టాలు పడిపోయి , ఆయా ప్రాంతాలు ఎడారులుగా, బంజరు భూములుగా మారుతున్న తరుణంలో ఈ భూములను సాగులోకి తేవడానికి ఈ ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేయడం వల్ల ఆయా ప్రాంతాల రూపురేఖలు మారిపోయాయి. గతంలో ఎడారులుగా వున్న ప్రాంతాలు వాటర్ షెడ్ ప్రోగ్రామ్ వల్ల సశ్యశ్యామలం కావడమే కాకుండా బంగారు పంటలు పండే పరిస్థితి ఈ రాష్ట్రంలో ఈనాడు ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందనే విషయం మనవి చేస్తున్నాను. ఈనాడు 30 లక్షల హెక్టార్ల బంజరు భూముల అభివృద్ధికి రు. 1300 కోట్లు ఖర్చు చేసి 5410 వాటర్ షెడ్స్‌ను ఈ రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణంలోకి తెచ్చిందని ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను . ఈ ప్రభుత్వం ఏ కార్యక్రమం చేసినాఒక నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికతో , ముందు చూపుతో చేస్తుందని నేను ప్రత్యేకంగా తెలియజేస్తున్నాను.

మ.12.00

రాబోయే 10 సంవత్సరాల్లో ప్రస్తుత 30 లక్షల హెక్టార్లకు తోడుగా ఒక కోటి హెక్టార్ల బంజరభూమిని అభివృద్ధి చేసే దానికి 41 కోట్ల రూ. లను వెచ్చించాలని ఈ ప్రభుత్వం సమాయత్తంగా ఉందని చెప్పి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అదే మాదిరిగా దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా సాగునీటి సంఘాల్ని మన రాష్ట్రంలో ఏర్పరచుకోవడం జరిగింది. గతంలో ప్రతి విషయం గురించి యూనియన్ గవర్నమెంట్ మీద ఆధారపడవలసి వచ్చేది. అటువంటి వ్యవస్థ వల్ల కాలువల చివర భూముల వరకు నీరు అందని పరిస్థితి ఉండేది. అయితే ఈ ప్రభుత్వం ఒక విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకొని, రైతులందరినీ సంఘటితపరచి, వారందరినీ కూడ నీటి యాజమాన్యం సంఘంలో భాగస్వాములను చేయాలని చెప్పి వాటర్ యూజర్స్ అసోసియేషన్‌ను పెట్టి, మంచి ఫలితాలతోబాటు, అదనపు భూమిని ఈనాడు సాగులోకి తీసుకొని రావడం జరిగింది. తద్వారా పంట దిగుబడి అధికమయింది.

అదే మాదిరిగా, వన సంరక్షణ సమితులు ఈనాడు మనం ఏర్పాటు చేసుకున్నాం . ఉమ్మడి అటవీ యాజమాన్యం పథకం క్రింద 12 లక్షల మంది గిరిజనులు ప్రయోజనం పొందారని చెప్పి ఈ సందర్భంగా మనవి చేసుకుంటున్నాను.

ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి యువతలో ఉన్న అంతర్గత శక్తిని వెలికి తీసి వారి శక్తియుక్తులన్నింటిని ఈ రాష్ట్రాభివృద్ధికి వినియోగించుకోవాలని చెప్పి ప్రభుత్వం సి.ఎం .ఇ.వై. పథకాన్ని ప్రవేశపెట్టి, తద్వారా దాదాపు 75,124 గ్రూపులను ఈనాడు ఫార్మ్ చేస్తే, అందులో 305 కోట్ల రూ.లతో 31 వేల పైగా బృందాలకు ఆర్థిక సహాయాన్ని ఈ ప్రభుత్వం అందచేసి, వాటిని స్వయం సమృద్ధి బృందాలుగా ఈ ప్రభుత్వం తీర్చిదిద్దిందని చెప్పి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈ విధంగా వారి యొక్క వ్యక్తిగత ఎదుగుదలకే కాకుండా, వారి యొక్క శక్తియుక్తులను గ్రామీణ అభివృద్ధి కోసం తద్వారా ఈ రాష్ట్రాభివృద్ధికి, ఈ దేశాభివృద్ధికి కృషి చేయడం జరుగుతున్నదని ఈ సందర్భంగా మనవి చేసుకుంటున్నాను. గ్రామీణ స్థాయిలో ఉన్నటువంటి సహజ వనరులు గాని, మానవ వనరులు గాని వినిమోగించుకొని, మంచి ఫలితాలు సాధించే దిశగా ఈనాడు గ్రామసీమలను అభివృద్ధి చేసే దిశగా ఈ ప్రభుత్వం ముందుకు పోతున్నది.

ఈనాడు ప్రభుత్వం తాత్కాలిక లక్ష్యాలతోబాటు, దీర్ఘకాలిక లక్ష్యాలను కొన్నింటిని ప్రభుత్వం నిర్దేశించుకున్నది. ఒక వ్యక్తి గాని, సంఘం కాని, రాష్ట్రం గాని, దేశం గాని ప్రగతి సాధించాలంటే ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవలసిన అవసరం ఉంది. నిర్దిష్ట లక్ష్యాలు ఉండాలి. ఆ లక్ష్యాలను సాధించుకొనేందుకు ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవలసిన అవసరం ఉంది. ఈ దిశగానే కొన్ని తాత్కాలిక లక్ష్యాలను చేరుకుంటూ, దీర్ఘకాలిక ప్రయోజనాలను సాధించే దానికి ఎంతో ముందుచూపుతో ఈ రాష్ట్ర ప్రభుత్వం విజన్–2020 డాక్యుమెంట్‌ను ప్రవేశపెట్టిన సంగతి ఈ సందర్భంగా ప్రత్యేకంగా మనవి చేసుకొంటున్నాను. ఎంతో ముందు చూపుతో భావి తరాల అభ్యున్నతి కోసం ఈ రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకుని పనిచేస్తున్నది.

ఈనాడు ఈ ప్రభుత్వం నాలుగు మిషన్‌లను ఏర్పాటు చేయడం జరిగింది. పేదరిక నిర్మూలన మిషన్, సంపూర్ణ అక్ష్యరాస్యత మిషన్, నీటి సరఫరా మిషన్, ఉపాధి కల్పనా మిషన్‌లను ఏర్పాటు చేసి, దీర్ఘకాలిక లక్ష్యాలను చేరుకొనే దానికి ఈ ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఈ సందర్భంగా ప్రత్యేకంగా మనవి చేసుకొంటున్నాను. ఆ విధంగా ఒక మిషన్ అప్రోచ్ తో ముందుకు పోవడం అనేది It is a unique in the country అని చెప్పి ఈ సందర్భంగా ప్రత్యేకంగా మనవి చేసుకొంటున్నాను.

పేదరిక నిర్మూలన పథకం మనం చూసినట్లయితే, మనమందరం కూడ ఒకసారి ఆత్మావలోకనం చేసుకోవలసిన అవసరం ఉంది. ఈ దేశానికి 1947 లో స్వాతంత్ర్యం వస్తే, ఇప్పుడు మనం 2001 సం .లో ఉన్నాం . అయిదు దశాబ్దాల క్రితం పేదరికంలో మగ్గుతున్న ప్రజలు 43 శాతం ఉంటే, 50 సంవత్సరాలు గడచిన తరువాత, ఈ రాష్ట్రంలో 39 శాతం పేద ప్రజానీకం ఉంది.

అంటే ఈ 50 సంవత్సరాలుగా ఏ ప్రభుత్వం వచ్చినా, చేసినటువంటి సంక్షేమ కార్యక్రమాలు కేవలం 4 శాతం మాత్రమే పేదరికాన్ని తగ్గించడానికి దోహదపడ్డాయని చెప్పి ఈ సందర్భంగా ప్రత్యేకంగా మనవి చేసుకొంటున్నాను. కాబట్టి ప్రభుత్వం చేపట్టే పేదరిక నిర్మూలన కార్యక్రమాల గురించి పున:సమీక్షించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. లేకపోతే ఈ రాష్ట్రం నుండి పేదరికం నిర్మూలించడం సాధ్యం కాదు అని చెప్పి ఈ సందర్భంగా ప్రత్యేకంగా మనవి చేసుకొంటున్నాను. అంటే 50 సంవత్సరాల తరువాత కేవలం నాలుగు శాతం మాత్రమే తగ్గితే, ఈ ప్రభుత్వం కృషి వల్ల దాదాపు 34, 35 శాతానికి తగ్గింది. అంటే ప్రస్తుతం అమలుచేయబడుతున్న కార్యక్రమాలన్నింటిని మార్చుకుని, సమర్థవంతంగా ప్రజలకు చేరే దానికి కృషి చేయవలసిన అవసరం ఉందని చెప్పి ఈ సందర్భంగా ప్రత్యేకంగా మనవి చేసుకొంటున్నాను.

పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మన ముఖ్యమంత్రిగారు చెప్పింది ఏమిటంటే, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే, ఈ రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు కృషి చేస్తామని. దానికనుగుణంగానే ఈనాడు ఒక నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికను రూపొందించడం జరిగింది. 2005 సంవత్సరం వచ్చే నాటికి ఈ రాష్ట్రంలో 40 లక్షల కుటుంబాలను పేదరికం నుండి పైకి తీసుకొని వచ్చేందుకు ముఖ్యమంత్రిగారు ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ఆ మేరకే మిషన్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఆ దిశగా ముందుకు పోవడం చాల హర్షణీయమని చెప్పి ఈ సందర్భంగా ప్రత్యేకంగా మనవి చేసుకొంటున్నాను.

ఇక సంపూర్ణ అక్షరాస్యత మిషన్ విషయానికి వస్తే, ఈనాడు దేశంలో గాని, రాష్ట్రంలో గాని నిరక్షరాస్యులుగా అనేక వేల మంది ఉన్నారు కాబట్టి, వారు చుట్టూ ఏమి జరుగుతున్నదో తెలుసుకోలేని పరిస్థితి ఉంది. అందుకే ఈ ప్రభుత్వం చెపుతున్నది – Education for All –అని. ఇందులో రెండు అంశాలున్నాయి. బడిని మధ్యలో మానివేసే పిల్లలు . అంటే డ్రాప్ అవుట్స్ . దీనిని నివారించడం ఒక భాగమైతే, రెండవది వయోజన విద్య . ఈ రెండింటిని ఇంటిగ్రేట్ చేస్తూ, Education for All అని ఒక నూతన అప్రోచ్‌తో ఈ ప్రభుత్వం ముందుకు పోతున్నది అని ఈ సందర్భంగా మీకు తెలియచేసుకొంటున్నాను.

1991 సెన్సెస్ ప్రకారం మన దేశ లిటరసీ రేటు 52.21 శాతం . అదే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అయితే 44.09 శాతం . దేశంలో మహిళల లిటరసీ రేటు 39.2 శాతం కాగా, మన రాష్ట్రంలో మహిళా లిటరసీ రేటు 32.72 శాతం . అంటే మన రాష్ట్రంలో మహిళా లిటరసీ రేటు చాల తక్కువగా ఉంది. అక్షర క్రమంలో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉన్నప్పటికీ, అక్షరాస్యతా క్రమంలో 26వ స్థానంలో ఉంది. అదే విధంగా అణగారిన వర్గాల వారి అక్షరాస్యతా శాతాన్ని చూసినట్లయితే, దళితుల్లో 31.5 శాతం ఉండగా, ఎస్.టి.ల్లో 17.1 శాతం ఉంది. ఈ నేపథ్యంలో స్వాతంత్ర్యం సాధించి ఇన్ని దశాబ్దాలు అయినా, లిటరసీ విషయంలో మనం గణనీయమైన ప్రగతిని సాధించలేకపోయామని చెప్పి ఈ సందర్భంగా మనవి చేసుకొంటున్నాను. ఈ రాష్ట్ర ప్రభుత్వం చేసిన కృషి వల్ల 1991 సెన్సెస్ ప్రకారం మన రాష్ట్ర లిటరసీ రేటు 54 శాతానికి పెరిగిందని చెప్పిఈ సందర్భంగా మనవి చేసుకొంటున్నాను.

మ.12.10

ఈ సందర్భంలో ఒక మంచి ప్రయత్నం ప్రారంభించిన ముఖ్యమంత్రి గారిని ప్రత్యేకంగా అభినందించాలి ఈనాడు మహిళలు రాష్ట్రంలో ఉద్యమస్ఫూర్తితో ముందుకు పోతున్నారు. వారిని అక్షరాస్యులుగా చేసే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఒక మహత్తర కార్యక్రమం పెట్టుకుంది. 2005 నాటికి సంపూర్ణ అక్షరాస్యతను సాధించే దిశగా ఈ రాష్ట్రప్రభుత్వం ముందుకు పోతోంది. మొట్టమొదటి టార్గెట్ గ్రూపుగా మహిళలను ఎన్నుకొని ఈనాడు అక్షరాస్యతా ఉద్యమంలో వారిని భాగస్వాములుగా చేసినవపుడు 45 లక్షల మంది మహిళలు ఈనాడు అక్షరాస్యులయ్యారు. ఈ విధంగా చిత్తశుద్ధి, సంకల్పబలం ఉంటే, ఆత్మవిశ్వాసంతో ముందుకుపోయి, సాధించలేనిదంటూ ఏమీ ఉండదని మనవి చేస్తున్నాను. దానికి ఉదాహరణే మహిళలు ఈ విధంగా అక్షరాస్యత సాధించడమని మనవి చేస్తున్నాను.

అదే మాదిరిగా ఉపాధికల్పన మిషన్ క్రింద అనేక మంది యువకులకు, నిరుద్యోగులకు ఉపాధికల్పించడానికి నూతనంగా ఎక్కడెక్కడైతే అవకాశాలున్నాయో వాటిని ఈ ప్రభుత్వం అన్వేషిస్తోంది. పారిశ్రామిక రంగం గాని, ఇన్‌ఫర్మేషను టెక్నాలజీ రంగం గాని, పర్యాటక రంగం గాని అన్ని రంగాలలో అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఈ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువకులకు, యువతకు ఉపాధి కల్పించేదానికి ఈ ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఒక విషయం చెప్పాలి. ఈనాడు ఇన్‌ఫర్మేషను టెక్నాలజీ రంగంలో మనం గణనీయమైన ప్రగతిని సాధిస్తున్నాము. ఐ.టి.ని రాష్ట్రాభివృద్ధి కొరకు వినియోగిస్తున్నాము. ఈ రంగం ద్వారా పేదరికాన్ని నిర్మూలించడానికి ప్రయత్నిస్తున్నాము. అదే మాదిరిగా ఈ ఇన్‌ఫర్మేషను టెక్నాలజీని ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజల జీవన ప్రమాణాలను పెంచడానికి ఉపయోగిస్తున్నాము. ఈ విధంగా ఇన్‌ఫర్మేషను టెక్నాలజీ అనేది అన్ని రంగాలలో వినియోగిస్తూ ఉపాధి కల్పన విషయంలో ముందుకు పోయినట్లయితే ఈ రాష్ట్రంలో 10 లక్షల మంది యువతకు ఐ.టి. రంగంలో ఉపాధి కల్పనకు అవకాశాలు వచ్చే అవకాశం ఉంది.

అదే మాదిరిగా ఈనాడు ఉపాధి కల్పన మిషన్‌తో బాటు మనకు వాటర్ కన్సర్వేషను మిషను కూడా ఏర్పాటు చేసుకున్నాము. ఈ వాటర్ కన్జర్వేషను మిషనుకు సంబంధించినంత వరకూ ప్రభుత్వం ముందుకు పోతూ వుంది. దేశంలో అనేక రాష్ట్రాలలో క్షామ పరిస్థితులు నెలకొని ఉన్నాయి. గుజరాత్, రాజస్థాన్ వంటివి ఎడారి ప్రాంతాలుగా, దుర్భిక్ష ప్రాంతాలుగా మారిపోతున్నాయి. మన రాష్ట్ర పరిస్థితి చూస్తున్నాము. గతంలో 688 మండలాలలో తీవ్ర క్షామ పరిస్థితులు నెలకొని ఉన్నపుడు మనం వాటిని కరువు మండలాలుగా ప్రకటించవలసిన అవసరం గతంలో వచ్చింది. పార్టీ రహితంగా ఇటువంటి పరిస్థితులను గురించి అందరూ ఆలోచించవలసిన అవసరం ఉంది. ఎందుకంటే భావి తరాల వారు మనలను క్షమించరు. భూగర్భ జలాల మట్టాలను పెంచకపోతే భావి తరాల వారికి ద్రోహం చేసిన వారమవుతాము. ఈ దిశగా చూస్తే మన రాష్ట్రంలో 896 మిల్లీమీటర్ల వార్షిక వర్షపాతం (యాన్యువల్ రెయిన్ ఫాల్) మన రాష్ట్రంలో పడటం జరుగుతోంది. దీనిని మనం గమనిస్తే పడిన వర్షపాతంలో 41 శాతం ఎవాపరేషనుగా పోతోంది. 40 శాతం పడిన వర్షం సముద్రంలో కలసిపోతోంది. 10 శాతం నీటిని మనం వినియోగించుకోగా, 9 శాతం మాత్రమే భూమిలోకి పోతోంది. భూగర్భ జల మట్టం పెంచడం, రీచార్జింగ్ చేయడానికి అవసరమైన వాటర్ బాగా పోతోందని మనవి చేస్తున్నాను. ఈ పరిస్థితి పోయి, గ్రౌండ్ వాటర్ రీచార్జింగ్ ఎక్కువ చేయాల్సిన అవసరం ఉంది. అదనంగా 7 శాతం వాటర్ కన్సర్వేషన్ చేయకపోతే భవిష్యత్తులో ఇబ్బందులు వస్తాయని మనవి చేస్తున్నాను. ఎందుకంటే త్రాగునీరు, సాగునీటికి ఎక్కువగా వర్షపాతం మీద ఆధారపడి ఉంటున్న నేపథ్యంలో ప్రతి నీటిబొట్టును సంరక్షించుకోలేకపోతే దుర్భిక్ష పరిస్థితులు వచ్చే అవకాశాలున్నాయి.

ప్రధానమైన అంశం ఒకటుంది. ఈనాడు రాష్ట్రప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యత నిస్తోంది. దానికి కారణం నూటికి 70 మంది గ్రామీణ ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. రాష్ట్రానికి ఆర్థిక వనరులు చూసినా 30 శాతం వ్యవసాయాధార వనరుల మీద ఆదాయం వస్తూవుంది. ఎట్టి పరిస్థితులలోనూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేసే పరిస్థితి లేదని మనవి చేస్తున్నాను.

ఒక విషయం ప్రత్యేకంగా మనవి చేయాల్సి వుంది. రాష్ట్ర ప్రభుత్వం చేయగలిగినదంతా చేస్తోంది. సకాలంలో ఇన్‌పుట్స్ ఇస్తున్నారు. సంస్థాగత ఋణ మొత్తాలను పెంచడం జరిగింది. ఎన్ని చేసినప్పటికీ కొన్ని ప్రత్యేకమైన పరిస్థితులు వస్తున్నాయన్నది మనం గమనించాలి. ఈ ప్రభుత్వమే కాదు, మరే ప్రభుత్వమైనా సరే. వ్యవసాయ రంగంలో సమస్య లనేవి వ్యవసాయ రంగం ఉన్నంతవరకూ ఉంటూ వుంటాయి. వాటిని ఏ విధంగా ఎదుర్కోవాలనేది ఆలోచించి, దీర్ఘ కాలిక ప్రణాళిక తయారు చేసుకోవాలి. ఎందుకంటే ప్రత్యేకంగా ఈ సంవత్సరం చూశాము. వరి పండించే రైతులు ఇబ్బంది పడినపుడు రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడా కూడా రాజీ పడలేదు. రాష్ట్ర ముఖ్యమంత్రి గారు గాని, మంత్రులు గాని కేంద్రంపై వత్తిడి తెచ్చి, రైతాంగాన్ని ఆదుకోవడం, ఎఫ్.సి.ఐ.

ద్వారా కొనుగోళ్లు చేయించడం జరిగింది.  గతంలో పంజాబు నుంచి దక్షిణాదికి రవాణా చేసిన విధంగా, కంటెంజెన్సీ వస్తే ఆంధ్రప్రదేశ్ నుంచి ధాన్యం దక్షిణాది రాష్ట్రాలకు ఎగుమతి చేయడానికి ఎఫ్.సి.ఐ.ని ఒప్పించి, కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి రైతాంగాన్ని ఆదుకుంది.  ఒక్కొక్క పంటకు ఒక్కొక్క సమస్య వస్తుంది.  ధాన్యం ఎక్కువగా పండినపుడు ఎక్స్‌పోర్టులు నిలిచిపోయాయి.  తన బాధ్యత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నడూ వెనుకంజ వేయలేదు.  అదే విధంగా పొగాకు పంట పండించే రైతాంగం విపరీతమైన సంక్షోభంలో పడినపుడు, క్రాప్ హాలిడే డిక్లేర్ చేయించి, రైతుల క్రాప్స్ వెళ్లే విధంగా సహాయసహకారాలు అందించి, రైతాంగానికి సపోర్ట్ ప్రైస్ రావడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది.  వ్యవసాయరంగంలో వచ్చే సమస్యలు ఒక్కసారిగా పరిష్కారమయ్యేవి కావు.  సమస్యలనేవి వరి మీద ఒక రకంగానూ, పొగాకు మీద ఒక రకంగానూ ఉండవచ్చు.  వ్యవసాయం చేస్తున్నపుడు ఏవో సమస్యలు వస్తూ వుంటాయి.  వాటిని సమర్థవంతంగా టాకిల్ చేయడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది.  రైతాంగం నష్టపోయిన పరిస్థితులున్నపుడు మార్కెట్ మిషన్ పెట్టి, నిధులను చేకూర్చి రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకుంటూవుంది.

మరొక విషయం.  ఈనాడు రైతులు ఆరుగాలం నుంచి పంటలు పండిస్తున్నారు.  అతివృష్టి వల్ల, అనావృష్టి వల్ల నష్టం ఒకటైతే, గిట్టుబాటు ధరలు లేకపోవడం రెండవ అంశం.

మ . 12 .20

ఈ నేపథ్యంలో ప్రభుత్వం 'గోపాలమిత్ర ' పథకాన్ని ప్రవేశపెట్టి మేలు జాతి పశువులను తయారుచేసినప్పుడు, ఆర్థికవ్యవస్థకు కంట్రిబ్యూషన్ ఎక్కువ ఉంది కాబట్టి ఆ దిశగా ప్రయాణం చేయాల్సిన అవసరం ఎంతైనా వుందని మనవిచేస్తున్నాను . గవర్నరుగారి ప్రసంగంలో 'స్వర్ణాంధ్ర ' అనే మల్టీ వాల్టెయిన్ హైబ్రీడ్‌ను సెరికల్చర్‌లో ప్రవేశపెట్టినందుకు మన రాష్ట్రంలోని శాస్త్రవేత్తలను సభాముఖంగా ప్రత్యేకంగా అభినందించాల్సిన అవసరం ఎంతైనా వుందని తెలియజేస్తున్నాను .

వ్యవసాయ రంగంతో పాటు పరిశ్రమలకు సంబంధించి కూడా గతంలో దేశంలో 22వ స్థానంలో వున్నాము . ముఖ్యమంత్రిగారి కృషి వలన భారతదేశానికి వచ్చిన ప్రపంచ దేశాధినేతలు ఆంధ్రప్రదేశ్ వచ్చి హైదరాబాదు సిటీ పరిస్థితులను చూడకుండా వెళ్లేవారు ఈనాడు ఎవరూ లేరని ప్రత్యేకంగా మనవిచేస్తున్నాను . ఇండస్ట్రీస్‌కు సంబంధించి మంచి ఫ్రెండ్లీ వాతావరణం నెలకొంది .  అందువలన గతంలోని 22 వ స్థానం నుండి ప్రస్తుతం 4వ స్థానానికి మనం పెరగడం జరిగింది . అదేవిధంగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో క్లింటన్‌గారు కూడా ఇక్కడకు రావడం జరిగింది . మొన్న జరిగిన పార్టిసిపేషన్ సమ్మిట్‌లో 900 మంది దేశ విదేశ ప్రతినిధులు పాల్గొని రాష్ట్రంలో గణనీయంగా పరిశ్రమలలో పెట్టుబడి పెట్టడానికి దాదాపు 36 వేల కోట్ల రూపాయల ఎం.ఓయు లపై రాష్ట్రప్రభుత్వం సంతకం చేయడం జరిగింది . అదేవిధంగా పైప్‌లైన్ ఇండస్ట్రీస్‌కు సంబంధించి 72 వేల కోట్ల రూపాయల వరకు రాష్ట్రప్రభుత్వ పరిశీలనలో ఉందని తెలియజేస్తూ, ఇండస్ట్రీస్‌కు సంబంధించి ఒక మంచి ఫ్రెండ్లీ వాతావరణం ఏర్పడడానికి కృషిచేసిన మన ముఖ్యమంత్రిగారిని అభినందించాలి .  మిగతా రాజకీయపార్టీలకు నా విజ్ఞప్తి ఏమిటంటే విదేశీ పెట్టుబడులు రాష్ట్రానికి రావాలంటే ప్రశాంతమైన వాతావరణం ఉండాలి . స్టేబుల్ గవర్నమెంట్ ఉన్నప్పుడే పరిశ్రమలు రాష్ట్రానికి రావడం సాధ్యమవుతుంది కాబట్టి శాంతిభద్రతల పరిరక్షణలో ప్రత్యేకంగా రాజకీయపార్టీలు భాగాస్వాములు కావలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను .

అదేవిధంగా పవర్ సెక్టారులో అనేక విమర్శలు చేశారు . విద్యుత్‌రంగంలో సంస్కరణలు చేయనిదే ప్రగతి సాధ్యం కాదనే వాస్తవం అందరూ తెలుసుకోవాలని మనవిచేస్తున్నాను . ఉత్పత్తి, వినియోగదారుల మధ్య అంతరం పెరిగిపోయింది . థర్మల్, హైడల్ మిక్సింగ్ మధ్య తేడాలు రావడం జరిగింది . గతంలో తక్కువరేటుతో ఉత్పత్తయే హైడల్ ఉత్పత్తి తగ్గినందున థర్మల్ మీద ఆధారపడవలసిన నేపథ్యంలో వినియోగదారులకు మెరుగైన సేవలు అందజేయాలనే ఉద్దేశ్యంతో అగ్రికల్చర్ కనెక్షన్లు

22 లక్షలు పెంచడం జరిగింది . మహారాష్ట్రతో సమానంగా అగ్రికల్చర్ కనెక్షన్లు కలిగివుండి , మంచి సంస్కరణలు తేవడంకోసం స్వతంత్ర రెగ్యులేటరీ కమీషన్ ఏర్పాటు చేయడం, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడంలో రాష్ట్రప్రభుత్వం వెనుదిరిగే ప్రసక్తి లేదని మనవిచేస్తూ, అనేక కొత్తరంగాలలో మనం ముందుకు పోవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను .

అందులో ప్రధానంగా పర్యాటక రంగం . దీనిని రాష్ట్రప్రభుత్వం అభివృద్ధి చేయడమే కాకుండా అనేక ప్రణాళికలను సిద్ధం చేసింది . రాబోయే 3 సంవత్సరాలలో రు 1400 కోట్లతో మిలీనియం ప్రాజెక్టులు పెట్టడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తుందని మనవిచేస్తూ, హైదరాబాదు, విశాఖపట్టణం, తిరుపతి, వరంగల్ పట్టణాలలో ఈ మిలీనియం ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టడం జరిగిందని మనవిచేస్తున్నాను . చివరలో 1, 2 అంశాలు మనవిచేయదలచుకున్నాను . ప్రభుత్వం ఎంత చిత్తశుద్ధితో కృషిచేసినప్పటికి, ఇతర రాష్ట్రాల మాదిరిగా కాకుండా ఈ రాష్ట్రంలో సమర్థవంతంగా, మంచి నాయకత్వం ఉన్నప్పటికీ జనాభా పెరుగుదలపై నియంత్రణ లేకపోతే ఎప్పటికీ అభివృద్ధి సాధ్యం కాదు, రాష్ట్రం నష్టపోతూనే వుంటుందని మనవిచేస్తున్నాను . ఎందుకంటే ప్రస్తుతం మన జనాభా పెరుగుదల రేటు 1 .36 శాతం ఉంది . ఈ విధంగా జనాభా పెరిగితే 2010 నాటికి రాష్ట్ర జనాభా 10 కోట్లు దాటుతుంది . అంటే జనాభా పెరుగుదల రేటు 0.83 శాతానికి నియంత్రించలేకపోతే , మన రాష్ట్రం పేదరాష్ట్రంగానే వుండిపోతుందని ప్రత్యేకంగా మనవిచేస్తున్నాను . ఎందుకంటే మనం పార్టీలకు అతీతంగా ఆలోచన చేయాల్సిన అంశాలలో అది ఒకటి అని మనవిచేస్తున్నాను . పేపర్లో చదివాను, ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికా జనాభా మొత్తం కలిపి 28 కోట్లయితే , భారతదేశ జనాభా 100 కోట్లు దాటుతుందని మనవిచేస్తున్నాను . ఒక అలార్మింగ్ సిట్యుయేషన్ దేశంలోనూ, రాష్ట్రంలోనూ నెలకొన్న పరిస్థితిలో ప్రతి ఒక్కరూ జనాభా పెరుగుదలను నియంత్రించకపోతే ప్రగతి ఆగి సమాజం నష్టపోతుంద ని మనవిచేస్తున్నాను . ఈనాడు ప్రభుత్వానికి ప్రజాస్వామ్యం మీద అచంచలమైన విశ్వాసం ఉంది . ప్రభుత్వరంగంలో వివిధ సెక్టార్లకు సంబంధించి 14 స్ట్రేటజీ పేపర్స్‌ను రాష్ట్రప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టడం మీ అందరిదృష్టికి తెస్తున్నాను . వాటిని చర్చకు పెట్టి ఆ వ్యూహపత్రాల మీద తగు సూచనలు తీసుకుని పూర్తి ప్రజాస్వామ్య పద్ధతిలో పాలసీమేకింగ్, బడ్జెట్ ఎలోకేషన్ ప్రతిబింబింపజేయాలనేదే రాష్ట్రప్రభుత్వ ధ్యేయం . ఇంత డెమొక్రటిక్‌గా డెమొక్రసీ పార్టిసిపేషన్‌ను ఈ ప్రభుత్వం గౌరవిస్తుందని మనవిచేస్తున్నాను . ఈ విధంగా ప్రజాస్వామ్యాన్ని నమ్ముకుని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, అందులో ప్రజలను భాగస్వాములు చేస్తున్న ఈ ప్రభుత్వాన్ని ప్రత్యేకంగా అభినందిస్తూ, ముఖ్యమంత్రిగారు మంచి నాయకత్వాని రాష్ట్రానికి అందించినట్లే , గవర్నరుగారు వారి అపారమైన అనుభవంతో మంచి మార్గాన్ని నిర్దేశించుతున్నందుకు వారికి అభినందనలు తెలియజేస్తూ, ఈ అవకాశం కలుగజేసిన మీకు కూడా ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇంతటితో ముగిస్తున్నాను . జైహింద్, జై జన్మభూమి .

శ్రీ డి . నరేంద్రకుమార్(పొన్నూర్) : అధ్యక్షా, శాసనసభను ఉద్దేశించి మన గవర్నరుగారు గౌరవనీయులు శ్రీ రంగరాజన్‌గారు చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతూ, నా సహచరుడు, సీనియర్ శాసనసభ్యుడు శ్రీ పుష్పరాజుగారు ప్రతిపాదించిన తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను . అదేవిధంగా సహచర శాసనసభ్యులందరూ ఏకగ్రీవంగా బలపరచవలసిందిగా కోరుతున్నాను . అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగాన్ని ఈ ప్రభుత్వం యొక్క పాలసీ డాక్యుమెంటుగా తెలియజేస్తున్నాను . ప్రభుత్వం తీసుకున్న పాలసీలకు నిర్ణయాలకు ఒక నిర్దిష్టమైన డైరెక్షన్ ఇచ్చి ముందుకు నడిపిస్తుంది అని తెలియజేస్తున్నాను . మనం చెబుతూ వుంటాము . ఒక స్టేట్స్‌మ్యాన్ ఉంటే a politician who thinks of the future అని చెప్పకుంటూ వుంటాము . రాజకీయ నాయకులు రెండు విధాలుగా ఉన్నారు . తాత్కాలిక ప్రయోజనాలు ఆశించేవారు ఒక వర్గానికి చెందినవారు . శాశ్వతమైన మంచి ప్రయోజనాల గురించి ఆలోచించేవారు రెండవ వర్గానికి సంబంధించిన వారు .

మ.12.30

ఈనాడు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిగారి నాయకత్వంలో ఈ రాష్ట్రం దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో వుంచుకుని పని చేస్తోందని తెలియజేస్తున్నాను. ఎందుకంటె, ఒక అరుదైన నాయకత్వంలో రాబోయే రోజులలో ఈ రాష్ట్రాన్ని సామాజికంగా, ఆర్థికంగా ముందుకు తీసుకువెళ్లాలనే దృక్పథంతో ఈ ప్రభుత్వం పనిచేస్తోంది. అటువంటి సమర్థవంతమైన నాయకత్వంలో కార్యక్రమాలు తీసుకోబడుతున్నాయి.

అలాగే గవర్నర్ గారి ప్రసంగంలో దీర్ఘకాలిక ప్రయోజనాలను గురించి మనమందరమూ ఆలోచించాలని తెలియజేయడం చాలా సంతోషించదగ్గ విషయం. గతంలో మన దేశ చరిత్రలో కాని, మన రాష్ట్ర చరిత్రలో కాని ఏ ప్రభుత్వాలూ కూడా ఒక దిశ కాని దశ కాని గమ్యం కాని లేకుండా పని చేసిన పరిస్థితులు వుండేవని చెప్పుకోవడంలో ఎటువంటి సందేహమూ లేదు. ఈనాడు రాష్ట్రంలో ప్రజలు ఎన్నో కష్టాలూ, ఇబ్బందులకు గురవుతున్నారంటే, ఈనాటి పరిస్థితులకు కారణం, ఆ ప్రభుత్వాలు ఎటువంటి లక్ష్యాలు కాని, ఆలోచనలు కాని లేకుండా ముందుకు నడిచినందువల్లేనని మీకు తెలియజేస్తున్నాను. ఎందుకంటె, ఈనాడు కష్టాల కడలిలో వున్న ఈ రాష్ట్రాన్ని బయటకు తీసుకురావాలనే ఉద్దేశ్యంతో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు తన సర్వ శక్తులను ఉపయోగించి ఈ రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారు.

ఇప్పుడు చాలా మంది చెబుతున్నారు. గతంలో కూడా ఎంతో చర్చ జరిగింది. ఎన్నో రకాలైన రంగాలలో ప్రగతిని ఈ రాష్ట్రంలో తీసుకొచ్చినా కూడా, ఆ ప్రగతిని బయటివారు వచ్చి పొగిడే పరిస్థితి వుంది కాని స్థానికంగా వున్న వివిధ పక్షాల వారు ఆ అభివృద్ధిని చూడలేని పరిస్థితి లో వున్నారు. రాజకీయ నాయకులంటే కొన్ని అంశాలకే పరిమితమవుతారనే భావన ప్రజలలో వుంది. కాని ఆ విధంగా కాకుండా మన యువ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో, సమాజంలో వున్న రుగ్మతలను గురించి, అంశాలను గురించి ప్రభుత్వం కాని, ప్రభుత్వాధికారులు కాని మాట్లాడే పరిస్థితి వుంది.

గతంలో ఎప్పుడూ, ఏ రాజకీయ నాయకులూ కూడా విద్య గురించి కాని, ఆరోగ్యం గురించి కాని, కుటుంబ నియంత్రణ గురించి కాని, జబ్బుల గురించి కాని ఇక్కడ ఏ సమావేశం లోనూ మాట్లాడిన పరిస్థితులు లేవు. అభివృద్ధి అంటే కేవలం ఒక రోడ్డు వేయడమో, లేక ఒక కార్యక్రమాని కే పరిమితమవడమో కాదు. సమాజంలో వున్న రుగ్మతలను పోగట్టవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుందని గుర్తించి, ఈనాటి సామాజిక అంశాలకు ఈ ప్రభుత్వం ప్రాధాన్యతను కల్పిస్తోంది. ఈనాటి ప్రభుత్వం ఆ రుగ్మతలను పోగొట్టడానికి ఒక ప్రయత్నాన్ని చిత్తశుద్ధితో చేస్తోంది. గతంలోనూ, నేడూ కూడా ఒక మంచి పరిపాలనను ఈ రాష్ట్రానికి అందించాలని ఈ ప్రభుత్వం కృషి చేస్తోంది, గౌరవ ముఖ్యమంత్రిగారు కృషి చేస్తున్నారు.

ప్రజాస్వామ్యమంటే ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజల కోసం ఎన్నుకోబడ్డ ప్రజాస్వామ్య ప్రభుత్వమని మనమందరమూ చెబుతాము. ఎన్నో సంవత్సరాలు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వున్న విషయం మనందరికీ తెలుసు. అయితే, అప్పుడు వారు ప్రజాస్వామ్య వ్యవస్థలను బలోపేతం చేయడంపై ఎప్పుడూ దృష్టి నిలపలేదనే వాస్తవాన్ని గుర్తుంచుకోవాలి. వ్యక్తులకు ప్రాధాన్యతనివ్వడం చేత వ్యక్తుల మీదనే వ్యవస్థలు ఆధారపడ్డాయి కాని, ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడానికి ఎప్పుడూ కృషి చేయలేదు. ప్రభుత్వంలో ప్రజలు భాగస్వాములు, ప్రభుత్వ విధానాలలో వారు భాగస్వాములు. ప్రజల ఆశయాలకు, ఆకాంక్షలకు అద్దం పట్టవలసిన పరిస్థితి వుంది. కాని వారి కాలంలో, ఆ విషయంలో పూర్తిగా వైఫల్యం చెందారని చెప్పడంలో ఎటువంటి సందేహమూ లేదు. ఏ విధమైన పరిస్థితులలలోకి వచ్చామంటే, ప్రభుత్వం వేరు, ప్రజలు వేరు అనే భావన

క్రింది స్థాయిలో వుండే సామాన్యుడి వరకు వెళ్లింది. ఈ అంతరం రాబట్టే ప్రజలకు ప్రభుత్వం మీద నమ్మకం కోల్పోయే పరిస్థితులు వచ్చాయి.

ఈ అంతరాన్ని తగ్గించడానికి, ప్రభుత్వాన్ని ప్రజలకు జవాబుదారీగా వుంచడానికి ఈనాడు గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుగారు కృషి చేస్తున్నారు. భాగస్వామ్య పరిపాలన అనే సిద్ధాంతాన్ని ఈ ప్రభుత్వమూ, గౌరవ ముఖ్యమంత్రిగారూ తీసుకోవడం జరిగింది. వివిధ వర్గాల ప్రజల యొక్క భాగస్వామ్యాన్ని తీసుకుని ప్రభుత్వ కార్యక్రమాలను అమలు చేయాలనేది ఈ ప్రభుత్వ సిద్ధాంతం. గవర్నరుగారి అడ్రస్‌లో కూడా ప్రజలను ప్రభుత్వంలో భాగస్వాములుగా గుర్తించడం జరిగింది. వివిధ వర్గాల ప్రజల కోసం ప్రభుత్వంలో వివిధ సంక్షేమ కార్యక్రమాలు తీసుకోబడతాయి. ఆ సంక్షేమ కార్యక్రమాలన్నిటిలో వారి భాగస్వామ్యం వున్నపుడే ఆ కార్యక్రమాలను మరింత విజయవంతంగా అమలు చేయడానికి అవకాశం వుంటుందని తెలియజేసారు. దీనిని దృష్టిలో పెట్టుకుని గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుగారు ప్రజలలో ఒక స్ఫూర్తిని తీసుకురావాలని, నీటి వినియోగదారుల సంఘాలను కాని, విద్యా కమిటీలను కాని, పల్లెల కమిటీలను కాని వేసి, ప్రతి వర్గం వారికీ ప్రభుత్వంలో భాగస్వామ్యం తీసుకురావడం జరిగింది.

అలాగే, ఈనాడు జన్మభూమి కార్యక్రమం కాని, ప్రజల వద్దకు పరిపాలన కార్యక్రమం కాని, ప్రభుత్వం తీసుకునే కార్యక్రమాలను అన్నిటినీ ప్రజలకు తెలియజేసే విధంగా చేయడం, ప్రజల యొక్క సహకారంతో ప్రభుత్వ కార్యక్రమాలను అమలు చేయడం అనే నినాదంతో ఈ ప్రభుత్వం ముందుకు పోతోంది. మనందరికీ తెలుసు, ఎన్నో సంవత్సరాలుగా వివిధ వర్గాల ప్రజలు రాజకీయాధికారానికి దూరంగా వున్నారు. తెలుగుదేశం పార్టీని స్థాపించిన తరువాత, సమాజంలో వున్న అట్టడుగు వర్గాల, బలహీన వర్గాల ప్రజలకు రాజకీయాధికారం కల్పించిన వ్యక్తి స్వర్గీయ ఎన్.టి.రామారావుగారు. ఎన్నో సంవత్సరాలుగా అధికారానికి దూరంగా వున్న ఆ వర్గాల వారిలో, 'రాజకీయాధికారంలో మేము కూడా భాగస్వాములం' అనేభావన కల్పించి, వారు సామాజికంగా, ఆర్థికంగా ముందుకు వెళ్లే విధంగా అవకాశం కల్పించింది తెలుగుదేశం పార్టీ.

అట్టడుగు వర్గాల ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా సరియైన గుర్తింపు లేకుండా ఎన్నో రకాలుగా ఇబ్బంది పడుతున్న పరిస్థితులు ఏవైతే వున్నాయో, తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి, వాటినన్నిటినీ తొలగించి, వారికి మంచి పరిస్థితులను కల్పించడం జరిగింది. మహిళల ప్రాధాన్యతను గుర్తించి, వారికి రాజకీయ స్వపరిపాలనలో భాగస్వామ్యం కల్పించింది. గతంలో కూడా మహిళలకు రాజకీయాలలో ఎక్కువగా ప్రాధాన్యతను కల్పించడానికి విశేషమైన కృషి చేసారు మన గౌరవ ముఖ్యమంత్రిగారు. వారి కృషి తెలుగుదేశం పార్టీ యొక్క విధానాలకు అద్దం పడుతోంది.

ఎందుకంటే మనందరికీ తెలుసు, శాస్త్ర సాంకేతిక రంగాలలో పెనుమార్పులు సంభవిస్తున్నాయి. ప్రపంచం యావత్తు ఒక సమైక్య కుటుంబంగా మారే పరిస్థితులను మనం చూస్తున్నాము. అటువంటి పరిస్థితులలో మన సమాజం కొత్త సవాళ్లను ఎదుర్కొనే పరిస్థితులు వున్నాయి. ఈ సవాళ్లను ఎదుర్కొనే విధంగా ప్రజలను, ప్రభుత్వాన్ని సిద్ధం చేయవలసిన అవసరం ఎంతైనా వుంది. దాని కోసం ఈనాడు మన గౌరవ ముఖ్యమంత్రిగారు సమాజంలో వున్న ప్రజల యొక్క ఆలోచనా దృక్పథాన్ని మార్చడానికి , ఈ సమాజంలో వస్తున్న మార్పులను ప్రజల అభివృద్ధికి, రాష్ట్రాభివృద్ధికి ఉపయోగించే విధంగా ముందుకు పోతున్నారు.

గతంలో ప్రభుత్వం ఆచరించే ట్రాడిషనల్ విధానాలు ఏవైతే వున్నాయో వాటిని మార్చుకుని, కొత్త, ఆచరణాత్మక విధానాలతో ముందుకు వెళ్లవలసిన అవసరం వుంది. ఎందుకంటే, ఈరోజు మారుతున్న వేగవంతమైన పరిస్థితులలో ఎవరైతే ఆ పోటీని తట్టుకుని నిలబడగలుగుతారో-- వారు వ్యక్తులు కాని, రాష్ట్రాలు కాని-- వారే ముందుకు వెళ్లగలుగుతారు. లేనట్లయితే ఎన్నో రకాలైన సంక్షోభాలను ఎదుర్కోవలసిన పరిస్థితులున్నాయి. ఇది వాస్తవమని మనందరికీ తెలుసు. ఎందుకంటే, కాలం అనేది

ఎవరి కోసమూ ఆగదు. కాలంతోపాటు మనం కూడా వేగంగా ముందుకు వెళ్లగలిగితేనే మంచి భవిష్యత్తును మనం అందించగలుగుతాము. లేకపోతే మన భవిష్యత్తు అంధకారమవుతుందని తెలియజేయడంలో సందేహం లేదు.
మ.12.40

గవర్నర్‌గారి ప్రసంగంలో కూడా ప్రభుత్వ పాత్రగానే, సంస్కరణలు మానవతా దృక్పధ అవసరాన్ని చెప్పడం చాలా సంతోషకరమయిన విషయం. ఎందుకంటే, సంస్కరణలనేవి ప్రజలకి మంచి ఫలితాలు ఇవ్వాలి. దానివల్ల ప్రజలకు దగ్గరై అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలనే దృక్పధంతో సంస్కరణలకి మానవతా దృక్పధం ఉండాలనేది ఈ ప్రభుత్వం యొక్క దృ క్పధంఅని తెలియచెస్తున్నాను. ప్రతిపక్షాలు ప్రభుత్వానికి సహకరించాల్సిన అవసరం ఉంది. కొన్ని విషయాల మీద కనీస అవగాహనలతో ఒక ఉమ్మడి కార్యక్రమాలతో ముందుకు వెళితే ఈనాటి పరిస్థితి రాదు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపుకు నడపాలి . ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండూ సమాంతరంగా నడవాలనేదే ప్రభుత్వ ధ్యేయం. ఈ రెండూ సమపాళ్లలో ముందుకు వెళితేనే వివిధ వర్గాల ప్రజల మధ్య ఆశయాలు, ఆకాంక్షలు సాధించడానికి ఆస్కారం ఏర్పడుతుంది.

మనకు స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు అయింది. ఎన్నో రకాలయిన విధానాలు ఊహించాము. ఎన్నో ప్రొడక్టివ్ పాలసీలు ఊహించడం జరిగింది. వాటి వల్ల ఎంతమేరకు లాభం కలిగిందనేది మనందరరం ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. ఈ విధానాలవల్ల కొంతమేరకు మన సామాజిక, ఆర్థిక రంగాలు దెబ్బతీసాయనడంలో సందేహం లేదు. ఈనాడు లైసెన్స్‌అనీ, పర్మిట్‌అనీ రకరకాలుగాపెడుతూ ఎంతోమంది మధ్యవర్తులు, దళారులు మధ్యకువచ్చి అవినీతికి అంకురార్పణ చేయడం జరిగిందనేది మనందరికి తెలిసిన విషయమే. దీనికి ఎవరు బాధ్యులో ఒక్కసారి ఆలోచించాలి. మొక్కై వంగనిదే మానై వంగునా? ఆదిలోనే అంతం చేయకుండా వాటిపట్ల నిర్లక్ష్యం వహించి ఈనాడు రకరకాలయిన ఆరోపణలు చేయడం అంత మంచిదికాదు. గౌరవ ముఖ్యమంత్రిగారి నాయకత్వంలోని ఈ ప్రభుత్వం అవినీతికి తావు ఇవ్వకుండా ఉండాలనే ఎన్నో ప్రయత్నాలు చేస్తోంది. అందరం కలిసి ముందుకు నడిస్తే, అవినీతిని అంతమొందించడానికి ఆస్కారం ఉంది. ఆ విధంగా సహాయసహకారాలను అందించాలని కోరుతున్నాము.

విజిలెన్స్, ఏసిబి ఇటువంటి వాటికి సమర్థవంతమయిన అధికారులను నియమించి అందులోని అవినీతిని ప్రక్షాళన చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని తెలియచేస్తున్నాను. రాజకీయ నాయకులంటే సామాన్యంగా ఏ ఒక్కరూ తమకున్న అధికారాలను పోగొట్టుకోవడానికి ఇష్టపడరు. కాని అటువంటి సాహసోపేతమయిన నిర్ణయాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకొని రాజకీయాపరమయిన విచక్షణాధికారాలను ప్రభుత్వానికి ఉన్న అధికారాలను తగ్గించాలనే నిర్ణయం తీసుకోవడం ఈ మంచి ఫలితాలను ఇస్తోందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఈనాడు కౌన్సిలింగ్ విధానం ప్రభుత్వం తీసుకొన్నదని అందరికి తెలుసు. గతంలో బిల్డింగ్ రెగ్యులేషన్స్ ఉన్నా ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్ గురించి వాటికి ఉన్న అధికారాలను తొలగించి కఠినమయిన విధానాలు పాటించే విధంగా ఎవరికి ఇఅవకాశాలు ఉన్నాయో, వారే వాటిని వినియోగించుకునే విధంగా రూపకల్పన చేయడం జరిగింది.

ఈనాడు టెండర్స్ విధానం చూసినట్లయితే అర్థమవుతుంది. ఇంతకుముందు ఎప్పుడు పేపర్లో వీటి గురించి చూసినా రకరకాల విమర్శలు ఉండేవి. ఎక్కడ చూసినా ఈ టెండర్ల విషయంలో దౌర్జన్యానికి పాల్పడ్డ సంఘటనలు ఎదురయ్యేవి. దాదాపు 150 నుండి 200 శాతం టెండర్ ఎక్సెస్ చేసి ప్రభుత్వ ధనాన్ని ఖర్చుచేయడం జరిగేది. ప్రభుత్వ ధనాన్ని సరయిన పద్ధతిలో ఖర్చు పెట్టే పరిస్థితి ఉండేదికాదు. ఇప్పుడు వాటన్నింటికి మంగళంపాడి, ఖచ్చితమయిన అభివృద్ధి కార్యక్రమాలు కట్టుదిట్టంగా అమలుచెయాలనే ఉద్దేశ్యంతో గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ టెండర్స్ విషయంలో సంస్కరణలు తీసుకువచ్చి 15 నుండి 20 శాతం మించకుండా ఎప్పటికప్పుడు టెండర్ విధానాలను రివైజ్ చేయడానికి కృషిచేస్తున్నారు. ఆ విషయం అందరికి విదితమే.

అవసరమయితే, ఫ్రాక్షనిస్ట్ ఏరియాలో కాంట్రాక్టర్స్‌కి రక్షణను పోలీసు వ్యవస్థ ద్వారా కల్పించడం, వారు పనులు చేపట్టడంలోనూ పోలీసుల సహకారాన్ని ప్రభుత్వం కల్పించిందనేది గుర్తు తెచ్చుకోవాలి.

ఈనాడు సాంకేతిక రంగం చూసినట్లయితే, ఇన్‌ఫరేమేషన్ టెక్నాలజీ ముఖ్యమయినది. ప్రజలకు మెరుగయిన సేవలను అందించి, అవినీతిని అంతమొందించాలనే ఉద్దేశ్యంతో ఈ ట్విన్స్ ప్రాజెక్ట్ , అదే విధంగా సహకార రంగంలోని రిజిస్ట్రేషన్ విషయంలో కొత్త పద్ధతులు తీసుకురావడం జరిగింది. వీటన్నింటిద్వారా ప్రభుత్వ అధికారులను మరింత జవాబుదారీ చేసి అవినీతిని అంతమొందించే విషయంలో చంద్రబాబునాయుడుగారు కృషి చేస్తున్నారని తెలియచేస్తున్నాను. ఇప్పుడు వ్యవసాయ రంగం గురించి పెద్దలు పుష్పరాజ్‌గారు మాట్లాడారు. ఈనాడు ధైర్యంగా అందరం రైతే రాజని చెబుతాము. ఈనాడు అత్యధిక జనాభా వ్యవసాయం మీదనే ఆధారపడిఉన్నారు. వ్యవసాయ విధానం మీద కాంగ్రెస్ పార్టీవారు స్పష్టమయిన విధానాన్ని తీసుకోలేకపోయారు. ఈ రాష్ట్రంలో స్పష్టమయిన వ్యవసాయ విధానం రూపొందించడంలో కాంగ్రెస్‌పార్టీ వైఫల్యం చెందింది. ఈ రాష్ట్రానికి మొట్టమొదటిసారిగా వ్యవసాయ విధానాన్ని ఈ ప్రభుత్వం రూపొందించడం జరిగింది.

ఈనాడు ఉదయం కాంగ్రెస్ పార్టీ వారిని చూసాము. మొన్న గవర్నర్‌గారి ప్రసంగం జరిగేటప్పుడూ, రైతుల గిట్టుబాటు ధరలు అని పోస్టర్స్ పెట్టారు. మొసలి కన్నీరు కార్చడం వారు మానుకోవాలి. వారి హయాంలోవ్యవసాయం నిర్లక్ష్యం చేయబడింది. ఈనాడు రైతుకు గిట్టుబాటు ధర విషయంలో 5 సంవత్సరాల కాలంలో మార్క్‌ఫెడ్ ఇంటర్‌వెన్షన్ ప్రోగ్రామ్ క్రింద మార్క్‌ఫెడ్, నాఫెడ్‌ను తీసుకువచ్చి అటు పత్తి, ఇటు మిర్చిని కొనడం జరిగిందని తెలుపుతున్నాను. ఈ విషయంలో ఒక సంఘటన చెప్పాలి. 1996లో ఈ రాష్ట్రంలోని పత్తి రైతులు, దిగుమతులను ఆపాలని పత్తికి గిట్టుబాటు ధర అందించాలని ఆనాడు రైతులంతా ఆందోళన జరిపారు. అప్పుడు ప్రధానిగా పి.వి. నరసింహారావుగారు ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రింద దిగుమతులను ఆపి ఎగుమతులను పెంచే అవకాశం ఇవ్వండనీ, అవసరమయితే మేము కూడా కొంటామని చెప్పినాకూడా, నాటి కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వం సహకరించలేదు. ఈనాడు ప్రభుత్వం మార్క్‌ఫెడ్, నాఫెడ్ సంస్థల ద్వారా రైతులవద్దకు వెళ్లి వారి పంటను కొన్న పరిస్థితులను ఒక్కసారి గుర్తుంచుకోవాలని చెబుతున్నాను. ఎందుకంటే రైతులకు గిట్టుబాటు ధర లేనప్పుడు ప్రభుత్వ ఏజెన్సీలద్వారా గిట్టుబాటు ధర కల్పించి మార్కెట్ స్థిరీకరణ కోసం ఈ ప్రభుత్వం కృషి చేసిందని నేను తెలుపుతున్నాను.

గతంలో వాణిజ్య పంటల విషయంలో సమస్య ఎదురయ్యింది. వరి పంటకు సంబంధించిన సమస్యను ఎప్పుడూ ఎదుర్కోలేదు. ఇది ఊహించని సమస్య. ఈ సమస్య గురించి పెద్దలు చెప్పారు. గతంలో బర్మా దేశం నుండి ధాన్యం వచ్చినప్పుడు రెండు రూపాయలకు ధాన్యం పడిపోయిందని చిన్నప్పటి విషయాలు చెప్పడం జరిగింది. ఈనాడు ఇటువంటి తీవ్రమయిన సమస్య మొట్టమొదటిసారిగా వరి పండించే రైతు ఎదుర్కోవడం జరిగింది. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు ఎంతో శ్రద్ధ వహించడం జరిగింది. క్యాబినెట్ మంత్రులను పంపించడం, కేంద్ర ఆహార శాఖామంత్రితో మాట్లాడడం, ఎఫ్.సి.ఐ సేకరణ ముమ్మరం చేయడం తద్వారా కేంద్రం పై వత్తిడి తీసుకురావడం మొదలగునవి చేయడం జరిగింది. కేంద్రంలో విధానాలు మార్పు చేయవలసిన అవసరం ఉంది. ముఖ్యంగా గుంటూరు జిల్లాలో కొన్ని ప్రాంతాలలో రైతులకు ధాన్య సేకరణ విషయంలో సరిగ్గా లేదు. అందుకుగాను కొన్ని రిలాక్సేషన్స్ కావాలని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపించడం జరిగింది. వివిధ రాజకీయ పార్టీల శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు ఉన్నారు. వారందరి సహాయ సహకారాలను తీసుకొని ఈ రిలాక్సేషన్ విషయం సాధించినట్లయితే తప్పకుండా వరి పండించే రైతుకు గిట్టుబాటు ధర కల్పించే అవకాశం ఉందని తెలియచేస్తున్నాను.

రాష్ట్ర ప్రభుత్వానికి దీనిలో కొన్ని పరిమితులు ఉన్నాయి. అవి ఏ మేరకు ఉన్నాయో అందరికీ తెలిసినా, రాజకీయపరమయిన స్వప్రయోజనాల కోసం ఈ ఇష్యూని తీసుకోవడం సరయిన విధానం కాదు. వారంతా తమ చేయూతను, సహకారాన్ని అందించి ఈ రాష్ట్రరైతులను కాపాడే విధంగా ప్రభుత్వంతో కలిసి ముందుకు పోవాలని కోరుతున్నాను.

మ. 12.50

ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను అమలు చేయడానికి కృషి చేస్తోంది. గవర్నర్ గారు తన ప్రసంగములో పేర్కొన్న పలు కార్యక్రమాలఅమలు కోసం అనేక రకాలైన విధానాలను అమలు చేస్తోంది. ప్రభుత్వం ప్రతిపాదించిన పాలసీల యింప్లిమెంటేషన్‌కి గాను అవిరళ కృషి ప్రభుత్వం చేస్తోంది. గత ప్రభుత్వాలు వాస్తవాలను ప్రజలకు తెలియజేయక కేవలం రాజకీయ ప్రయోజనాల గురించే ఆలోచించాయి. కానీ, ఈనాడు ముఖ్యమంత్రి గారు 14 ప్రాధాన్యతా రంగాలకు సంబంధించిన శ్వేత పత్రాలను విడుదల చేశారు. ప్రజలకు వాస్తవాలను తెలియజేయడమే ప్రభుత్వం యొక్క ముఖ్యోద్ధేశముగా భావించి, ప్రజలను చైతన్యవంతులను చేయడానికి కృషి చేస్తోంది. ఈ శ్వేత ప్రతాలను ప్రభుత్వం విడుదల చేస్తే ప్రతిపక్షాలు ఆ పత్రాలను చదివి వాటిలో ఏమైనా లోపాలు ఉంటే వాటిని సరిదిద్ది ప్రభుత్వానికి సలహాలు ఇవ్వాలి. కాని వారు అలా చేయకుండా రాజకీయం చేస్తున్నారు. ప్రభుత్వం శ్వేత పత్రాలు విడుదల చేయకపోతే శ్వేత పత్రాలను విడుదల చేయాల్సినదిగా వత్తిడి తెచ్చారు. ప్రభుత్వం శ్వేత పత్రాలను విడుదల చేసిన పిదప రాజకీయ స్వప్రయోజనాల కోసం బ్లాక్‌పేపర్స్ అని విడుదల చేసి ప్రజలను అయోమయ స్థితిలోకి తీసుకువెళుతున్నారు. కాంగ్రేస్ పార్టీ వారు సంబంధిత శ్వేత పత్రాలపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి శాసనసభ సమావేశాలలో సమగ్రమైన చర్చ జరిగేట్లు చూడాల్సింది పోయి ఉప ఎన్నికల జరుగుతున్నాయని ఏదేదో చెపుతున్నారు. ఎలక్షన్ కమీషన్ ఉంది. తెలుగుదేశం తరఫున మేము వెళ్లి మా అభిప్రాయాలు చెపుతాము, వారి పార్టీ తరపున వారు వెళ్లి వారి అభిప్రాయాలు ఎలక్షన్ కమీషన్‌కి చెపుతారు. కమీషనే తుది నిర్ణయం తీసుకొంటుంది. అటువంటి వాటిని ఈ సభలోకి తీసుకువచ్చి ఉదయం ఏ విధంగా చేశారో గంటన్నర సమయాన్ని ఎట్లా వృధా చేశారో మనందరం నేడు చూశాము. శ్వేత పత్రాలపై సరైన సూచనలు చేస్తే ముఖ్యమంత్రి గారు పరిగణలోకి తీసుకొని అమలులోకి తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నారు. ఇటువంటి సమయములో చారిత్రాత్మకమైన సలహాలు ఇవ్వాలి. రాజకీయాలు చేయదలిస్తే ప్రజలే అర్థం చేసుకొంటారని తెలియజేస్తున్నాను. ప్రజలు తెలుగుదేశం పార్టీకి వెన్నంటి ఉంటారని తెలియజేస్తున్నాను.

వెనుకబడిన ప్రాంతాల గురించి ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇది చాలా తీవ్రమైన సమస్య. వెనకబడిన ప్రాంతాలు ఒక్కసారే వెనుకబడవు. వివిధ ప్రభుత్వాలు, అధికారములో ఉన్న వ్యక్తుల నిర్లక్ష్యానికి నిదర్శనమే ఈ వెనుకబడిన ప్రాంతాలని తెలియజేస్తున్నాను. ప్రజల వెనుక బడిన తనాన్ని అడ్డు పెట్టుకొని, వివిధ నినాదాలతో కొందరు ముందుకు వచ్చి వారి ప్రయోజనాలను కాపాడుకొంటున్నారు. ఆ ప్రాంతాల అభివృద్ధికి వారు ఏమాత్రం కృషి చేశారో ఒకసారి ఆత్మావలోకనం చేసుకోవాలని కోరుతున్నాను. కోస్తా, రాయలసీమ, తెలంగాణా, ఆంధ్రా మొదలైన ప్రాంతాలలో వెనుకబడినతనం ఉంది. ఆ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ద్వారా స్పష్టమైన ప్రణాళికల కోసం కృషి చేయాలిసన అవసరం ఉంది. వెనుకబడిన ప్రాంతాలలో మౌలిక సదుపాయాలైన విద్యా, ఆరోగ్యం, నీరు వంటివి కల్పించడానికి ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తోంది. ''వెలుగు'' లాంటి పథకం వెనుకబడిన ప్రాంతాలలోని పేద వర్గాల వారిని ఆర్థికంగా, ముందుకు తీసుకు వెళ్లే విధంగా కృషి చేస్తోంది.

అంతర్జాతీయ సంస్థల నుండి వచ్చే నిధులు, ప్రభుత్వం విడుదల చేసే నిధులు కలిపి అభివృద్ధి సాధించడానికిరాబోయె 5 సంవత్సరాలో ప్రభుత్వం నిర్ధిష్ట ఆలోచనతో ముందుకు పోతోంది. ఆ విధంగా ముఖ్యమంత్రి గారు కృషి చేస్తున్నారు. సమాజంలోని ఎక్స్‌ట్రిమిజం, నక్సలిజం మరియు ఫ్యాక్షనిజం అన్నవి వెనుకబడిన తనానికి అద్దం పడుతున్నాయి. ఎప్పుడైతే ఆ ప్రాంతాలు అభివృద్ధి పథంలో ముందుకు వెళతాయో అప్పుడే అక్కడి ప్రజలు ముందుకు వెళ్లడానికి ఆస్కారం ఏర్పడుతుంది. ఆ విధంగా సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది. గౌరవ ముఖ్యమంత్రి గారు ఆ మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తున్నారు. నక్సలిజంని అదుపు చేయడానికి ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి వస్తోంది. ఎక్కడైతే విద్య, ఆరోగ్యం, నీరు లాంటి సదుపాయాలు ప్రజలకు అందుతాయో అప్పుడు వారి యొక్క దృక్పదము మారి

జనజీవన స్రవంతిలోకి రావడానికి ఆస్కారం ఏర్పడుతుంది. పోలీసు అధికారులు కొన్ని గ్రామాలను దత్తత తీసుకొని అనేక సౌకర్యాలు కల్పిస్తున్నారని నేను మొన్నీ మధ్యన పేపర్‌లో చదివాను. ఆ విధమైన మార్పులు అవసరమని అందరూ గుర్తుంచుకోరు. ఆ మార్పు కోసం కృషి చేయాలని కోరుతున్నాను. వెనుకబడిన ప్రాంతాలలో పేదరిక నిర్మూలనకు, ఉపాధికల్పనా కార్యక్రమాల అమలుకు ఈనాడు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఈనాడు ప్రభుత్వ పరంగా ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారు. నీటికి అడ్డంపట్టే విధంగా రాబోయే రోజుల్లో ప్రభుత్వం కృషి చేయడం జరుగుతోందని తెలియజేస్తున్నాను.

గవర్నర్ ప్రసంగంలో గౌరవ ముఖ్యమంత్రి గారి యొక్క ఆలోచనలను, ప్రబుత్వం యొక్క ధ్యేయాన్ని తెలియజేయడం జరిగింది. వివిధ రంగాల అభివృద్ధికి, వెనుకబడిన ప్రాంతాల ప్రజలందరికి సంక్షేమ కార్యక్రమాలు అందించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తోంది. సామాన్య ప్రజానీకానికి సంబంధించిన ఆలోచనలను, వారికి కావాల్సిన ఆకాంక్షలను ప్రతిబింబించే విధంగా గవర్నర్ గారి ప్రసంగం ఉందని తెలియజేస్తున్నాను.

ముఖ్యమంత్రి గారి నాయకత్వములో 'స్వర్ణాంధ్రప్రదేశ్' ని రూపొందించడానికి ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కోరుతున్నాను. రాష్ట్రాన్ని అభివృద్ధిపరిచే విషయంలో ముఖ్యమంత్రి గారు ఎప్పుడూ ముందుంటారు. రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం కావాలని, రాష్ట్రాభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతముగా ఉండాలని గౌరవ ముఖ్యమంత్రి గారు మాకు నేర్పారు. ప్రతిపక్ష సభ్యులు సహకరించి రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధి పరచుటకు మరియు స్వర్ణాంధ్రప్రదేశ్ గా రూపొందించడానికి ముఖ్యమంత్రి గార్కి సహాయ సహకారాలు అందించాలని కోరుతున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. జై హింద్, జై జన్మభూమి.
మ. 1.00

శ్రీ డి. శ్రీనివాస్ :- అధ్యక్షా, మొన్నటి రోజు సంప్రదాయబద్ధంగా గవర్నరుగారు సభనుద్దేశించి ప్రసంగించడం జరిగింది. ప్రజాస్వామ్యంలో యిది ఒక ఆనవాయితీగా, ప్రతి సంవత్సరం మొదటి సెషన్ మొదటి రోజు గవర్నరు గారు ప్రసంగించడం జరుగుతోంది. ప్రభుత్వం గత సంవత్సరం చేపట్టిన కార్యక్రమాలు , అది సాధించిన ఘనతలను, భవిష్యత్తులో ప్రభుత్వం ఏమి చేయదలచు కున్నదో ఆ కార్యక్రమాలను విశ్లేషించి సభ్యులను ఉద్దేశించి తెలుపడం ఆనవాయితీ. ఈ నూతన సహస్రాబ్దిలో మనం వుండటం మన అదృష్టం . మనకే ఈ అవకాశం లభించింది. ఈ సహస్రాబ్దిలో మొట్టమొదటి రోజు ముఖ్యమంత్రి గారు ప్రసంగం చేశారు. దానిని పత్రికలలో చదివాము. ఫలానా వ్యవస్థలో పెను మార్పులు, సంస్కరణలలో కోరుతున్న స్థాయీ వికేంద్రీకరణ, పంచాయితీల సామర్థ్యం పెంపుదల, సర్కారు జోక్యం తగ్గింపు గూర్చిన చర్చ. "2000 Regrets Naidu"; "C.M.hopeful for clarity in thought"; "New Work Culture in 2001" ఈ విధంగా చాలా పేపర్లలో చాలా విధాలుగా రాశారు. స్వయంగా ముఖ్యమంత్రి గారు నూతన సంవత్సరంలో నూతన విధానాలను అవలంభించి, పాలనా వ్యవస్థలో మార్పులు తెచ్చి, తాను కూడా నూతన ముఖ్యమంత్రిగా వ్యవహారం చేస్తూ, ఇంతవరకూ పరిపాలనలో వున్నటువంటి లోపాలన్నింటినీ సరిదిద్దుకొని , రాష్ట్ర ప్రగతికి, పురోభివృద్ధికి, ప్రజా సంక్షేమానికై ముఖ్యంగా అట్టడుగున వున్న బలహీన వర్గాల సంక్షేమానికై తాను తన జీవితాన్ని అంకితం చేస్తూ, క్రొత్త రూపకల్పనలతో, చక్కని విధానాలతో పరిపాలన యిస్తామని చెప్పడం హర్షదాయకమని చెప్పవచ్చు. దీనిని దృష్టిలో పెట్టుకొని గవర్నరుగారి ప్రసంగంలో చాలా చాలా ఆశాజనకమైన భావన వుంటుందని ప్రజలనుకున్నారు. ఎందుకంటే వారి విధానాలలో లోపాలు వున్నాయని వారు ఒప్పుకున్నారు. మార్పులు చేస్తామన్నారు. మార్పులు తెస్తామన్నారు. బడ్జెట్ వ్యవహారంలో కూడా మార్పులు తీసుకువస్తామని అన్నారు. జీరో బేస్డ్ బడ్జెట్ ఉండదని ఆర్థిక శాఖా మంత్రి గారు స్టేట్‌మెంటిచ్చారు. జీరో బేస్డ్ బడ్జెట్ కొనసాగుతుందని ముఖ్యమంత్రి గారు మళ్లీ స్టేట్‌మెంటిచ్చారు. ఇవన్నీ చూస్తూ వుంటే, పరిస్థితి ఆశాజనకంగా లేదు. వ్యవహారం ఎక్కడకు దారి తీస్తుందోనని అనిపిస్తోంది. ఆందోళన కలుగుతోంది. ఆ తర్వాత నిజంగా గవర్నరు గారి ప్రసంగం విన్న తర్వాత ఆశ్చర్యం వేసింది. వారి ఉపన్యాసం సైజు కూడా తగ్గిపోయింది. మీరు చాలా

సీనియర్ శాసనసభ్యులు. చాలా సంవత్సరాల నుంచి బడ్జెట్ ప్రసంగాన్ని చూస్తున్నారు. 35 – 45 పేజీలు ఉండేది, ఈనాడది చాలా తక్కువగా ఉంది. ఈ ప్రభుత్వం అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలను చేస్తున్నామని, ఎంతో బ్రహ్మాండమైన పరిపాలన ఇస్తున్నామని అంటున్నారు. ఆ కార్యక్రమాలన్నింటినీ ప్రిసైజ్‌గా 15 పేజీలలో చెప్పారు. 14వ శ్వేత పత్రంలో, వ్యూహ పత్రంలో ఏవో చెప్పారు. ఆ పత్రాల గురించి ఎందుకంటున్నామంటే అందులో ఏమి వ్యూహం వుందో, ఏమి స్ట్రేటజీ ఉందో ఎవరికీ అర్థం కావడం లేదు. గవర్నరు ప్రసంగం కేవలం 15 పేజీల స్ట్రేటజీ పేపరుగా ఉంది తప్ప అందులో ఏమీ పస లేదు. అందులో దురదృష్టవశాత్తు ఒక చక్కని పరిపాలన, దీక్ష కలిగిన రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నరుగా చేసిన రంగరాజన్ గారు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కంట్రోల్ చేసే శక్తిని కలిగివున్నవారు, ఓవర్ డ్రాఫ్ట్‌ను ఆపగలిగిన శక్తి గల పదవిలో కొనసాగిన వారు. అటువంటి రంగరాజన్ గారితో ఈ అబద్ధాల మూటను చదివించారు. అది నిజంగా చదివిన తర్వాత ఆయన ఇంటికి వెళ్లి, ఎంతో బాధపడ్డారని అనిపిస్తున్నది. బాధ పడ్డారు కూడ. ఫైనాన్స్ ఫైల్ పైన విడుదల చేసిన ఫిజికల్ రిఫామ్సు స్ట్రేటజీ పేపర్, గవర్నరు అడ్రస్‌ను రెండింటినీ పరిశీలిస్తే అర్థమయ్యేది రాష్ట్ర ప్రజల పైన పెనుభారం పడుతున్నదని. రానున్న రోజులలో వారు త్యాగం చెయ్యాలని గవర్నరు గారన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజలు ఆదుకోవాలని అన్నారు. రాష్ట్రాభివృద్ధి కొరకు ప్రజలు తోడ్పడా లన్నారు. నేను దీనితో ఏకీభవిస్తున్నాను, కానీ ఏ పరిస్థితులలో ప్రజలు త్యాగాలు చేయాలి అనేది తెలియాలి. మీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ప్రజలతో త్యాగాలు చేయిస్తూనే వున్నారు. ప్రజలకు ఆ శక్తి ఉందా? గత సంవత్సరం నాలుగు మాసాల నుంచి ఏ ఒక్క వస్తువు ధర అయినా తగ్గిందా? ఈరోజు బియ్యాన్ని ఐదున్నర రూపాయలకు తీసుకుపోయారు. కిరోసిన్ ఆరు రూపాయలు దాటిపోయింది. పల్సెస్, యూరియా వంటి వాటి ధరలు కూడా విపరీతంగా పెంచి, '' అయ్యా ప్రజలారా, ఈ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పథంలో నడవాలంటే మీరు ప్రభుత్వాన్ని ఆదుకోవాల్సిన అవసరం ఉంది'' అన్నారు. ఇదేమైనా సమంజసంగా వుందా?

మ.1.10

రానున్న బడ్జెటులో చాలా క్లియర్‌గా అర్థం అవుతుంది. సమర్థవంతమైన ఫైనాన్సు మంత్రిగారు ఉన్నారు. ఆయన ట్యాక్సి ఫ్రీ బడ్జెట్ అని స్టేట్‌మెంటు కూడా ఇచ్చారు. ఒకసారి జీరో బేస్డు బడ్జెట్ కొనసాగుతుందని ముఖ్యమంత్రిగారు అన్నారు. ''జిరో బేస్డు విస్మరించేది లేదని బాబుగారు అన్నారు.'' ''పీకలు మీదకు వ స్తేనే పైసా రాల్చురా, జీతాలకే దిక్కులేక జిరో బేస్డుబడ్జెటు వస్తే'' విజయవాడ నుండి ఫైనాన్సు మంత్రిగారు ఏమన్నారు అంటే Government would present tax free Budgetఅన్నారు. ఈ రకమైన పరస్పర మైన అవగాహన లేని స్టేటుమెంటు ప్రభుత్వం తరుపున వస్తావుంటే ప్రజలు ఏమి అర్థం చేసుకోవాలని అనే మాట నేను అడుగుతున్నాను. ఈ రోజు ప్రజలు ఇప్పటికే చాలా ఇబ్బందులో ఉన్నారు. దయచేసి వారి పైన ఇంకా భారం మోపే ప్రయత్నం చేయకండి. శ్వేత పత్రంలో ఫైనాన్షియల్ పోజిషన్ చాలా క్లియర్‌గా చెప్పారు. దాంట్లో ఈ రాష్ట్రానికి వస్తున్న ఆదాయం కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే షేర్ ఈ సంవత్సరానికి సుమారు 7,304 కోట్ల రూపాయలు. అది మన ఫైనాన్షియల్ ఏజెన్సీల నుంచి తెచ్చిన లోన్ కి ఇంటరెస్టు కట్టడానికే సరిపోతుంది అనే మాట అన్నారు. రాష్ట్ర రెవెన్యూ ఆదాయం సుమారు 12,513 కోట్ల రూపాయలు ఉంటే ప్రభుత్వ ఉద్యోగుల జీతబత్యాలు ఇవ్వడానికే సరిపోతుంది అన్నారు. కనుక వచ్చే ఆదాయం అంతా పోయింది. కనుక అభివృద్ధి ఏరకంగా జరుగుతుంది అంటే అభివృద్ధి మొత్తం కొత్తగా రుణాలు తీసుకొని వచ్చి చేస్తామన్నారు. ఇది ఏరకమైన ఫైనాన్షియల్ ప్లానింగో నాకు అర్థం కావడంలేదు. కొత్త రుణాలు తీసుకొనివచ్చి మేము అభివృద్ధి చేస్తాము అంటున్నారు. రానున్న సంత్సరాలలో దాని పైన ఇంటరెస్టు కట్టవలసిన అవసరం వుంది. మీ ప్రభుత్వం ప్రజలపైన భారం ఒకసారి చూసినట్లయితే 1995–96లో సొంత రెవెన్యూ 5048 కోట్ల రూపాయలు ఉంటే ఇప్పుడు 12,513 కోట్ల రూపాయలకు వచ్చింది. 5 సంవత్సరాలలో 7,500 కోట్ల రూపాయలు భారాన్ని వేశారు. అదే రకంగా 1995–96లో కేంద్ర ప్రభుత్వం 4,149 కోట్ల రూపాయలు వుంటే ఇప్పుడు 7,304 కోట్ల రూపాయలు. కేంద్ర ప్రభుత్వం నుంచి పడ్డ భారం 3,200 కోట్ల రూపాయలు. ముఖ్యంగా గత సంవత్సరంలోపల పెరిగిన ధరలు అందులోవిద్యుచ్ఛక్తి షాక్ మరువలేని షాక్. ఆ షాక్ చేతికో కాలికో తగిలినది కాదు. క్రింద కాలు నుంచి తల దాకా కొట్టిన షాక్. ఆ షాక్ నుంచి ప్రజలు తేరుకొనే పరిస్థితిలో లేరు. ఈ రకంగా ప్రజలను భయభ్రాంతులు చేసి ఈ రాష్ట్రాభివృద్ధికి ఇంకా వారి పైన భారం మోపుతామంటే, వారి నడ్డి విరగకొడతామని

అంటే ప్రజలు ఏరకంగా సహిస్తారు? రాష్ట్ర ప్రభుత్వం అనేది You are the custodians of the people of the State. ప్రజల యొక్క బాగోగులు బాధ్యత వహించవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉన్నది. బ్యాలెన్సు ఎకానిమీ అనేది ఉండాలి. డిమాండ్ సప్లయిలో కూడా పద్ధతి ఉండాలి. ప్రభుత్వ ఖర్చులు అన్నీ ఆదాయానికి తగ్గట్టుగా ఉండాలి . ఈ వ్యవహారం ఒక చిన్న కుటుంబం వాళ్లు ఆలోచిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం హైటెక్ విధానంలో లెక్కల్లో పెన్సిల్, పెన్నుతో కష్టం అవుతుందని ఇప్పుడు కంప్యూటర్సు ప్రవేశపెట్టారు. ఈ కంప్యూటర్ యుగంలో కూడా ఈ రకమైన ఇంబ్యాలెన్సు ఎకానమీ , సరైన ప్లానింగ్ లేకుండా వ్యవహరించడం ఏమాత్రం బాగాలేదు. మేము రుణాలు తేవడానికి వ్యతిరేకమని పదే పదే అధికార పక్షం వారు అంటున్నారు. మేము ఎప్పుడు రుణాలు తేవడానికి వ్యతిరేకం కాదు . మా ప్రభుత్వం రుణాలు తెచ్చింది. But loan .... for what and which sector Productivity should be the criteria మనం చేసే ఇన్‌వెస్టుమెంటికి ఆదాయాన్ని తేవాలి. మనకు వచ్చే రాబడికి తెచ్చుకొనే రుణానికి , ప్రభుత్వ ఉద్యోగుల జీతబత్యాలకి , అభివృద్ధికి వీటి అన్నిటికి ప్రపోషనేట్ రేషియోగా ఖర్చులు, బ్యాలెన్సు చేసే విధానం ఉండాలి. ఇది ఏదీ లేకుండా ఇష్టానుసారం వ్యవహరిస్తూ వుంటే రాష్ట్రం ఎక్కడికి పోతుంది అనేది గ్రహించవలసిన అవసరం మీపైన ఉన్నది అనే విషయాన్ని నేను మనవిచేస్తున్నాను. రానున్న బడ్జెటు లో ఫైనాన్సు మినిస్టర్‌గారు భారాలు వేసే ప్రయత్నం చేయకుండా ఉండవలసిన అవసరం అనే విషయాన్ని మనవిచేస్తున్నాను. ఈ రాష్ట్రం ఆగ్రో బేస్డ్ ఎకానమీ రాష్ట్రమే కాకుండా దేశమే ఆగ్రో బేస్డ్ ఎకానమీపై ఆదారపడి ఉన్నది. రైతు దేశానికి, రాష్ట్రానికి వెన్ను ఎముక అని చెప్పుకొని వెన్నుఎముకనే విరగకొడుతున్నాము వాస్తము కాదా ఇది. రైతులు ఏరంగంలోనైనా సంతషంగా ఉన్నారా? ఏఒక్క రైతు కుటుంబం కూడా సంతోషంగా ఉన్నదని నేను అనుకోను. ఈ అసెంబ్లీలో ఉన్న రైతులు కూడా వేరే బిజినెస్ ఉంటే తప్పా నిజమైన చిన్న, సన్నకారు రైతు , కొద్దో గొప్పో ఎక్కువ భూమి ఉన్న రైతులు, కేవలం భూమి మీద ఆధార పడే రైతులకు మెంటల్ పీస్ లేకుండా పోతోంది. ఈ రోజు మిత్రులు మాట్లాడుతూ అగ్రికల్చర్ పాలసీలో కాంగ్రేస్ పార్టీకి విధానం లేదన్నారు. మేము అధికారంలో ఉన్నప్పుడు రైతుల పరిస్థితి ఎలాగుఉండేది. మీ పార్టీలో సగం మంది మా పార్టీలో ఉన్న వారే ఉన్నారు. కనుక ప్రజలను అడగండి, స్టాటిస్టిక్సు తీయండి, రికార్డ్సు ఉన్నాయి. మా విధానం సంగతి మేము చెబుతాము .మీ విధానం ఏమిటీ? ఇన్‌పుట్సు సప్లయి చేస్తే ఇన్ ఫీరియర్ క్వాలిటీ సీడ్సు, ఇన్‌ఫీరియర్ క్వాలిటీ సీడ్సువల్ల పంట బాగా పండలేదు. ప్రభుత్వం సరఫరా చేసిన పురుగు మందుల వలన పురుగులను తినమంటే పంటలనే తినివేశాయి. ఇంత బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తే ప్రభుత్వం తీరా చూస్తే సరైన పంట రాలేదని రైతు వాపోతావుంటే గిట్టుబాటు ధరలేదని అయ్యోరామా అని రైతులు అంతా మొత్తుం కుంటా వుంటే ప్రభుత్వం నుంచి స్పదన లేదు. కాంగ్రేస్ పార్టీ తరుపున మా అధికార ప్రతినిధి సీనియర్ నాయకుడు శ్రీ రోశయ్యగారు ప్రెస్ టీమ్‌ని తీసుకొని బయలుదేరి రాష్ట్రంలో ఉన్న మార్కెట్టుయార్డ్సు అన్నీ విజిట్‌చేసి వచ్చినా ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లులేదు. దానికి సాక్షిగా ప్రెస్ గ్యాలరీలో ఉన్న చాలామంది ప్రెస్ వాళ్లు వచ్చారు. ఈ వార్తలు అన్నీ పేపర్లో వచ్చాయి. కనుక గుడ్డిగా మాట్లాడుకోవలసి అవసరం ఏమాత్రం లేదు. అప్పుడు ముఖ్యమంత్రిగారు స్పందించి మార్కెట్‌యార్డ్స్ విజిట్ చేశారు. **Better late than never** అని ఫీల్ అయ్యి ముఖ్యమంత్రిగారు మార్కెట్‌యార్డులోకి వెళ్లి అధికారులను తిట్టడం, ట్రేడర్సును కోప్పడడం, రైతుల పక్షాన మాట్లాడడం . అసలు రాష్ట్రంలో అడ్మినిస్ట్రేషన్ ఎవరు నడుపుతున్నారు.

ను.1–20

అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు అపోజిషన్ రోల్ ప్లే చేస్తున్నారు. అధికారులను మందలించిన తరువాతనే మార్కెట్లో ఎంటర్ అయ్యారు. అప్పటికే రైతులు 50 నుండి 80 శాతం వరకు సరుకులు అమ్మేసుకున్నారు. అప్పటికే రైతుల దగ్గర ఏమీ మిగల్లేదు. మా తెలంగాణాలో ప్యాడీ 90 శాతం ఐపోయింది.పల్సెస్ కూడా అమ్మేసుకున్నారు. పసుపు మా ప్రాంతంలో ఎక్కువ పండిస్తారు.దానిని కొనే నాథుడే లేకపోయారు. చాలా తక్కువ ధరలకు అమ్ముకున్నారు.ఆల్ ది అగ్రికల్చరల్ ప్రొడక్ట్స్‌కు సపోర్ట్ ప్రైస్ లేదు. సపోర్ట్ ప్రైస్ ప్రభుత్వం చాలా ఆలస్యంగా అనౌన్స్ చేసింది. కాని ఇంప్లిమెంటేషన్ జరగలేదు. కేంద్రమంత్రి గారు వచ్చారు. వారితోపాటు సివిల్ సప్లైస్ మినిస్టర్ గారు నాలుగు మార్కెట్ యార్డ్స్ తిరిగారు. అధ్యక్షా ఎంత కొనుగోలు చేశారని ప్రశ్నిస్తున్నాను. నా సొంత నియోజకవర్గం నిజామాబాదుకు సెంట్రల్ మినిస్టర్ గారు, జనార్ధనరెడ్డి గారు వచ్చారు.రైతుల మీటింగ్ పెట్టారు.

అందులో రైతులే లేరు. There were only merchants and rice millers. అయితే అధ్యక్షా మీరు ఎంత మటుకు కొనుగోలు చేశారు? ఇంత జరిగాక కేంద్ర మంత్రి గారు లోక్‌సభలో మాతో రాష్ట్ర ప్రభుత్వం సహకరించడం లేదన్నారు.మావంతు 70 శాతం కొనుగోలు చేయడానికి కావలసిన డబ్బును మేము హైదరాబాద్ ఎఫ్.సిఐ. డిస్పోజల్‌లో పెట్టాము. రాష్ట్రప్రభుత్వం తన వాటా30 శాతం కొనుగోలుకు ముందుకురావడం లేదని తప్పు పట్టారా లేదా?

(అధికార పక్షం వైపు నుంచి అభ్యంతరాలు)

రాష్ట్రప్రభుత్వం తన వాటా కొనుగోలుకు ముందుకు రావడం లేదని చెప్పిన మాట వాస్తవమా కాదా?తెలుగు దేశం ఎంపీలు గగ్గోలు పెట్టిన మాట వాస్తవమా కాదా అని అడుగుతున్నాను. ఫైనల్‌గా జరిగింది ఏమంటే ప్రభుత్వం రైతులను ఏవిధంగా ఆదుకోవాలో ఆ విధంగా ఆదుకోలేదని చెప్పడంలో ఏమాత్రం తప్పు లేదని మనవిచేస్తున్నాను.

(అంతరాయం )

అంతేగాకుండా రైతులనాదుకోవడంలోప్రభుత్వంతో పాటు అందరి బాధ్యత వుంది. అపోజిషన్‌లో వున్నప్పటికీ మా సహకారాన్ని ప్రతిచోటా అందించాము.ఏ సహాయం కావాలో అందించాము. దేశానికి, రాష్ట్రానికి వెన్నెముక ఐనటువంటి రైతులను ఆదుకొవలసిన బాధ్యత అందరి మీదా వుంది. అధ్యక్షా ఈమధ్య ఒకటి భలే నేర్చారు. ఏది జరిగినా దీనికంతటికీ కాంగ్రెస్ పార్టీనే కారణమని చెబుతున్నారు.ఘాట్ ఒప్పందం పైన సంతకం పెట్టింది కాంగ్రెస్ వారేనని అంటున్నారు. అధ్యక్షా కేవలం భారతదేశం ఒక్కటే పెట్టిందా? ప్రపంచంలోని చాలా దేశాలు పెట్టాయి. భారత దేశంలో కేవలం ఆంధ్రరాష్ట్రం ఒక్కటే ఉందా అధ్యక్షా? ఇతర రాష్ట్రాలు కూడా వున్నాయి ఇతర రాష్ట్రాలలో కూడా ఈ పరిస్థితి ఉందా అని అడుగుతున్నాను.

(అంతరాయం )

SRI N.CHANDRABABU NAIDU: You have raised a valid point and I am happy for it. మీ పార్టీ డబ్ల్యుటిఓకు కట్టుబడి వున్నారా లేదా? మీరు సంతకం పెట్టారు కాబట్టి మీరు కట్టుబడి వుంటే కట్టుబడి వున్నామని చెప్పండి లేకపోతే అప్పుడు తెలియకుండా పెట్టామని చెప్పండి. You can answer it.

శ్రీ డి.శ్రీని వాస్: అధ్యక్షా ఐదు సంవత్సరాల క్రితం కేంద్రప్రభుత్వం సంతకం పెడితే దానిపైన స్పందించవలసిన బాధ్యత నేషనల్ లెవెల్‌లో నేషనల్ పార్టీస్‌పైన ఉంటుంది. ఈ అసెంబ్లీలో ఇప్పుడు నేను స్పందించవలసిన అవసరం లేదు. నేను నా వ్యక్తిగతంగా అభిప్రాయం చెప్పవలసిన అవసరం కూడా లేదు.

(అంతరాయం )

దయచేసి వినండి. Let me complete. ముఖ్యమంత్రి గారు ఒక ప్రశ్న నన్ను అడిగారు. Let me speak.

(అంతరాయం )

దయచేసి వినండి. Let me complete. ఆనాడు అప్పటి పరిస్థితుల దృష్ట్యా కేంద్రప్రభుత్వం సంతకం పెట్టింది. అయితే దానిని పునఃపరిశీలన చేస్తామంటే మాకు అభ్యంతరం లేదు. If any proposal comes better than this and if that is more useful to the country, we do agree.

శ్రీ ఇంద్రసేనా రెడ్డిః సంతకం పెట్టినప్పుడే దానికి అవకాశం లేకుండా చేశారు కదా అధ్యక్షా.

శ్రీ డి.శ్రీనివాస్ః ఈరోజు ఇక్కడున్న పరిస్థితి అది కాదు అధ్యక్షా. ఈరోజు రైతుల పరిస్థితి అన్ని రాష్ట్రాలలో ఒకేవిధంగా ఉందా? లేదు. పంజాబ్‌లో ఎలా ఉంది?కావాలంటే చూడండి. అన్ని రాష్ట్రాలలోఒకేవిధంగా ఉందనుకుంటే మీరు పొరపాటుపడుతున్నట్లే.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా మీ పర్మిషన్‌తో ఒక విషయం చెప్పాలనుకుంటున్నాను. శ్రీనివాస్ గారంటే నాకు చాలా గౌరవం . ఎందుకుంటే వారు పెద్దమనిషి, ఎక్కువగా వాస్తవాలు మాట్లాడతారు. అందుకే నేను వారిని అడుగుతున్నాను. మీ పార్టీ నుంచి, మా పార్టీ నుంచి ఆల్ డెలిగేట్స్ ఫ్రం ఆల్ పార్టీస్ మధ్యప్రదేశ్, కర్నాటక, మహారాష్ట్ర, రాజస్తాన్‌లకు పోయి ఆ రాష్ట్రాలలోను, ఆంధ్రప్రదేశ్‌లోనూ స్టడీ చేసి ఆ రాష్ట్రాలకంటే ఇక్కడ అధ్వాన్నంగా ఉందంటే మీరేమి చెప్పినా నేను ఒప్పుకుంటాను. మీరు వెళ్లి చూడమని ఛాలెంజ్ చేస్తున్నాను. కర్నాటక నుండి రైస్ ఆంధ్రప్రదేశ్‌కు వస్తున్నది. గద్వాలలో అమ్ముతున్నారు. మహారాష్ట్ర నుండి కాటన్ మన ఆదిలాబాదు జిల్లాలో వచ్చి అమ్ముతున్నారు. మధ్యప్రదేశ్ నుండి కూడా వచ్చి అమ్ముతున్నారు. ఇవన్నీ వాస్తవాలు. వాస్తవాలు ఇలా వుంటే ఇక్కడ ఈవిధంగా మాట్లాడితే ప్రజలు నమ్ముతారనుకుంటే ఎలా?మేకు ఏమాత్రం సిన్సియారిటీ వుంటే ప్రభుత్వ ఖర్చుతో పోయిరండి.ఒక కమిటీ పోయిరండి. అక్కడ మనకంటే మెరుగ్గా వుందని తేలితే నేను ఒప్పుకోవడానికి సిద్ధంగా వున్నాను.

శ్రీ డి.శ్రీనివాస్ః అధ్యక్షా, ముఖ్యమంత్రి గారి సూచనకు మేము తప్పకుండా అంగీకరించి వెళ్లివస్తాము. అక్కడ స్టడీ చేసి వచ్చిన తరువాత అసలు విషయాలు తెలుస్తాయి.

ఈరోజు యునైటెడ్ స్టేట్స్ కానివ్వండి, జపాన్ కానివ్వండి అగ్రికల్చరల్ సెక్టార్‌కు సబ్సిడీలు ఇస్తున్నారు.యునైటెడ్ స్టేట్స్ 29 శాతం, జపాన్ 75 శాతం ఇస్తున్నాయి.

(అంతరాయం)

శ్రీ డి.శ్రీనివాస్ః ఆ రకంగా చూస్తే స్టేట్ టు స్టేట్‌కు కూడా డిఫరెన్సెస్ ఉంటాయి.అలా మాట్లాడితే ఎలా? అధ్యక్షా టొబాకోకు క్రాప్ హాలిడే ఇచ్చే పరిస్థితివచ్చింది. కాని రైతులకు కొనుగోలుకు సహాయపడకుండా ఆ పరిస్థితి తెచ్చిన మాట వాస్తవం కాదా? కాటన్ అయితే ఎక్కడికక్కడ స్టాక్స్ స్టాగ్నేట్ అయ్యాయి. కాటన్ ధర విపరీతంగా పడిపోయింది. దానికి అలైడ్ ఇండస్ట్రీస్ జినజిన్నింగ్, స్పిన్నింగ్ మిల్స్ మూతపడే పరిస్థితులు రాబోతున్నాయి. దానివల్ల స్టార్‌వేషన్ డెత్స్, లోన్స్ తీర్చుకోలేక ఇబ్బందులతో ఎంతమంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారో దీనికి లెక్క లేదు. దీనిపైన ప్రభుత్వపరంగా మీ ప్రతిస్పందన ఏమిటని అడుగుతున్నాను.మీరు ఏ విధానం అవలంబించబోతున్నారు? మీ స్ట్రాటజీ ఏమిటి?

మ 1.30

మీరు ఏ స్ట్రాటజీని, విధానాన్ని అవలంబించి రైతులను ఆదుకోవడానికి ముందుకు వస్తున్నారో తెలియజేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుందని ఈసందర్భంగా మనవి చేస్తున్నాను. ఆ తర్వాత మీరు రైతు జన్మభూమి ని ఎనౌన్స్ చేశారు. ముఖ్యమంత్రిగారు కూడా ఇపుడు సభలో వున్నారు కాబట్టి దయచేసి ఆయన ఒక విషయం చెప్పాలి. నేను కూడా ఆ జన్మభూమికి నాలుగు రోజులు అటెండ్ అయ్యాను. ఆ జన్మభూమిలో మీరు రైతులకు చేసిందేమీ లేదు. ఓల్డేజ్ పెన్షన్స్, విడో పెన్షన్స్, హౌస్‌సైట్స్ విషయం తప్ప రైతులకు డైరెక్టుగా సంబంధించిన కార్యక్రమం ఏదీ లేదనే విషయం చెప్పడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదనే వాస్తవాన్ని మీ దృష్టికి తీసుకొస్తున్నాను.

అదేవిధంగా హ్యాండ్‌లూమ్ సెక్టారులో కార్మికపరంగా పరిస్థితిని చూస్తే, ఈనాడు నేత కూలీల పరిస్థితి చాలా దయనీయంగా వున్న మాట వాస్తవం కాదా? ఫిబ్రవరి, 8వ తేదీనాటి వార్త దినపత్రికలో ఈవిధంగా వార్తలు వచ్చాయి – నాలుగేళ్లలో 17మంది నేత కార్మికుల ఆత్మహత్య, మగ్గం బ్రతుకులకు మంచి రోజులు ఎపుడు? చేనేతకు కేంద్రం ఇచ్చిన నిధులు ఏమయ్యాయి? రాష్ట్రాన్ని నిలదీసిన బిజెపి – శ్వేతపత్రానికి డిమాండ్, ప్రపంచబ్యాంకు ఒత్తిడితోటే ఆప్టెక్స్‌కు తాళం, కరిగిపోయిన చేనేత క్రాంతి కార్వాన్, చేయూత మృగ్యం–ఇదే చేనేత దౌర్భాగ్యం – ఈవిధమైన పరిస్థితుల్లో చేనేత ఇండస్ట్రీ వుంది. చేనేత పరిశ్రమలో లక్షలాది మంది కార్మికులున్నారు. అందులో చాలామంది వయసు మీరిన వారు కూడా వున్నారు. కళ్లు కనబడని వారున్నారు, సగం కళ్లు కనబడి సగం కళ్లు కనబడని వారున్నారు. అయినప్పటికీ వీరు వృత్తి పరంగా ఆరితేరిన వారు గనుక కళ్లు కనబడకపోయినా మగ్గం నేస్తున్నారు. ఈరోజు రాష్ట్రం ప్రభుత్వం కొద్దిగా హ్యాండ్‌లూమ్ సెక్టారును ఆదుకుంటే వారికి మనం ఎంతో మేలు చేసిన వాళ్లం అవుతాము. ఈ పరిశ్రమను ఆదుకోవడానికని మీరు ఎన్నెన్నో స్కీములు, కార్యక్రమాలు తీసుకుంటున్నారు. వేలాది కోట్ల రూపాయలు కావాలనే మాట మాట్లాడుతున్నారు. కేవలం చిన్న మొత్తం అయితే సరిపోతుంది. సుమారు నూరు, నూట ఇరభై కోట్ల రూపాయలైతే ఈ సమస్య పరిష్కారం అవుతుంది. ఆప్కోకు సబ్సిడీ ఆపేశాము. సబ్సిడీ ఇచ్చినట్లయితే తద్వారా సొసైటీలు బ్రతుకుతాయి. డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు నుంచి తెచ్చుకున్న లోన్లకు వడ్డీలు చెల్లించలేక సొసైటీలు డిఫంక్ట్ అవుతున్నాయి. చేనేత కార్మికులు ఆకలి చావులకు గురవుతున్నారు.

మొన్న గవర్నర్‌గారి అడ్రస్‌లో చూశాం . హ్యాండ్‌లూమ్ ఇండస్ట్రీని మోడ్రనైజ్ చేస్తున్నామనే మాట అందులో వచ్చింది. అధ్యక్షా, 70 ఏళ్ల ముసలాయన మగ్గం నేస్తుంటే ఎక్కడ దాన్ని మోడ్రనైజ్ చేస్తున్నట్లు? మీరు ఇపుడు ఒక పని చేయండి. హ్యాడ్ల్యూమ్స్‌కు కొత్త లోన్లు రానీయకండి . మోడ్రనైజేషన్‌కు సంబంధించి మాత్రం లోన్లను రానీయండి. ఎందుకంటే, This has a great legacy. ఈ ఆర్టిజన్స్ లాటెంట్‌ను కాపాడవలసిన బాధ్యత మన మీద వుంది. ఇటీవల ముఖ్యమంత్రిగారు పవర్‌లూమ్స్‌కు షిఫ్ట్ కావచ్చనే మాట అన్నారు. దాని పరిస్థితి కూడా ఏమీ బాగా లేదు. పవర్‌లూమ్స్ పరిస్థితి బాగా లేకపోవడం వల్లే ఆప్టెక్స్ మూత పడింది. ఎంతో పాప్యులారిటీ వున్న ముంబాయి వంటి ప్రాంతాల్లోనే పవర్‌లూమ్స్ మూతపడ్డాయి. None other than Bill Clinton, the then President of USA గారు హైదరాబాదుకు వచ్చినపుడు he reminded about banians. They are handloom banians from Hyderabad. అంతేగాకుండా కొద్ది రోజుల క్రితం వైట్ హౌస్‌లో వేసిన కర్టెన్స్‌కూడా ఇక్కడి ఆప్కో నుంచే ఎక్స్‌పోర్టు అయినవని నేను గర్వంగా చెబుతున్నాను. ఎంతో నైపుణ్యం గల బ్రహ్మాండమైన చేనేత కార్మికులు మన దగ్గర వున్నారు. వీవింగ్ కూడా ఎంతో బ్రహ్మాండంగా జరుగుతున్నటువంటి ఈ లెగసీని, ఆర్టిజన్స్ టాలెంట్‌ను ప్రొటెక్ట్ చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద లేదా? అని అడుగుతున్నాను. ఈ పరిశ్రమకు పెద్ద మొత్తంలో నిధులు అవసరం లేదు. ఎందుకంటే కొంతకాలం నేను హ్యాండ్‌లూమ్ మినిస్టర్‌గా పని చేసే అవకాశం గతంలో కలిగింది. ఆ అనుభవంతోనే నేను ఖచ్చితంగా చెబుతున్నాను. బయటి దేశాల్లో మన హ్యాండ్‌లూమ్ ఉత్పత్తులకు బ్రహ్మాండమైన డిమాండ్ వుందనే వాస్తవాన్ని మనం గుర్తించవలసిన అవసరం వుంది. కోఆపరేటివ్ సెక్టారులో వారికి కావలసిన సహాయసహకారాలు లేనందున వారు సరిగా చేయలేకపోతున్నారు. మాస్టర్ వీవర్స్ అందరూ కూడా సొంతంగా తమ ఉత్పత్తులను ఎక్స్‌పోర్ట్ చేసుకుంటూ చాలా హేపీగా బ్రతుకుతున్నారు.

అధ్యక్షా, తర్వాత పవర్ సెక్టార్ గురించి చెప్పుకోవాలి. దానిపై కూడా ప్రభుత్వం వారు ఒక స్ట్రేటజీ పేపర్‌ను విడుదల చేయడం జరిగింది. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ లో దానిపై డిస్కషన్ కూడా పెట్టారు. పవర్ మినిష్టర్‌తోబాటు అయిదుగురు మంత్రులు కూడా వస్తారని ఎనౌన్స్ చేశారు. అయితే డిస్కషన్‌లో పాల్గొనడానికి అయిదుగురిలో ఒక మినిష్టర్ కూడా రాలేదు. మీకు మీరు రిలీజ్ చేస్తున్న శ్వేతపత్రాల పైన మీకున్న కాన్ఫిడెన్స్ ఏమిటని అడుగుతున్నాను. ఒక సబ్జెక్ట్ మీద డిస్కషన్ పెట్టి, టైమ్,ప్లేస్ మరియు డేట్ ఎనౌన్స్ చేసిన తర్వాత సమావేశానికి సంబంధిత మంత్రితోబాటు ఏ మంత్రిగారు కూడా హాజరు కాకపోవడం ఎంత హాస్యాస్పదమైందో ఒకసారి ఆలోచించండి. ఇది ఎంత నిర్లక్ష్య వైఖరో ఆలోచించండి.

అదేవిధంగా ఈరోజు పవర్ పొజిషన్ చూస్తే compounding growth in 1975-1985 it is 12.5 per cent.In 1985-1990 it is 2.5 per cent. ఈరోజు పవర్ షార్టేజ్ వుండడానికి కాంగ్రెస్ గవర్నమెంటులే కారణమని ప్రతిసారీ అంటారు. అసెంబ్లీ ఎలక్షన్స్ జరిగే వరకు,1983లో తెలుగుదేశం పార్టీ పవర్‌లోకి వ చ్చే ముందు ప్రస్తుత గౌరవ ముఖ్యమంత్రిగారు మాపార్టీలో మంత్రిగా వున్నారు. ఆనాడు పవర్ విషయంలో మన రాష్ట్రం సర్‌ప్లస్‌లో లేదా? అని అడుగుతున్నాను. మనం ఆరోజు వేరే రాష్ట్రాలకు విద్యుత్‌ను ఇచ్చే స్థితిలో లేమా? ఈమాట వాస్తవం కాదా? అని ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను. ఏరకంగా అయితే అవసరాలు పెరుగుతాయో, వాటికి అనుగుణంగా మనం సప్లై పెంచుకోవాలి. డిమాండ్-సప్లైల మధ్య వ్యత్యాసం ఉండకుండా చూసుకోవాలి. ఏరోజుకు ఆరోజు పరిస్థితి గురించి మాట్లాడుకోవాలి.

ఇక పవర్ రీఫార్మ్స్ గురించి చూస్తే, we are definitely for reforms. We are not against reforms.రాష్ట్రాభివృద్ధి కోసం సంస్కరణలు తీసుకరావాలి. సంస్కరణల విషయంలో ఎవరికీ అభ్యంతరం లేదు. సంస్కరణలంటే సాధారణంగా సేవల నాణ్యత పెరుగుతుంది. సంస్కరణల వల్ల మనం సరుకులను సహేతుకమైన ధరలకు ఇచ్చినపుడు ప్రజలు లబ్ధి పొందాలి. ఆవిధంగా కాకుండా ప్రజల మీద పెనుభారం పడితే దాన్ని ఏవిధంగా రీఫార్మ్స్ అంటాం? కొంతవరకు భారం పడితే ఫర్వాలేదు. రీఫార్మ్స్ అని చెప్పి క్వాలిటీ ఇంప్రూవ్ చేసి, బెటర్ సర్వీసెస్‌ను ఇచ్చినపుడు, ఏ సబ్జెక్ట్‌లోనైనా సరే-కేవలం పవర్ సెక్టార్‌లోనే కాదు, దాని వల్ల భారం తక్కువ, అడ్వాంటేజ్ ఎక్కువగా వుండాలి. That should be the criteria.మీరు తెచ్చిన సంస్కరణలు ఇందుకు భిన్నంగా వున్నాయి. మీరు పవర్‌సెక్టారలో సంస్కరణలు తీసుకొచ్చి ఒక సంవత్సరం అయింది. ఈ సంవత్సర కాలంలో గత రెండు పంటలకు కనీసం ఇచ్చే తొమ్మిది గంటలపాటు అన్‌ఇంటరప్టెడ్ పవర్ సప్లై చేయగలిగామా? ఆవిధంగా పవర్ సప్లై ఇవ్వలేదు.
మ. 1.40

ఇవ్వలేదు. లో ఒల్టేజి వల్ల మీటర్లు కాలిపోతుంటే మనం ఏమి చేయలేకపోతున్నాము.

## సభాపతి రూలింగ్

## ఉప ఎన్నికల విషయమై వాయిదా తీర్మానము అనుమతి గురించి

MADAM SPEAKER: Sri D. Srinivas and 27 other Members belonging to Congress Party have given an Adjournment Motion regarding alleged atrocities on Congress Party workers in 'Badvel' and 'Giddalur' Assembly Constituencies in connection with 'By-elections' and mis-use of official machinery.

Rule 66 of the Assembly Rules reads thus:

"No motion which seeks to raise discussion on a matter pending before any Statutory Tribunal or Statutory Authority performing any judicial or quasi-judicial functions or any Commission or Court of Enquiry or a Competent Authority appointed to enquire into or investigate any matter shall ordinarily be permitted to be moved."

Article 324(1) of the Constitution deals with superintendence, direction and control of Elections to be vested in an Election Commission.

According to Practice and Procedure of Parliament by Kaul and Shakdher matters pending before Parliamentary Committee, any Statutory Tribunal or Statutory Authority performing any judicial or quasi-judicial functions or any Commission or Court of Enquiry appointed to enquire into or investigate any matter. Any matter which is directly or indirectly connected with Election issue shall not be raised by way of Question, an Adjournment Motion etc.

In view of the Rule position, Constitutional provision as well as Practice and Procedure of Parliament by Kaul and Shakdher, I hold that the House has no jurisdiction to go into the matters which fall under the purview of the Election Commission. Hence, the Adjournment Motion is dis-allowed.

Now, the House is adjourned to meet again tomorrow at 8.30 AM.

(The House then adjourned at 1.42 PM to meet again at 8.30 AM on Saturday, the 17th of February, 2001.)

***